సూర్య 18వ వసంతంలోకి...
visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం | 29 సెప్టెంబర్ 2024 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 299
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, భాద్రపద మాసం బ. ద్వాదశి సా.5.36 వరకు, మఖ పూర్తి, వర్జ్యం రా.6.49 నుంచి 8.33 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.24 నుంచి 5.13 వరకు

## న్యాయ వ్యవస్థ ఏఐను
# ఉపయోగించుకోవాలి

- ఏఐ సాయంతో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- అఘాయిత్యాలు అరికట్టేందుకు మహిళా న్యాయవాదులతో నేషనల్ నెట్ వర్క్: రాష్ట్రపతి


3 లో

దేశంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడంతో పాటు అలాంటి ఉదంతాల్లో కేసుల సత్వర పరిష్కారం దిశగా జాతీయ స్థాయిలో నెట్ వర్క్ ఉండాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. నల్సార్ యూనివర్సిటీ అనేక రంగాల్లో ముందంజ వేసిందని ఈ నేపథ్యంలో తన పూర్వ విద్యార్థులతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న మహిళా న్యాయవాదులు, న్యాయ విద్యార్థులతో ఓ నెట్ వర్క్ ఏర్పాటుకు కూడా కృషి చేయాలని సూచించారు.

## తెలంగాణా బీజేపీ కెపాసిటి ఇంతేనా ?


3 లో

- సక్సెస్‌కాని సభ్యత్వ నమోదు కార్యక్రమం
- టార్గెట్ రీచ్ కాని కమలనాధులు
- తెలంగాణా నేతలకు క్లాసు తీసుకున్న నడ్డా

## ఏది చెప్తే అది మేము నమ్మాలా..?


7 లో

- కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగుబాటుకు కారణాలపై కమిషన్ దృష్టి
- ఈఎన్‌సి అధికారి నల్ల వెంకటేష్ తప్పుడు సమాచారంపై కమిషన్ ఆగ్రహం

## ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా..
# సర్జికల్ స్ట్రైక్
### కశ్మీర్ ఎన్నికల ప్రచారంలో మోడీ ఫినిషింగ్ టచ్

- కాంగ్రెస్ హయాంలో తరచూ చొరబాట్లు జరిగేవి
- కాల్పులు జరిగినప్పుడల్లా తెల్లజెండా ఎగరేసేవారు
- మేం వచ్చాక 2016 సెప్టెంబరు 28 రాత్రి సర్జికల్ స్ట్రైక్ చేశాం
- శత్రువుల భూభాగంలోకి వెళ్లి దాడి చేయడం ప్రపంచమంతా చూసింది
- రుజువు అడిగిన కాంగ్రెస్‌ను ప్రజలు క్షమించరు : నరేంద్ర మోడీ


6 లో

జమ్మూ కాశ్మీర్‌లో ప్రచారాన్ని ముగించారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. జమ్మూలో జరిగిన సభలో కాంగ్రెస్-నేషనల్ కాన్ఫరెన్స్ కూటమిపై మండిపడ్డారు మోడీ. మూడు కుటుంబ పార్టీల పాలనతో జమ్మూ కాశ్మీర్ ప్రజలు విసిగిపోయారని అన్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## హర్యానాలో కాంగ్రెస్
# ఏడు గ్యారెంటీలు


6 లో

- మేనిఫెస్టోను విడుదల చేసిన మాజీ సీఎంలు భూపిందర్, అశోక్ గెహ్లాట్
- అమరుల కుటుంబాలకు రూ. 2 కోట్లు
- సాగు చట్టం కోసం పోరాటంలో అమరులైన 736 రైతులకు అమర వీరుల హోదా
- బాధిత కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం

## కుటుంబ డిజిట్ కార్డులో
# మహిళే యజమాని

- ఒకే కార్డులో రేషన్, ఆరోగ్య, ఇతర పథకాల వివరాలు
- ప్రస్తుత అందుబాటులోని డాటా ఆధారంగా కుటుంబాల నిర్ధారణ
- అక్టోబరు 3 నుంచి క్షేత్ర స్థాయి పరిశీలన
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కుటుంబ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తించాలని, ఇతర కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలు కార్డు వెనుక ఉంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు (ఎఫ్డీసీ) సంబంధించి రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు.


3 లో

## రామమందిర ప్రారంభోత్సం
# డ్యాన్స్ ఈవెంట్

- రాహుల్ గాంధీ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు
- వేదిక వద్ద అంతా సంపన్నులే.. అయోధ్య ప్రజలు బయటే ఉన్నారన్న రాహుల్
- వేరే మతాలపై వ్యాఖ్యలు చేసే దమ్ముందా..? అని ప్రశ్నించిన బీజేపీ
- హిందువులను పదేపదే అవమానిస్తున్నారని బీజేపీ ఆగ్రహం

అయోధ్య రామమందిర ప్రారంభోత్సవ కార్యక్రమం "నాచ్ గానా (సాంగ్స్-డ్యాన్స్)" కార్యక్రమం అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. బీజేపీ ఈ వ్యాఖ్యలపై విరుచుకుపడుతోంది. రాహుల్ గాంధీ ఇతర మతాలపై ఇలాంటి వ్యాఖ్యలు చేసే దమ్ము ఉందా.?? అని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా ప్రశ్నించారు. "రాహుల్ కుటుంబం రాముడి ఉనికిని, రామమందిరాన్ని తిరస్కరించింది.


6 లో

## అంతా ఇంతే!




హైడ్రాపై పోరాటం చేద్దాం ఫలితం ఉంటుంది

## మౌల్వి నోటి నుంచి
# 'రామ్ రామ్'


6 లో

- ఆసక్తికర విషయం వెల్లడించిన యూపీ సీఎం యోగి
- దేశ సార్వభౌమాధికారాన్ని సవాలు చేసిన వ్యక్తులు ఇప్పుడు 'రామ్ రామ్' అంటున్నారు
- కశ్మీర్‌లో 370వ రద్దు తర్వాత మంచి మార్పునకు నిదర్శనం
- భవిష్యత్తులో దేశంలోని వీధులన్నీ "హరే రామ హరే కృష్ణ" సంకీర్తనలతో మారుమోగుతాయి

## బీసీల పార్టీ ఏర్పాటుకు డిమాండ్


7 లో

- పార్టీ పెట్టాలని ఆర్ కృష్ణయ్యపై బీసీల వత్తిడి
- రాజకీయ పార్టీలకతీతంగా ఏకం అవుతున్న నేతలు
- రాజకీయ, కుల, ఉద్యోగ, నిరుద్యోగ, విద్యార్థి సంఘాల నేతల సమావేశాలు

# హైడ్రా చేసిన హత్య

- వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న బుచ్చమ్మ
- మృతదేహాన్ని చూసేందుకు గాంధీ ఆస్పత్రికి వెళ్లిన మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ నేతలు


7 లో

## సీబీఎస్ఈ బోర్డు సంచలన
# నిర్ణయం


6 లో

- అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాల నిఘా
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు
- 8 వేల పాఠశాలలు పరీక్షా కేంద్రాలుగా ఎంపిక
- భారత్‌తో పాటు 26 దేశాల్లో 44 లక్షల మంది హాజరయ్యే అవకాశం

## హెజ్‌బొల్లా చీఫ్ హసన్
# హతం


6 లో

- ఇజ్రాయెల్- హెజ్‌బొల్లాల మధ్య భీకర క్షిపణి దాడులు
- ఇరాన్‌లో హైఅలర్ట్ ప్రకటన
- సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సురక్షిత ప్రాంతానికి తరలింపు
- నస్రల్లా మృతి నిజమేనని ధ్రువీకరించిన హెజ్‌బొల్లా

# తెలంగాణలో నడ్డా పర్యటన..

● బీజేపీ నేతలకు దిశానిర్దేశం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ఇవాళ(శనివారం) పర్యటించారు. హైదరాబాద్‌లోని హరిత టూరిజం ప్లాజాలో తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమావేశంలో పాల్గొన్నారు. కొత్తగా ఎన్నికైన ఎంపీలు, ఎమ్మెల్యేలకు బీజేపీ జాతీయ అధ్యకుడు నడ్డా దిశానిర్దేశం చేశారు.

ప్రజాసమస్యలపై పోరాటం చేయాలని నడ్డా సూచించారు. పార్టీ లైన్ దాటకుండా ఎప్పటికప్పుడు.. అధిష్ఠానం నిర్ణయానికి అనుగుణంగా పనిచేయాలని నడ్డా హితవు పలికారు. పార్టీలో ఎలాంటి గ్రూపు రాజకీయాలకు అవకాశం లేదని నడ్డా హెచ్చరించారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నేతలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని జేపీ నడ్డా ఆదేశించారు.

తెలంగాణలో సభ్యత్వ నమోదుపై అరా తీశారు. తెలంగాణలో 50 లక్షల సభ్యత్వ నమోదు లక్ష్యం కావాలని అన్నారు. లక్ష్యానికి మించి సభ్యత్వ నమోదు చేయాలని నడ్డా దిశా నిర్దేశం చేశారు. నేతల మధ్య విభేదాలు లేకుండా సమన్వయంతో సభ్యత్వ నమోదు చేయాలని సూచించారు. అత్యధిక సభ్యత్వ నమోదు చేయించిన వారికే పదవులు దక్కుతాయని నడ్డా స్పష్టం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం అంశాలపై అరా తీశారు. సమావేశానికి రాష్ట్ర సభ్యత్వ ఇంచార్జీ అరవింద్ మీనన్, సంస్థగత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్ తివారీ, బండి సంజయ్, లక్ష్మణ్, ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, పాయల్ శంకర్, కాటి పల్లి వెంకట రమణ రెడ్డి హాజరయ్యారు.



# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా పోరాటం కొనసాగిస్తా

● కుల గణన ప్రక్రియ వెంటనే చేపట్టకపోతే మళ్లీ ఆమరణ దీక్ష చేస్తా ● రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తాం ● తొమ్మిది రోజులు ఆమరణ దీక్ష తర్వాత ఏర్పాటుచేసిన బీసీ కమిషన్ ఏం పని చేస్తుంది? ● కాలయాపన ఎందుకు చేస్తున్నారు? ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే సమాధానం చెప్పాలి ● బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ వెల్లడి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి లో బీసీలకు ఇచ్చిన హామీలు అమలు విషయంలో ఎందుకు జాప్యం చేస్తుందో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వెంటనే సమాధానం చెప్పాలని, కామారెడ్డి లో బీసీలకు ఇచ్చిన హామీలైన ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల రూపాయల బడ్జెట్ విడుదల చేస్తామన్న మాట విషయంలో మోసం జరిగిందని, రాష్ట్రంలో కుల గణన చేపట్టి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42% వాటాను పెంచుతామన్న హామీ అమలు చేయాలని తాము బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గత నెల 25/09/2024వ తేదీన కేంద్ర కార్యాలయం హైదర్గూడా లో ఆమరణ దీక్ష ప్రారంభించిన తర్వాత అరెస్టు చేసిన పోలీసులు అనేక ఇబ్బందులు పెట్టినప్పటికీ, తొమ్మిది రోజులు దీక్ష చేసిన తరువాత తేది 02/10/2024 రోజున ప్రభుత్వం తరపున పెద్దలు వచ్చి మాతో సంప్రదింపులు జరిపి ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేపడుతామని, 42 శాతం రిజర్వేషన్ పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చి బీసీ కమిషన్ ఏర్పాటు చేయడం, పిసిసి అధ్యక్ష పదవి బీసీకి కేటాయించడం జరిగిన తర్వాత ఆమరణ దీక్ష విరమించామని తెలిపారు. కానీ దీక్ష విరమించి 20 రోజులు గడుస్తున్న ఇంకా ప్రభుత్వము ఆ దిశగా కార్యాచరణ ఎందుకు చేయడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని, వెంటనే కుల గణన ప్రక్రియ చేపట్టకపోతే మళ్లీ ఆమరణ దీక్షకు సిద్ధమని, రాష్ట్ర వ్యాప్త పోరాటాన్ని ఉధృతం చేస్తామని కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసేదాకా పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు. దళిత రిజ్రివేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు లంకల



అనిల్ యాదవ్, బీసీ రాజ్యాధికార సమితి నాయకులు జంగల్ కొమురయ్య, యాదవ సంఘం నాయకులు వాసం మల్లేశం, బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ నాయకులు రేవెల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

● పీఈటీలకు పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ హామీ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పీఈటీ పోస్టుల రిక్రూట్ మెంట్‌ను త్వరగా పూర్తి చేస్తామని పీసీసీ చీఫ్?మహేష్? కుమార్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం గాంధీభవన్‌లో తెలంగాణ గురుకుల పీఈటీలు మహేష్?కుమార్ గౌడ్‌ను ప్రత్యేకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్? కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. 2017 గురుకుల నోటిఫికేషన్‌లో పేర్కొన్న 616 పీఈటీ పోస్టుల రిక్రూట్మెంట్‌ను త్వరగా పూర్తి చేయాలని అభ్యర్థులు కోరినట్లు తెలిపారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2017లో నోటిఫికేషన్ ఇచ్చి, వారి ప్రభుత్వకాలం పూర్తి అయ్యేంతవరకు కూడా రిజల్ట్‌ను ప్రకటించలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వారి సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఈ నెల 19వ తేదీన రిజల్ట్‌ను ప్రకటించి మెరిట్ లిస్టును కూడా తయారు చేసిందన్నారు. కానీ మెరిట్‌లో లేని వారు కొందరు కోర్టుకు వెళ్లారన్నారు. ఆ సమస్యను పరిష్కరించి రిక్రూట్ మెంట్ వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# విద్యపై ఎందుకింత నిర్లక్ష్యం

● గురుకులాలను పట్టించుకోరా ● అద్దె భవనాల్లో ఇరుకైన గదుల్లో విద్యార్థుల అవస్థలు ● వెంటనే సమస్యలను పరిష్కరించాలని బీసీ నేత, మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్




తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో గురుకుల విద్యా సంస్థల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో గురుకు లాల సమస్యల పరిష్కారానికి ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ నేత ఆర్.కృష్ణయ్య కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ గత 9నెలలుగా సమీక్షల తోనే కాలం వెల్లబుచ్చుతుందని విమర్శించారు. రాష్ట్రంలో ఐదు గురుకుల సొసైటీల్లో 1022 గురుకుల విద్యా సంస్థలు, వీటిలో ఐదున్నర లక్షలమంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 80 వేలమంది సిబ్బంది పని చేస్తున్నారు. 700 పైగా గురుకులాలు అద్దె ఇండ్లలో (ప్రైవేటు కళాశాల భవనాల్లో 000 మంది విద్యార్థులకు 20 మరుగుదొడ్లు 20 స్నానపు గదులే. సరిపడా స్నానపు గదులు, మరుగుదొడ్లు లేని బేస్యాలర్ కళాశాల భవనాల్లో అరకొర వసతులతో గురుకులాలు నిర్వహింపబడుతున్నాయి. ఉదయం ఐదు గంటల నుండి విద్యా ర్థులు స్నానాలకు క్యూలో ఉన్నా, తరగతులకు అలస్యమవుతున్నారు. కొన్ని పాఠశాలల్లోని విద్యార్థులు భోజనం, భోధన, నిద్ర ఒకే చోట గడుపుతున్నారు.

ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. గురుకులాలకు దశలవారీగా శాశ్వత భవనాలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించ టాన్ని ఏరు వేలకు పైగా నూతన ఉపాధ్యాయులను విదుమించి అంతకు వుంటే సర్వీసులో ఉన్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేసినందుకు స్వాగతిస్తున్నాము. అనేక సమస్యలతో సతమతమౌతూనే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటానికి ఉపాధ్యాయులు సిబ్బంది కృషిచేస్తున్నారు. మంచి ఫలితాలను సాధిస్తున్నారు. అయితే కుల,మతాల ప్రాతిపదికన ఏర్పాటు చేసిన గురుకులాల వలన విద్యార్థులలో పరమత సహనం, సోదర భావం కరువై సామాజిక అంగరాలను పెంపొందించే ప్రమాదం ఏర్పడింది. పాలన కూడా ఒక్కో సొసైటీలో ఒక్కో రకంగా... అధికారుల ఇష్టానుసారంగా నడుస్తున్నవి. అన్ని గురుకులాల్లో ఏకరూప పాండ అసులు కావాలి, గురుకుల విద్యాసంస్థల్లో మెస్ ఛార్జీలను గత ఎనిమిదేళ్ళుగా పెంచలేదు. పెరిగిన ధరలకు అనుగుణంగా గత సంవత్సరం 25% పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటన చేసినప్పటికీ ఇవ్వలేదు. ఇప్పుడున్న మెస్ చార్జీలతో విద్యార్థులకు పౌష్టికాహారం వంలేదు. ఇటీవల ఇచ్చిన కామన్ టైంటేబుదే విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా ఉన్నది శాస్త్రీయంగా లేకపోగా విద్యార్థులపై తీవ్రమైన మానసిద వత్తిడి కలిగిస్తున్నది. పలు అనారోగ్య సమస్యలకు కారణమౌతున్నది ఉపాధ్యాయులు సైతం బోధనేతర పనుల భారంతో తీవ్రమైన పత్తిడికి లోనౌతున్నారు. పాఠశాల ఆవరణలో వివాస వసతి లేక, కనీసం రాత్రి జనవేసే సౌకర్యం కూడా లేకున్నా మహిళలతో సహా రాత్రి విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవలి కారంలో నైట్ డ్యూటీ టీచర్లతో వాచ్ మన్ డ్యూటీ కూడా చేయిస్తున్నారు. ఊరికి దూరంగా ఉన్న పాఠశాలల్లో నైట్ స్టడీ తర్వాత ఇంటికి వెళ్ళే మహిళా ఉపాధ్యాయులకు రక్షణ, భరత సమస్యలు ఎదురౌతున్నాయి. కేరీ బేకర్లు లేదా వార్డెన్లు ప్రత్యేకంగా లేకపోవడం చేత చార్డెన్ డ్యూటీ చేస్తూ, క్లాసులు బోధించటం సిలజాన్ కవర్ చేయటం కష్టంగా మారింది. తమ కుటుంబాలకు సమయం ఇవ్వకుండా 24 గంటలూ నిధుల్లో ఉంటున్న సిబ్బందికి శ్రమకు తగిన వేతనాలుకూడా ఇవ్వటంలేదు. అదనపు ప్రోత్సాహకాలు లేవు. లోగడ ఇచ్చిన పాంటీ స్కేల్స్ ను కూడా రద్దు చేశారు. పత్తిడి తట్టుకోలేక ప్రత్యామ్నాయ ఉద్యోగాలను వెతుక్కునే పరిస్థితి ఏర్పడింది. ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను నిలుపుకోలేకపోతే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా పోతుందన్నారు. వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.

# యూనివర్సిటీలకు విద్యార్థులే పట్టుకొమ్మలు

● రిజిస్టర్ ఆచార్య సుధారాణి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: యూనివర్సిటీలకు విద్యార్థులే పట్టుకొమ్మలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం రిజిస్టర్ ఆచార్య సుధారాణి అన్నారు. శనివారం హైదరాబాద్ ఖైరతాబాద్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న లెర్నర్ సపోర్ట్ కేంద్రంలో యూనివర్సిటీ గోడపత్రిక మరియు విడుదల చేశారు. ఈ సందర్భంగా అకాడమిక్ కౌన్సిలర్ ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో చదివే విద్యార్థులే యూనివర్సిటీకి పట్టుకొమ్మలాంటి వారిని ఆమె అన్నారు. విశ్వవిద్యాలయాలు దేవాలయం లాంటివని అందుకే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు విద్యను డోర్ టు డోర్ అందించాలని సార్వత్రిక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారని ఆమె అన్నారు. అకాడమిక్ కౌన్సిలర్స్ తన వంతు కృషి చేస్తూ విద్యార్థులను అడ్మిషన్స్ చేపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ సర్వీస్ బ్రాంచ్ డైరెక్టర్ ఎల్వికే రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ వాయిస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ రెడ్డి కోఆర్డినేటర్ నవీన్ అకాడమిక్ కౌన్సిలర్స్ డాక్టర్ వేలాద్రి, యాదగిరి, ఎర్రయాకన్న ,రవి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



# జగన్ పేరు పులకేసి.త్రీ

● కులాలు,మతాల మధ్య చిచ్చుపెట్టేందుకు దళితులను తెరపైకి తెస్తున్నాడు ● జగన్ ఎన్ని వేషాలు వేసినా జనం నమ్మరు ● టీడీపీ హయాంలోనే దళితులకు టీటీడీ బోర్డులో మెంబర్లుగా ఇచ్చారు ● జగన్‌కు హిందుత్వంపై విశ్వాసం లేదు ● తిరుమల వెళ్లడానికి ఇష్టం లేక, డిక్లరేషన్ పై సంతకం చేయడానికి ఇష్టం లేక కుంటిసాకులు చెబుతున్నాడు ● సెక్షన్ 30 అనేది కామన్‌గా శాంతి భద్రతల పరిరక్షణకోసం అమలు చేస్తారు ● బ్రహ్మోత్సవాల సమయంలో ఎటువంటి విఘాతాలు కలగకుండా సెక్షన్30 ని అమలు చేస్తారు ● దాన్ని వక్రీకరిస్తూ.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు ● నేను హిందువునని ధైర్యంగా చెబుతున్నా.. జగన్ చెప్పగలడా? హోం మంత్రి వంగలపూడి అనిత

అమరావతి : తిరుమల లడ్డూ కల్తీపై మాట్లాడమంటే జగన్ రెడ్డి పులకేసిలా వ్యవహరిస్తున్నాడని.. తిరుమల వెళ్లేందుకు ఇష్టం లేకే, హిందుత్వంపై విశ్వాసం లేకే సెక్షన్ 30 పై కుంటి సాకులు చెబుతున్నాడని.. ఆయన్ను ఎవరూ అడ్డుకోలేదని.. హోంమంత్రి వంగలపూడి అనిత జగన్ పై మండిపడ్డారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె నేడు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హోంమంత్రి అనిత మాట్లాడుతూ..తిరుమల లడ్డూ కల్తీపై జగన్ రెడ్డి ఎదురుదాడికి దిగాడు. తిరుమలకు వస్తానన్న జగన్ రెడ్డి కుంటిసాకులతో ఆగిపోయాడు. 10 వేల మందితో తిరుమలకు జగన్ రెడ్డి వస్తారన్న విస్తృత ప్రచారం సోషల్ మీడియాలో జరిగింది. వారి పర్యటనను అడ్డుకుంటామని ప్రజాసంఘాలు, ధార్మిక సంఘాలు ప్రకటించాయి. అందుకే శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు సెక్షన్ 30 యాక్ట్ ను అమలు చేశారు. ఇది రెగ్యులర్ గా ఉండే యాక్టే. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఎటువంటి అల్లర్లకు తావులేకుండా తిరుపతి జిల్లా పోలీసులు సెక్షన్ 30ని అమలు చేశారు. దాన్ని ప్రజల్లోకి తప్పుగా తీసుకెళ్లి తప్పుదోవ పట్టించాలని జగన్ రెడ్డి మీడియా ముందు వచ్చి అబద్దాలు చెబుతున్నాడు. జగన్ రెడ్డిని సూటిగా అడుగుతున్నా.. ఒక్క నాయకున్ని అయినా హౌస్ అరెస్ట్ చేశామా..? ఒక్క నాయకున్ని అయినా ప్రివెంటీవ్ అరెస్ట్ చేశామా? ఒక్క నాయకుడి ఇంటి దగ్గరైనా పోలీసుల పహారా పెట్టామా? ఎక్కడే గాని పోలీసులు భారీగా మోహరించిన పరిస్థితి లేదు. వైసీపీ నేతలు భారీగా జనసమీకరణ చేసేందుకు ప్లాన్ చేసుకోవడం, ధార్మిక సంఘ నేతలు జగన్ రెడ్డిని అడ్డుకుంటామని చెప్పడంతోనే బ్రహ్మోత్సవాలకు, భక్తులకు ఇబ్బంది కలగకూడదని సెక్షన్ 30 నోటీసులు ఇచ్చారు పోలీసులు. అది కూడా జగన్ రెడ్డికి ఇవ్వలేదు. ఆయన్ను రావద్దు అని ఎవరు చెప్పలేదు. ఆయన వస్తే అరెస్ట్ చేస్తామని ఎవరు చెప్పలేదు.

చంద్రబాబును ఎయిర్ పోర్టులో ఆపినట్లు జగన్ రెడ్డిని ఎప్పుడూ ఆపలేదు. నిజంగా జగన్ రెడ్డిని ఆపాలనుకుంటే.. ఆయన సెంట్రల్ జైల్ల విజిట్ లు చేయగలిగేవాడా? ప్రజాస్వామ్య బద్దంగా ముందుకు వెళ్తుంటే పోలీసులపై బురదచల్లేందుకు యత్నిస్తున్నాడు. జగన్ రెడ్డికి అసలు తిరుపతికి వెళ్లడానికి ఇష్టం లేదు. డిక్లరేషన్ ఇచ్చి వెళ్లడానికి అసలే ఇష్టం లేదు. డిక్లరేషన్ ఇచ్చి వెళితే ఆయన ఇంట్లో తల్లికి, చెల్లికి పట్టిన గతే అతనికి పడుతుందేమోననుకునే వెళ్లలేదు. ఆ మర్మ ఏంటో మరి? బ్రహ్మోత్సవాల సమయంలో రాజకీయ నాయకులతో పాటు సుప్రీంకోర్టుల జడ్జీలు కూడా వచ్చే అవకాశం ఉంది. శాంతిభద్రతల పరిరక్షణకోసమే సెక్షన్ 30 అమలు చేశారు. కల్తీ నెయ్యిపై మాట్లడకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. జగన్ రెడ్డి ఏనాడైనా తిరుమల లడ్డూను టేస్ట్ చేశారా? ఆశీర్వాదం ఇచ్చిన అక్షింతలను పదిసార్లు దువ్వుకుని తీసేసిన వ్యక్తి.. ఎవరైనా లడ్డూ ఇస్తే.. టిష్యూ పేపర్ లో చుట్టి పక్కన పెట్టే వీళు లడ్డూ న్యాణ్యత గురించి టేస్ట్ గురించి మాట్లాడం మనం వినడం దౌర్భాగ్యం. జూన్ నెల వచ్చిన లారీల్లోని నెయ్యి సక్రమంగా లేదని భక్తుల నుండి ఫిర్యాదులు రావడంతో మిగిలిన నాలుగు ట్యాంకర్లలోని నెయ్యిని %చీఅణదీ% ద్వారా టెస్ట్ చేయిస్తే .. అందులో జంతువుల కొవ్వుకలిగిన ఆయిల్ కలిసిందని స్పష్టం అయ్యింది. కల్తీపై మాట్లాడకుండా డిస్క్లైమర్ గురించి మాట్లాడుతున్నాడంటే జగన్ తెలివి బుర్రలోనుండి మోకాల్లోకి వచ్చిందని అర్థం అవుతుంది. డిస్క్లైమర్ అనేది ఏ వస్తువు కొన్న ఉంటుంది.. జరిగిన తప్పును కప్పిపుచ్చుకోవడం చేస్తున్నారు కాని జరిగిపోయిన తప్పును ఒప్పుకోవడం, క్షమాపణలు కోరడం కాని చేయడంలేదు. మాజీ స్పీకర్.

మరో గ్రేట్ లాయర్ ఇరువురు పంది కొవ్వు వాటి రేట్లు గురించి మాట్లాడుతున్నారంటే.. వాళ్లను వారి ఆలోచనను ఏమనుకోవాలి. దీనిపై సిట్ ఏర్పాటు చేస్తే.. సొంతమనుషులతో సిట్ చేర్పాటు చేశారని మాట్లాడుతున్నారు. సిట్ ఏమైనా సాక్షి ఉద్యోగస్తులతో వేయాలో ఏమో? సిట్ లో ఉన్న ఉద్యోగులు వైసీపీ ప్రభుత్వంలో ఉన్న పోలీసు అధికారులే. వారి తప్పును కప్పెట్టడానికి ఎలాంటివిమర్శలైనా సిగ్గులేకుండా చేస్తారు. లడ్డూ గురించి ఎక్కడా కూడా మాట్లాడకుండా గతంలో కేసులు కూడా పెట్టారంటే ఎంతటి ఘోర పాపాలు చేశారో అర్థం చేసుకోవచ్చు. జగన్ ఫ్యామిలీ క్రిస్టియన్ ఫ్యామిలీ అని ప్రపంచం మొత్తానికి తెలుసు. డిక్లరేష్ తీసుకుని తిరుమల శ్రీవారి మీద నమ్మకం ఉందని వెళితే తప్పేంటి. కోడిగుడ్లు విసురుతారు, టమాటాలు విసురుతారని కరుణాకర్ కాకమ్మ కథలు చెప్పడం దౌర్భాగ్యం, సిగ్గుచేటు. ఒక వేళ వాళ్లు దర్శనానికి వచ్చినా వాళ్లే దాడులు చేయించుకుని గులకరాయి, కోడికత్తిలా మళ్ళీ జనాలపైన నెపం వేస్తారేమో.

హిందూవులు, క్రైస్తవులు, ముస్లింల పవిత్రమైన ఆలయాలు, చర్చీలు, మసీదుల్లోకి వెళ్లేప్పుడు అక్కడి ఆచారాలు సంప్రదాయాలు పాటించడం తప్పనిసరి. జగన్ రెడ్డి పొరపాటు చేసి కులమతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా దళితులకు ఆపాదించడం సిగ్గుచేటు. అసలు దళితుల గురించి మాట్లాడే అర్హత జగన్ రెడ్డికి ఎక్కడ ఉంది. దళితులు అన్న పదం జగన్ నోటినుండి రావడానికి కూడా అనర్హుడు. టీటీడీ బోర్డును భ్రష్టుపట్టించిది జగనే. 50 మంది సభ్యులతో పెట్టిన బోర్డులో 6 మందికి నేర చెరిత్ర ఉందని హైకోర్టే చెప్పింది.

**నేడు దళితుల గురించి మాట్లాడుతున్న జగన్..ఆ బోర్డులో ఒక్క దళితుడికి కూడా స్థానం ఎందుకు కల్పించలేదు?**

మా హయాంలో ఇప్పటి మంత్రి డోలాశ్రీ బాలవీరాంజనేయస్వామి నాడు బోర్డు మెంబర్ గా ఉన్నారు. నేను టీటీడీ బోర్డు మెమంబర్ గా ఉంటే.. దళితరాలునైన నన్ను కూడా వెళ్లకుండా జగన్ పేటీఎం బ్యాచ్ సోషల్ మీడియాలో అబాండాలు వేసి వేధించారు. పిచ్చి మూకలు అంబాండాలు వేసినంత మాత్రాన నేను వెంకటేశ్వరస్వామికి దూరం కాలేదు. నేను హిందువునని ధైర్యంగా చెబుతాను నువ్వు చెప్పలవా జగన్ రెడ్డి. డిక్లరేషన్ మీద సంతకం పెట్టమంటే పారిపోయిన నువ్వు. ఇప్పుడు మళ్లీ మాట్లాడుతున్నావ్ సిగ్గులేకుండా? దళితులు అంటే జగన్ రెడ్డికి ఎందుకు అంత చిన్న చూపు. తిరుమల తిరుపతి దేవస్థానం కింద డిప్యూటీ ఈవోలుగా చాలా మంది దళితులు ఉన్నారు. వెళ్లి చెక్ చేసుకో. నీ హయాంలో లేకపోవచ్చేమో కాని మా హయాంలో దళితులకు ఎంతో గౌరవం ఉంటుంది. మానవత్వం అని మాట్లాడుతున్నారు.. జగన్ రెడ్డి మానత్వం గురించి మాట్లాడితే ఆ మానవత్వం అనే పదమే సిగ్గుపడతది జగన్ నోట్లోనుండి ఆ మాట వస్తే. జగన్ రెడ్డి మానవత్వం గురించి మాట్లాడేటప్పుడు తన బాబాయి గొడ్డలివేటు.. తన చెల్లి ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నది, సొంత చెల్లి షర్మిల రోడ్డెక్కి ఎందుకు వ్యతిరేకంగా మాట్లాడుతుందో ఆలోచించుకోవాలి. ఇదేం దేశమని జగన్ మాట్లాడుతున్నాడంటే దేశం విడిచి పారిపోవడానికి ప్లాన్ చేస్తున్నాడేమో.. గత ఐదేళ్లు కొల్లగొట్టి బయట దేశాల్లో దాచేసి దేశం విడిచి వెళ్లిపోవడానికి సిద్ధమైయ్యే ఇటువంటి మాటలు మాట్లాడుతున్నాడు. దేశ ద్రోహం చట్టం ఉండి ఉంటే జగన్ రెడ్డి మాటలకు ఆ కేసు పెట్టాలి. జగన్ రెడ్డి కి దేశ బహిష్కరణ అనేదే కరెక్ట్ . భారత దేశంలో పుట్టి ఇతర దేశాల్లో ఉన్నవారు తాము సగర్వంగా తమది భారత దేశం అని చెబుతుంటే.. జగన్ రెడ్డి భారతదేశంలో ఉండి ఏపీకి ముఖ్యమంత్రిగా చేసి ఇప్పుడు ఇదేం దేశం అంటున్నాడంటే ఇతను సెక్యులరిజం గురించి, మానవత్వం గురించి మాట్లాడానికి అర్హత ఉందా?. జగన్ ను ఎవరూ ఆపడంలేదు. కలాం, షారూకాన్, సోనియాగాంధీ లాంటివారు డిక్లరేషన్ ఇచ్చి గోవిందుడిపై నమ్మకం ఉందని స్వామివారిని దర్శించుకున్నారు. జగన్ హిందుత్వాన్ని గౌరవించడం ఇష్టం లేక నేడు కుంటిసాకులు చెబుతున్నాడు. భారత దేశంలో ప్రతి సంప్రదాయాన్ని గౌరవించాలి. భక్తులు మనోభావాలు దెబ్బతిసేలా వ్యవహరించడం సరికాదు. జగన్ రెడ్డి ఎన్ని వేషాలు వేసినా ఆయన్ను జనాలు నమ్మే పరిస్థితిలో లేరు.

# మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లుపై జస్టిస్ పీసీ ఘోష్ ఆగ్రహం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లుపై జస్టిస్ పీసీ ఘోష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీకెంట్ ఫైల్స్‌పై వెంకటేశ్వర్లు చెప్పిన సమాధానంపై మండిపడ్డారు. తన వద్ద ప్లాన్స్, డిజైన్స్ ఉన్నాయని... కమిషన్‌కు తప్పుడు సమాచారం ఇస్తారా?అని జస్టిస్ ఘోష్ ప్రశ్నించారు. గతంలో కాళేశ్వరం ఈఎన్సీగా పని చేసిన వెంకటేశ్వర్లు శనివారం కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. వివిధ అంశాలకు సంబంధించి ఆయను కమిషన్ ప్రశ్నించింది. ప్రత్యేకంగా మేడిగడ్డ ఆనకట్టకు సీకెంట్ ఫైల్స్ వినియోగించమని ఎవరు సూచించారని కమిషన్ ఛైర్మన్ ప్రశ్నించగా.. సీడీవో సీఈ సూచనల మేరకు ఇలా చేశానని సమాధానమిచ్చారు. దీనిపై కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కమిషన్‌ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయవద్దని ఘాటుగా జస్టిస్ ఘోష్ వ్యాఖ్యానించారు. అయితే, తన సమాధానాన్ని సరిచూసుకునే అవకాశం ఇవ్వాలని వెంకటేశ్వర్లు కోరగా.. దీనికి అంగీకరించబోనని తేల్చి చెప్పారు. తగిన దస్త్రాలు సమర్పిస్తే సవరించుకునే అవకాశం ఇస్తామని అన్నారు. తనకు ఆంగ్లంపై పూర్తిగా పట్టు లేదని వెంకటేశ్వర్లు తెలపగా.. ఆంగ్లంపై పట్టు లేకుండానే కాళేశ్వరం సీఈగా ఎలా పని చేశారని కమిషన్ అసహనం వ్యక్తం చేసింది.

# శాస్త్రీయ నృత్యాలు అభినందనీయం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కూచిపూడి భరతనాట్యం శాస్త్రీయ నృత్యాలు వ్యవస్థకు ఆదర్శనీయంగా ఉంటాయని సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు సత్తూర్ శిరీష అన్నారు. శనివారం శిల్పారామంలో ఏర్పాటు చేసిన శ్రీ నృత్య అకాడమీ వ్యవస్థాపకులు ప్రత్యూష నిర్వహించిన కూచిపూడి నృత్య కళ ప్రదర్శనకు అవని స్వచ్చంద సంస్థ వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్ ప్రత్యేక అతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి కళాకారినిలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూచిపూడి, భరతనాట్యం శాస్త్రీయ నృత్యాలలో రాణిస్తూ వ్యవస్థకు ఆదర్శంగా నిలిచిన కళాకారులు అభినందనీయులన్నారు. కూచిపూడి భరతనాట్యం శాస్త్రీయ నృత్యాలలో ఆసక్తి కలిగిన కళాకారులకు తమ వంతు చేయూత ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు

● ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు ● ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ సేవలు 25 లక్షల రూపాయలకు పెంపు ● దేశంలో 22 లక్షల మందికి పీఎం యోజన కింద గృహాలు మంజూరు ● మంత్రి సత్య కుమార్ యాదవ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ధర్మవరం, సెప్టెంబర్ 28: దేశంలో 22 లక్షల మందికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద గృహాలు మంజూరు చేసి సుమారు 98 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేపడుతున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం ధర్మా వరం మున్సిపాలిటీ పరిధిలోని తుంపర్తి గ్రామం నందు మన ఇల్లు– మన గౌరవం అనే కార్యక్రమం పై లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రివర్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ఉందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద దేశవ్యాప్తంగా సంవత్సరానికి 22 లక్షల మందికి గృహ నిర్మాణంలో మంజూరు చేయడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఇందుకు సుమారు 98 వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు ఇందులో



32 వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నిధులు మిగిలినవి 40 శాతం రాష్ట్రం నిధులు ఖర్చు పెట్టాలని తెలిపారు, ఒకొక్కలబిదారుడికి సుమారు 1,80,000 ఇంటి నిర్మాణం కొరకు రూపాయలతో అందజేయడం జరిగింది, ప్రస్తుతం నిధులు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల వేల కోట్లు అప్పు ఉన్నదని తెలిపారు.

# పార్టీ పటష్ఠతకు జేపీ నడ్డా దిశ నిర్దేశం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని పటిష్టపరిచేందుకు పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా దిశా నిర్దేశం తెలిపారని చేశారని తెలిపారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కాసం వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ తదితర నాయకులు పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా రాష్ట్ర పర్యటనకు వచ్చారని బిజెపి రాష్ట్ర నేతల తెలిపారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న పార్టీ మెంబర్ షిప్ డ్రైవ్ మీద నడ్డా రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, గతంలో పోటీ చేసిన ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ మంత్రులు పాల్గొన్నారు. వచ్చే 15రోజుల్లో సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలని నడ్డా మార్గనిర్దేశం చేశారు. రాష్ట్రం నుండి గెలిచిన ఎంపీలు, పోటీ చేసిన అభ్యర్థులు ప్రతీ మండలంలో పర్యటించాలని సూచించారు.ఎమ్మెల్యేలు, పోటీ చేసిన అభ్యర్థులు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని శక్తి కేంద్రాల్లో పర్యటించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజల్లో భారతీయ జనతా పార్టీ పట్ల మంచి స్పందన కనిపిస్తున్నది. రాబోయే రోజుల్లో తెలంగాణలో అధికారంలోకి రావడమే బిజెపి లక్ష్యం.

# నిజాం కంటే దుర్మార్గమైన పాలన..

● రేవంత్ సర్కార్‌పై ఎంపీ ఈటల రాజేందర్ ఫైర్ ● పేదల ఇళ్లను కూలిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరిక ● మూసీ పరివాహకంలోనే రాత్రి బస.. నచ్చజెప్పి పంపిన పోలీసులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో సామాన్య ప్రజల్లో భయం సృష్టిస్తోందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. ప్రభుత్వానికి పోయేకాలం దగ్గర పడిందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. నివాసాలను కూల్చివేస్తామంటూ అధికారులు పలు కాలనీల ప్రజలకు నోటీసులు ఇవ్వడంతో శుక్రవారం ఆయన మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు.

మచ్చబొల్లారం డివిజన్‌లోని జొన్నబండ వడ్డెర బస్తీ, చైతన్యపురి, కొత్తపేట డివిజన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన ఎంపీ ఈటలకు బాధితులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చబొల్లారం డివిజన్‌లోని జొన్నబండ వడ్డెర బస్తీలో 70 ఏళ్లుగా నివాసం ఉంటున్న ప్రజలకు తహసీల్దార్ నోటీసులు ఇవ్వడంపై ఈటల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

సామాన్య ప్రజలను ఇబ్బందులు పెడితే చూస్తూ ఊరుకోమని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భూ కబ్జాదారులకు, ల్యాండ్ మాఫియాలకు, పైరవీకారులకు అండగా ఉంటూ పేదలకు నిలువ నీడ లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందని, పేదల ఇళ్లు కూలగొట్టి వారి బతుకుల్లో మట్టికొట్టే దుర్మార్గానికి ఒడిగట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి నిజాం కంటే దుర్మార్గమైన పాలన చేస్తున్నారని దుయ్యబట్టారు.





## కుటుంబ డిజిట్ కార్డులో
# మహిళే యజమాని

● ఒకే కార్డులో రేషన్, ఆరోగ్య, ఇతర పథకాల వివరాలు ● ప్రస్తుత అందుబాటులోని డాటా ఆధారంగా కుటుంబాల నిర్ధారణ ● అక్టోబరు 3 నుంచి పైలెట్‌గా క్షేత్ర స్థాయి పరిశీలన ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కుటుంబ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తించాలని, ఇతర కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలు కార్డు వెనుక ఉంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు (ఎఫ్‌డీసీ) సంబంధించి రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై ఈ నెల 25వ తేదీ నుంచి 27 వ తేదీ వరకు రాజస్థాన్, హర్యానా, కర్ణాటక, మహారాష్ట్రల్లో పర్యటించిన అధికారులు చేసిన అధ్యయనంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కార్డుల రూపకల్పలో ఆయా రాష్ట్రాలు సేకరించిన వివరాలు, కార్డులతో కలిగే ప్రయోజనాలు, లోపాలను అధికారులు వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యామిలీ డిజిటల్ కార్డుల రూపకల్పనపై అధికారులకు పలు ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న రేషన్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఐటీ, వ్యవసాయ, ఇతర సంక్షేమ పథకాల్లోని డాటా ఆధారంగా కుటుంబాల నిర్ధారణ చేయాలని సూచించారు. ఇతర రాష్ట్రాల కార్డుల రూపకల్పన, జారీలో ఉన్న మేలైన అంశాలను స్వీకరించాలని, లోపాలను పరిహరించాలన్నారు. బ్యాంకు ఖాతాలు, పాన్ కార్డుల వంటి అనవసర సమాచారం సేకరించాల్సిన పని లేదన్నారు.

### ప్రతి శాసనసభ నియోజకవర్గం పరిధిలో పైలెట్‌గా రెండు ప్రాంతాల్లో...

ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు సమచార సేకరణ, వాటిల్లో ఏం ఏం పొందుపర్చాలి, అప్‌డేట్‌కు సంబంధించిన వివరాలను నివేదిక రూపంలో ఆదివారం సాయంత్రంలోగా మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజ నరసింహలతో కూడిన మంత్రివర్గ ఉప సంఘానికి అందజేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రివర్గ ఉప సంఘం సూచనల మేరకు అందులో జత చేయాల్సిన, తొలగించాల్సిన అంశాలను సమగ్ర జాబితా రూపొందించాలని సూచించారు.ల

అనంతరం రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో రెండు ప్రాంతాలు ఒక గ్రామీణ, ఒక పట్టణ ప్రాంతాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయాలని సీఎం సూచించారు. (పూర్తిగా గ్రామీణ ప్రాంతాలున్న నియోజకవర్గాల్లో రెండు గ్రామాలు, పూర్తిగా పట్టణ/నగర ప్రాంతాలు ఉన్న నియోజకవర్గాల్లో రెండు వార్డులు/ డివిజన్లను ఎంపిక చేస్తారు.) కుటుంబాల నిర్ధరణ, ఫ్యామిలీ డిజిటల్ కార్డుల వివరాలకు సంబంధించి అందుబాటులో ఉన్న డాటా ఆధారంగా అక్టోబరు మూడో తేదీ నుంచి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి (డోర్ టూ డోర్) పరిశీలన చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. పైలెట్ ప్రాజెక్టును పకడ్బందీగా చేపట్టాలని, ఇందుకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి నియోజకవర్గానికి ఆర్డీవో స్థాయి అధికారిని, పట్టణ/నగర ప్రాంతాల్లో జోనల్ కమిషనర్ స్థాయి అధికారిని పర్యవేక్షణకు నియమించాలని, ప్రతి ఉమ్మడి జిల్లాకు ఇటీవల వరదల సమయంలో వేసిన సీనియర్ అధికారులను పర్యవేక్షకులుగా నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

క్షేత్ర స్థాయి పరిశీలన సమగ్రంగా కచ్చితత్వంతో చేపట్టాలని, ఎటువంటి లోపాలకు తావులేకుండా చూడాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు. సమీక్షలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి వి. శేషాద్రి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శులు అజిత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శులు సంగీత సత్యానారాయణ, మాణిక్ రాజ్, షానవాజ్ ఖాసీం, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## న్యాయ వ్యవస్థ కృత్రిమ మేథ
# ఏఐను ఉపయోగించుకోవాలి

● ఏఐ సాయంతో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ● అఘాయిత్యాలు అరికట్టేందుకు మహిళా న్యాయవాదులతో ● నేషనల్ నెట్ వర్క్: రాష్ట్రపతి ముర్ము

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడంతో పాటు అలాంటి ఉదంతాల్లో కేసుల సత్వర పరిష్కారం దిశగా జాతీయ స్థాయిలో నెట్ వర్క్ ఉండాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. నల్సార్ యూనివర్సిటీ అనేక రంగాల్లో ముందంజ వేసిందని ఈ నేపథ్యంలో తన పూర్వ విద్యార్థులతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న మహిళా న్యాయవాదులు, న్యాయ విద్యార్థులతో ఓ నెట్ వర్క్ ఏర్పాటుకు కూడా కృషి చేయాలని సూచించారు. శనివారం హైదరాబాద్ లోని నల్సార్ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ హైకోర్టు గవర్నర్ అలోక్ అరాధే, తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బంగారు పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయవాదులు అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం అందించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. సంపన్నులకు లభించే న్యాయం నిరుపేదలకు లభించకపోవడం దురదృష్టకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో మంచి మార్పు రావాలని ఈ మార్పును మీతరం న్యాయనిపుణులు మార్గదర్శకులుగా నిలవాలన్నారు. చంద్రగుప్త మౌర్య కాలంలోనే ఆయన మంత్రి చాణక్యుడు తన ప్రసిద్ధ గ్రంథం అర్థశాస్త్రంలో ప్రతి 10 గ్రామాలకు ముగ్గురు న్యాయమూర్తుల బెంచ్ ఉండాలని చెప్పారని, అర్థశాస్త్రంలో సామాజిక న్యాయం గురించి ఎన్నో అంశాలు ప్రస్తావించారన్నారు. కేసులు పరిష్కారం అయ్యే వరకు జడ్జీలు, పిటిషనర్ల మధ్య ఎలాంటి ప్రైవేట్ సంభాషణలు ఉండకూడదని చెప్పారన్నారు. మన దేశంలో న్యాయ సంప్రదాయాలు ఎంతో ఉన్నతమైనదని, న్యాయం కోసం మహాత్ముడు పోరాటం చేశారన్నారు. పేద రైతులకు ఇండిగో వ్యాపారుల నుంచి జరుగుతున్న అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ చంపారన్ ఉద్యమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. నల్సార్ విశ్వవిద్యాలయం కృత్రిమ మేథ (ఏఐ)ను ఒక అధ్యయనాంశంగా గుర్తించి, ఈ రంగంపై దృష్టి సారించడం సంతోషదాయకమన్నారు. ఇక్కడ జంతు న్యాయ కేంద్రం ఏర్పాటు తనకెంతో సంతోషం కలిగించిందని, దాదాపు రెండు దశాబ్దాల కిందట నేను ఒడిషా మత్స్య-జంతు వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసిన రోజులు నాకు గుర్తుకొస్తున్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం సాంకేతికంగా ఎన్నో మార్పులు వస్తున్నాయని, న్యాయ వ్యవస్థ కూడా కృత్రిమమేథను మరింత ఉపయోగించుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు. ధనికులతో పోలిస్తే పేదలు న్యాయం పొందలేకపోతున్నారని మెరుగైన సమాజం కోసం ఈ విధానంలో మార్పు రావాలని రాష్ట్రపతి అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ న్యాయబద్ధంగా సత్యాగ్రహ దీక్ష చేసి ఆదర్శంగా నిలిచారని ముర్ము అన్నారు. నిబద్ధత, పారదర్శకంగా పనిచేస్తే న్యాయవాద వృత్తిలో ఎంతో ఎత్తుకు ఎదగొచ్చని తెలిపారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 21వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పీహెచ్‌డీ, ఎల్ఎల్ఎంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకాలు అందించారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం సాంకేతికంగా ఎన్నో మార్పులు వస్తున్నాయని, న్యాయ వ్యవస్థ కూడా కృత్రిమమేధను మరింత ఉపయోగించుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు.

ధనికులతో పోలిస్తే పేదలు న్యాయం పొందలేకపోతున్నారని మెరుగైన సమాజం కోసం ఈ విధానంలో మార్పు రావాలని రాష్ట్రపతి అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ న్యాయబద్ధంగా సత్యాగ్రహ దీక్ష చేసి ఆదర్శంగా నిలిచారని ముర్ము అన్నారు. నిబద్ధత, పారదర్శకంగా పనిచేస్తే న్యాయవాద వృత్తిలో ఎంతో ఎత్తుకు ఎదగొచ్చని తెలిపారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 21వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పీహెచ్‌డీ, ఎల్ఎల్ఎంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకాలు అందించారు. అంతకు ముందు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి.. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, సీఎస్ శాంతి కుమారి, డీజీపీ జితేందర్ స్వాగతం పలికారు. అంతకు ముందు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి.. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, సీఎస్ శాంతి కుమారి, డీజీపీ జితేందర్ స్వాగతం పలికారు.

# తెలంగాణ బీజేపీ కెపాసిటి ఇంతేనా ?

● సక్సెస్ కాని సభ్యత్వ నమోదు కార్యక్రమం ● టార్గెట్ రీచ్ కాని కమలనాథులు ● తెలంగాణ నేతలకు క్లాసు తీసుకోవటానికే వచ్చిన నడ్డా




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీజేపీ జాతీయ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జేపీ నడ్డా తెలంగాణాకు వచ్చారు. తెలంగాణా నేతలకు ఫుల్లుగా క్లాసు తీసుకోవటానికే వచ్చారని ఒక సమాచారం. అలాంటిది ఏమీ లేదు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని స్పీడు పెంచటానికే వచ్చారని మరో సమాచారం. ఏదైనా తెలంగాణాలోని కమలనాదులంతా కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సక్సెస్ కాలేదన్న విషయం అర్థమైపోయింది. సెప్టెంబర్ 8వ తేదీన మొదలైన సభ్యత్వ నమోదు కార్యక్రమం అక్టోబర్ 25వ తేదీకి ముగియాలి. తెలంగాణాలో పార్టీ సభ్యత్వ నమోదును తక్కువలో తక్కువ 50 లక్షలకు చేర్చాలన్నది జాతీయ నాయకత్వం ఇచ్చిన టార్గెట్. అయితే ఇప్పటికి అయింది కేవలం 8 లక్షలు మాత్రమే. ఈనెల ముగింపుకు వచ్చేసింది. మరి అక్టోబర్ 25వ తేదీలోగా మిగిలిన 42 లక్షల సభ్యత్వాలు పూర్తవుతాయా అంటే దౌటనుమానమనే చెప్పాలి.

అందుకనే నేతలందరికీ కలిపి ఒకేసారి క్లాసు పీకేందుకే నడ్డా సారు వచ్చారని సమాచారం. చెప్పుకోవటానికి తెలంగాణా నుండి ఇద్దరు కేంద్రమంత్రులు జీ కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ ఉన్నారు. వీళ్ళు కాకుండా మరో ఆరుగురు ఎంపీలు, ఎనిమిదిమంది ఎంఎల్ఏలున్నారు. కిషన్ రెడ్డి కేంద్రమంత్రే కాకుండా పార్టీ తెలంగాణా అధ్యక్షుడు కూడా. కాకపోతే ఆయనకు జమ్మూ-కాశ్మీర్ ఎన్నికల ఇన్చార్జిగా బాధ్యతలు ఉన్నాయి కాబట్టి అక్కడ చాలా బిజీగా ఉన్నారు. కిషన్ జమ్మూ కాశ్మీర్ ఎన్నికల బిజీలో ఉన్నారు కాబట్టి తెలంగాణాలో సభ్యత్వాల మీద దృష్టి పెట్టలేకపోయారని అనుకుందాం. మరి మరో కేంద్రమంత్రి బండి ఏమి చేస్తున్నట్లు ? మిగిలిన ఎంపీలు, ఎంఎల్ఏలంతా ఏమి చేస్తున్నారు ?

ఇక్కడ విషయం ఏమిటంటే నేతల మధ్య సమన్వయం లేదని చాలాకాలంగా ప్రచారం జరగుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఏ విషయంలో కూడా పార్టీ అధిష్టానం నుండి తెలంగాణా ఎంపీలు, ఎంఎల్ఏలు, సీనియర్ నేతలకు, క్యాడర్ కు మధ్య సమన్వయం చేసే వాళ్ళు కరువయ్యారు.

అందుకనే విషయం ఏదైనా సరే కేంద్రమంత్రులు ఒకదిక్కు, ఎంపీలు మరో దిక్కు, ఎంఎల్ఏలు, నేతలు తమిష్టం వచ్చిన దిక్కన్నట్లుగా సాగుతోంది వ్యవహారం. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయటంలో కాని, హైడ్రా, మూసీ బాధితుల విషయంలో కూడా కానీండి. నేతల మధ్య స్పష్టమైన వైరుధ్యాలు కనబడతాయి. హైడ్రాను మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఫుల్లుగా వ్యతిరేకిస్తుంటే మెదక్ ఎంపీ రఘునందనరావు ఫుల్లు సపోర్టు. ఇద్దరు కూడా తమ పద్దతుల్లోనే హైడ్రా గురించి ప్రకటనలు చేస్తుంటారు. ఈ ఇద్దరి మధ్య సమన్వయం చేసే దిక్కే లేకుండా పోయింది. ఈ నేపథ్యంలోనే నడ్డా హైదరాబాద్ కు వచ్చారు. నగరంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి తిరిగి వెంటనే ఢిల్లీకి వెళ్ళిపోతారు. మరి నేతలతో నడ్డా ఏమి మాట్లాడుతారో ? దాని ప్రభావం ఎలాగుంటుందో చూడాలి.

### టార్గెట్ చేరుకుంటాము...

ఇదే విషయమై తెలంగాణ ఫెడరల్ తో బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎంఎల్సీ ఎన్ రామచంద్రరావు మాట్లాడుతు సభ్యత్వ టార్గెట్ పూర్తి చేస్తామన్నారు. మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో పార్టీకి వచ్చిన ఓట్లను సభ్యత్వ నమోదుగా పార్టీ జాతీయ నాయకత్వం టార్గెట్ గా పిక్స్ చేసినట్లు చెప్పారు. మొన్నటి ఎన్నికల్లో పార్టీకి 75 లక్షల ఓట్లొచ్చాయన్నారు.

75 లక్షల ఓట్లను సభ్యత్వాలుగా టార్గెట్ చేస్తే కాస్త తగ్గినా 50 లక్షల సభ్యత్వాలు అవుతాయని చెప్పారు. 2014 తర్వాత పార్టీ సభ్యత్వాలు జరగలేదన్నారు. అందుకనే ఇపుడు గ్రామస్థాయి నుండి మొదలుపెట్టి జీహెచ్ఎంసీ స్థాయివరకు నేతలంతా కలిసికట్టుగా సభ్యత్వాలపై దృష్టిపెట్టినట్లు చెప్పారు. అక్టోబర్ 25 వరకు సభ్యత్వాలు పూర్తిచేయటానికి డెడ్ లైన్ ఉంది కాబట్టి టార్గెట్ రీచవ్వటం పెద్ద సమస్య కాదన్నారు.

# జానీ మాస్టర్‌కు మరో షాక్

## చంచల్‌గూడ జైలుకు తరలింపు..



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. తన వద్ద పనిచేసిన అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌పై అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొంటున్న జానీ మాస్టర్ నాలుగు రోజుల పోలీసు కస్టడీ ముగియడంతో ఆయనను నార్సింగ్ పోలీసులు రంగారెడ్డి జిల్లా కోర్టులో హాజరుపర్చారు. దీంతో వచ్చే నెల 3వ తేదీవరకు జానీ మాస్టర్‌కు జ్యూడిషియల్ రిమాండ్ విధించింది. న్యాయస్థానం రిమాండ్ విధించడంతో జానీ మాస్టర్‌ను చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈనెల 25వ తేదీన జానీ మాస్టర్‌ను కోర్టు నాలుగు రోజుల పోలీసు కస్టడీకి అనుమతించింది. శనివారంతో కోర్టు విధించిన గడువు ముగియడంతో ఆయనను జడ్జి ముందు హాజరుపర్చారు. పోలీసులు మరోసారి కస్టడీ కోరకపోవడంతో ఆయకు జ్యూడిషియల్ రిమాండ్‌ను కొనసాగిస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ 3వ తేదీన ఆయనను మరోసారి కోర్టులో హాజరుపరుస్తారు. పోలీసు కస్టడీలో జానీ మాస్టర్‌ను పలు ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. ఆరోపణలు చేసిన యువతిలో ఎలాంటి సబంధం కలిగి ఉన్నారు. ఆమెతో ఎలా పరిచయం ఏర్పడిందనే దానిపై వివిధ కోణాల్లో విచారించినట్లు తెలుస్తోంది. బాధితురాలి నుంచి పోలీసులు సేకరించిన ఆధారాలను జానీ ముందు పెట్టి విచారించారు. మరోవైపు జానీ మాస్టర్ బెయిల్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరగనుంది.

### పోలీసుల విచారణలో..

పోలీసు విచారణలో జానీ మాస్టర్ ఏం చెప్పారన్నది ఆసక్తికరంగా మారింది. జానీ మాస్టర్ రిమాండ్ రిపోర్టులో పోలీసులు విస్తుపోయే విషయాలను వెల్లడించిన విషయం తెలిసిందే. దురుద్దేశంతోనే బాధితురాలిని అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా తీసుకున్నట్లు పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. ఆమెకు ఒక ప్రముఖ డ్యాన్స్ షోలో పాల్గొనే అవకాశం రావడంతో 2017లో నగరానికి వచ్చిందని.. తర్వాత జానీ మాస్టర్ వద్ద అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా చేరిందని పేర్కొన్నారు. 2019 డిసెంబరు 15 నుంచి జానీ మాస్టర్ వద్దే పనిచేస్తూ అల్కాపురికాలనీలో ఉంటోందని, ఆ సమయంలో ఇద్దరూ ఒక సూపర్‌హిట్ సినిమాకు పనిచేశారని ప్రస్తావించారు. ఆ సినిమా పని నిమిత్తం 2020 జనవరి 10న జానీ మాస్టర్, బాధితురాలు, మరో ఇద్దరు సహాయకులు ముంబైకి వెళ్లారన్నారు. ఆ రోజు రాత్రి 12 గంటలకు బాధితురాలిని ఆధార్‌కార్డు, ఇతర డాక్యుమెంట్లు తీసుకొని తన గదికి రావాలని ఆదేశించారని, ఆమె గదిలోకి రాగానే గడియపెట్టి అత్యాచారం చేశాడని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్న విషయం తెలిసిందే. అప్పటికీ బాలిక వయసు 16 సంవత్సరాలని రిమాండ్ రిపోర్టులో తెలిపారు.

### బాధిత యువతిపై ఫిర్యాదు...

అసిస్టెంట్‌గా పనిచేస్తున్న యువతిపై లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కేసులో కొత్త ట్విస్ట్ తెరపైకి వచ్చిన విషయం తెలిసిందే. జానీమాస్టర్‌పై ఫిర్యాదు చేసిన బాధితురాలిపై ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు జానీ మాస్టర్ భార్య సుమలత ఫిర్యాదు చేశారు. కొరియోగ్రాఫర్‌గా పని చేయడం కోసం తన భర్తను ట్రాప్ చేసి ప్రేమ పేరుతో పేధింపులకు గురి చేసిందని తెలిపింది. ఐదు సంవత్సరాలుగా నరకం అంటే తనకు చూపించిందని ఫిర్యాదులో పేర్కొంది. దీనిపై ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎలా స్పందిస్తుందనేది వేచి చూడాలి.

# మరో రెండు గేట్ల ఎత్తివేత

● గండిపేట జలాశయం నాలుగు గేట్ల ద్వారా 484 క్యూసెక్కుల నీటి విడుదల

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎగువ ప్రాంతాల నుంచి గండిపేట జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో ఈ జలాశయం మరో రెండు గేట్లను అధికారులు ఎత్తారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు రెండు గేట్లను ఒక అడుగు మేర ఎత్తి 242 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. దీంతో ఇప్పటి వరకు మొత్తం నాలుగు గేట్ల ద్వారా 484 క్యూసెక్కుల వరద నీరు విడుదల చేశారు. అటు హిమాయత్ సాగర్ జలాశయం ఒక గేటు ద్వారా 348 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కాగా హిమాయత్ సాగర్‌కు 500 క్యూసెక్కులు, ఉస్మాన్‌సాగర్‌కు 300 క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతోంది.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

సరూర్ నగర్ సర్కిల్-5

నిట్ నెం.13/EE5/SRNR/GHMC/2024-25, తేదీ: 28-09-2024

**పని పేరు:** మెయింటెనెన్స్ పనుల సంఖ్య (4). **అంచనా వ్యయం : 164.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 04-09-2024 మ॥ 13.01 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** శ్రీ కె. శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సరూర్‌నగర్ సర్కిల్ - 5, GHMC, సెల్: 9989930602. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా http://www.eprocuremen.telangana.gov.in వద్ద చూడవచ్చును

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సరూర్ నగర్ సర్కిల్-5, GHMC

DIPR.RO.No.4718-PP/CL/Advt/1/2024-25 , Dt: 28-09-2024

# మాది ప్రజా ప్రభుత్వం

● దాపరికాలు, రహస్యాలు ● ఏవీ ఉండవు. ప్రతిదీ పారదర్శకంగానే జరుగుతోంది ● మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గత ప్రభుత్వంలో లాగా కొద్ది మంది చేతిలో అధికారం కేంద్రీకృతం అయి లేదని, ప్రభుత్వ యంత్రాంగంపై ఏ ఒత్తిడులు లేవని రాష్ట్ర శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఎక్కడా రాజీపడకుండా పనిచేస్తోందన్నారు. బహుశా ఇలా ఉండటం బిఆరెస్ పార్టీకి, వారి యాజమాన్యంలోని పత్రికకు నచ్చినట్టు లేదని, బిల్లుల విడుదలలో ఆర్థిక శాఖ 7 శాతం, 8 శాతం, 20 శాతం కమిషన్లు తీసుకుంటోందని దుర్మార్గమైన వార్తా కథనాన్ని వండి వార్చడం న్యాయం అనిపించుకోదన్నారు. అధికారంలోకి వచ్చిన ఈ 9 నెలల్లో చూపించడానికి చిన్న తప్పు కనిపించకున్నా అర్థం లేని నిందలతో బురద చల్లాలనుకోవడం జర్నలిజం విలువలను దిగజారుస్తుందన్నారు. ఏదైనా ఉంటే సూటిగా, ఆధారాలతో బయటపెట్టాలని, పత్రిక ప్రస్తావించిన విషయాల్లో ఎక్కడా ఎవిడెన్సు ఉన్నట్టు కనిపించడం లేదన్నారు. అందుకే 'గుసగుసలు వినిపిస్తున్నాయి', 'భోగట్టా' లాంటి బలహీన పదాలను వాడిందన్నారు. హామీ ఇచ్చిన మేరకు సంక్షేమ పథకాలకు నిధులు ఎక్కువ ఖర్చుచేస్తున్నందువల్ల ఫండ్స్ కొరత ఉన్నమాట నిజమే. అంతేకాని కమిషన్ల కోసమే బిల్లులు చెల్లింపులో ఆలస్యం జరగుతుందనేది పచ్చి అబద్ధం అని అన్నారు. కిందటి కేబినెట్ సమావేశంలో కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు విషయమై ఎటువంటి ప్రస్తావన రాలేదు. కొందరు మంత్రులు ఆవేదన వ్యక్తం చేసారని రాయడం బురద చల్లడమే అవుతుంది. కాంగ్రెస్ హైకమాండ్ కు పంపించడానికి 8 శాతం వసూలు చేస్తున్నారనేది కూడా సత్యదూరమే. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా సంస్కారాన్ని, ఔన్నత్యాన్ని కోల్పోదు. డబ్బుతో రాజకీయం చేయాలనేది మా పార్టీ విధానమే కాదు. మేం ప్రజలనే నమ్ముకున్నాం అని అన్నారు. బయట ఎవరో ఏదో అంటుంటారు. ఆరోపణలు వినిపించినప్పుడు సంబంధిత అధికారులు, మంత్రి గారి వివరణ కోరాలి. నిర్ధారించుకున్న తర్వాతే రాయడం అనేది నైతికత అనిపించుకుంటుదన్నారు.

# అక్రమ నిర్మాణాల వెనుక పెద్దోళ్ళు

● ఒవైసీ ఆసుపత్రి, జన్వాడ ఫామ్‌హౌస్‌పై హైడ్రా కమిషనర్ కీలక వ్యాఖ్యలు ● ఒవైసీ, మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి కాలేజీలపై ఫిర్యాదులు వచ్చాయన్న రంగనాథ్ ● విద్యా సంవత్సరం ముగిశాక వాటిపై చర్యలు ఉంటాయని వెల్లడి ● ఒవైసీ ఛాలెంజ్ చేస్తున్నారు కదా అంటే అలాంటి వాటిపై నో కామెంట్ అన్న రంగనాథ్ ● జన్వాడ 111 జీవో పరిధిలో ఉందన్న హైడ్రా కమిషనర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఒవైసీ ఆసుపత్రిపై, జన్వాడ ఫామ్ హౌస్‌పై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా అధికారులు, మూసీ రివర్ ఫ్రంట్ అధికారులు ఈరోజు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ మీడియా ప్రతినిధి ఒవైసీ ఆసుపత్రి గురించి ప్రశ్నించారు. ఒవైసీ ఆసుపత్రి ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నప్పటికీ, దానిని కూల్చేందుకు హైడ్రా, ప్రభుత్వం భయపడుతుందనే విమర్శలు వస్తున్నాయని, ఒవైసీకి భయపడే విద్యా సంవత్సరం వృథా పేరుతో వారికి ఆరు నెలల సమయం ఇస్తున్నట్లుగా చెబుతున్నారని ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించారు. కానీ మీరు కూల్చివేతలు చేసిన చోట పేదలు, చిన్న చిన్న కుటుంబాలు ఉన్నారని, వారిని మాత్రం పట్టించుకోలేదని అడిగారు. దీనిపై స్పందించిన రంగనాథ్, ఒవైసీది కావొచ్చు, మల్లారెడ్డి కాలేజీ కావొచ్చు, పల్లా రాజేశ్వర్ రెడ్డి కాలేజీలు కావొచ్చు కాలేజీలపై ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. కానీ అందరికీ సమయం ఇస్తున్నామని తెలిపారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సమయం ఇచ్చామన్నారు. విద్యా సంవత్సరం ముగిశాక వాటిపై చర్యలు ఉంటాయని తేల్చి చెప్పారు. హైడ్రాను, ప్రభుత్వాన్ని ఒవైసీ ఛాలెంజ్ చేస్తున్నారు కదా అని సదరు మీడియా ప్రతినిధి తిరిగి ప్రశ్నించారు. అలాంటి వాటిపై నో కామెంట్ అని రంగనాథ్ అన్నారు. తమ ప్రథమ టార్గెట్ పెద్దవాళ్లేనని స్పష్టం చేశారు. విల్లాస్‌లలో ఉన్నది చిన్నవాళ్లే కావొచ్చు... కానీ వాటి వెనుక పెద్దవాళ్లు ఉన్నారని తెలిపారు. జన్వాడ ఫామ్ హౌస్‌పై కూడా రంగనాథ్ స్పందించారు. జన్వాడపై తాను మాట్లాడబోనని, ఎందుకంటే అది 111 జీవో పరిధిలో ఉందని, హైడ్రా పరిధిలోకి రాదన్నారు. తమ పరిధిలోనే మాట్లాడుతామని తెలిపారు.

**HARIOM**

**హరిఓం పైప్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్**
**CIN: L27100TG2007PLC054564**
**సమోదిత కార్యాలయం: 3-4-174/12/2, సమర్పన్, 1వ అంతస్తు, స్పెన్సర్స్ లేన్ ప్రక్కన, పిల్లర్ నెం. 125, అత్తాపూర్, హైదరాబాద్ Telangana - 500048, India. Website: www.hariompipes.com, Email:cs@hariompipes.com, Phone: 040-24016101**

**పోస్టల్ బ్యాలెట్ ప్రకటన మరియు రిమోట్ ఈ-ఓటింగ్ సమాచారం**

కంపెనీల నిబంధన 20 మరియు 22తో చదివిన కంపెనీల చట్టం, 2013 ("చట్టం")లోని సెక్షన్లు 108 మరియు 110 నిబంధనలకు అనుగుణంగా **హరిఓం పైప్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్** ("కంపెనీ") సభ్యులకు నోటీసు ఇవ్వబడింది. (నిర్వహణ మరియు పరిపాలన) నియమాలు, 2014 ("మేనేజ్‌మెంట్ రూల్స్") సవరించబడినట్లుగా, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ అబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్ 44, 2015 ("లిస్టింగ్ రెగ్యులేషన్స్" స్టాండర్డ్-2) మరియు సెక్రటేరియల్ సాధారణ సమావేశాలపై ("SS-2"), ఏప్రిల్ 8, 2020,17/2020 తేదీ ఏప్రిల్ 13, 2020 తేదీ నాటి సాధారణ సర్క్యులర్ నంబర్. 14/2020తో చదవండి మరియు ఇతర తదుపరి సర్క్యులర్‌లతో చదవండి మరియు తాజాది సెప్టెంబర్ 25 నాటి 09/2023, 2023 మరియు 09/2024 సెప్టెంబరు 19, 2024 నాటి భారత ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఇకపై సమిష్టిగా "MCA సర్క్యులర్‌లు"గా సూచిస్తారు) మరియు అన్ని ఇతర వర్తించే చట్టాలు, నియమాలు, సర్క్యులర్‌లు, నిబంధనలు మరియు నోటిఫికేషన్‌లు జారీ చేయబడ్డాయి (సహా ప్రస్తుతానికి అమలులో ఉన్న ఏదైనా చట్టబద్ధమైన సవరణ(లు) లేదా తిరిగి అమలులోకి తెచ్చినట్లయితే, కంపెనీ ఆ సభ్యులకు మాత్రమే ఎలక్ట్రానిక్ మోడ్ (ఈ-మెయిల్) ద్వారా పోస్టల్ బ్యాలెట్ నోటీసును సెప్టెంబర్ 28, 2024 శనివారం పంపింది. సభ్యుల ఆమోదం కోసం సెప్టెంబర్ 20, 2024 శుక్రవారం ("కట్-ఆఫ్ తేదీ") వ్యాపార గంటల ముగింపు నాటికి కంపెనీ/డిపాజిటరీలచే నిర్వహించబడే సభ్యుల రిజిస్టర్ మరియు/లేదా ప్రయోజనకరమైన యజమానుల రిజిస్టర్‌లో వీరి పేర్లు కనిపించాయి. ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా పోస్టల్ బ్యాలెట్ ద్వారా కంపెనీ ("రిమోట్ ఈ-ఓటింగ్") క్రింది విషయానికి మాత్రమే:-

| Sr.No. | తీర్మానం రకం | తీర్మానం |
|---|---|---|
| 1 | ప్రత్యేక తీర్మానం | కంపెనీ యొక్క అధీకృత వాటా మూలధనాన్ని పెంచడానికి మరియు కంపెనీ యొక్క మెమోరాండం ఆఫ్ అసోసియేషన్ యొక్క క్యాపిటల్ క్లాజ్‌ని మార్చడానికి |
| 2 | ప్రత్యేక తీర్మానం | ఈక్విటీ షేర్లు మరియు/లేదా ఏదైనా ఇతర అర్హత కలిగిన సెక్యూరిటీలను జారీ చేయడం ద్వారా మూలధన సమీకరణను ఆమోదించడం. |

సభ్యులు తమ ఓట్లను ఎలక్ట్రానిక్ పద్ధతిలో మాత్రమే వేయడానికి వీలుగా రిమోట్ ఇ-ఓటింగ్‌ను సులభతరం చేసే ఏజెన్సీగా సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ ("CDSL") సేవలను కంపెనీ నిమగ్నం చేసింది. ఈ-ఓటింగ్ కోసం వివరణాత్మక విధానం పోస్టల్ బ్యాలెట్ నోటీసులో పేర్కొనబడింది. రిమోట్ ఈ-ఓటింగ్ వ్యవధి సెప్టెంబర్ 30, 2024 సోమవారం ఉదయం 09:00 (IST)కి ప్రారంభమవుతుంది మరియు సాయంత్రం 05:00 గంటలకు ముగుస్తుంది. (IST) మంగళవారం, అక్టోబర్ 29, 2024 (రెండు రోజులు కలుపుకొని). పైన పేర్కొన్న ఓటింగ్ వ్యవధి ముగిసిన తర్వాత CDSL ద్వారా ఓటింగ్ కోసం రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యం నిలిపివేయబడుతుంది. కటాఫ్ తేదీ నాటికి సభ్యుల రిజిస్టర్ మరియు/లేదా ప్రయోజనకరమైన యజమానుల రిజిస్టర్‌లో పేర్లు కనిపించే సభ్యులు పోస్టల్ బ్యాలెట్ నోటీసులో పేర్కొన్న తీర్మానాలపై ఓటు వేయడానికి అర్హులు. సభ్యుల ఓటింగ్ హక్కులు కట్-ఆఫ్ తేదీ నాటికి వారి వద్ద ఉన్న పెయిడ్-అప్ ఈక్విటీ షేర్లకు అనులోమానుపాతంలో లెక్కించబడతాయి.

ఈ-మెయిల్ ఐడిల నమోదు ప్రక్రియ:-కంపెనీ/కంపెనీ యొక్క RTAతో తమ ఈమెయిల్ చిరునామాలను నమోదు చేసుకోని భౌతిక రూపంలో షేర్లను కలిగి ఉన్న సభ్యులు, అదే రిజిస్టర్డ్‌ను పొందవచ్చు మరియు రిమోట్ ఈ-ఓటింగ్ ద్వారా తమ ఓటు వేయవచ్చు మరియు నోటీసును పొందవచ్చు కంపెనీ యొక్క పోస్టల్ బ్యాలెట్ మరియు / లేదా రిమోట్ ఈ-ఓటింగ్ కోసం లాగిన్ ఆధారాలు, ఈ క్రింది పత్రాల యొక్క స్కాన్ చేసిన కాపీలను ఈ-మెయిల్ ద్వారా కంపెనీ RTA యొక్క ఈ-మెయిల్ చిరునామాకు పంపడం ద్వారా, అనగా. bsshyd@bigshareonline.com లేదా కంపెనీ యొక్క ఈ-మెయిల్ చిరునామా, అనగా:cs@hariompipes.com:

a. మీ పేరు, ఫోలియో నంబర్ మరియు పూర్తి చిరునామా, మొబైల్ నంబర్ మరియు నమోదు చేయవలసిన ఈమెయిల్ చిరునామాను పేర్కొంటూ సంతకం చేసిన అభ్యర్థన లేఖ
b. షేర్ సర్టిఫికేట్ యొక్క స్కాన్ చేసిన కాపీ (ముందు మరియు వెనుక), పాన్ కార్డ్ యొక్క స్వీయ ధృవీకరించబడిన స్కాన్ చేసిన కాపీ
c. కంపెనీలో రిజిస్టర్ చేయబడిన సభ్యుని చిరునామాకు మద్దతుగా ఏదైనా పత్రం (ఆధార్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటరు గుర్తింపు కార్డు, పాస్‌పోర్ట్ వంటివి) స్వీయ-ధృవీకరించబడిన స్కాన్ చేసిన కాపీ. డీమెటీరియలైజ్డ్ ఫారమ్‌లో షేర్లను కలిగి ఉన్న సభ్యులు తమ ఈ-మెయిల్ చిరునామాలను సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్‌లతో అప్‌డేట్ చేయాలని అభ్యర్థించారు. పోస్టల్ బ్యాలెట్ నోటీసు కాపీ, వివరణాత్మక ప్రకటన మరియు రిమోట్ ఇఈ-ఓటింగ్ సూచనలు కంపెనీ వెబ్‌సైట్ www.hariompipes.comలో అందుబాటులో ఉన్నాయి మరియు క్రింది లింక్ https://www.hariompipes.com/postal-ballots.php, నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. బిగ్‌షేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://www.bigshareonline.com/) మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (www.nseindia.com) మరియు BSE లిమిటెడ్ (www.bseindia.com) వెబ్‌సైట్‌లో కూడా ఉన్నాయి. రిమోట్ ఈ-ఓటింగ్‌కు సంబంధించిన వివరాల కోసం, దయచేసి పోస్టల్ బ్యాలెట్ నోటీసును చూడండి. కంపెనీ సెక్రటరీ, VSSK & అసోసియేట్స్ భాగస్వామి అయిన శ్రీ వినోద్ సకారం పోస్టల్ బ్యాలెట్ కోసం స్క్రూటినైజర్‌గా నియమించబడ్డారు. పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు అక్టోబర్ 31, 2024న లేదా అంతకు ముందు ప్రకటించబడతాయి మరియు రిజిస్టర్డ్ కార్యాలయంలో ఒకేసారి ప్రదర్శించబడతాయి. కంపెనీ స్క్రూటినైజర్స్ నివేదికతో పాటు పేర్కొన్న ఫలితాలు కంపెనీ వెబ్‌సైట్ https://www.hariompipes.com/, CDSL www.evotingindia.com వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయబడతాయి మరియు www.bseindia.com వద్ద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు కూడా తెలియజేయబడతాయి. మరియు www.nseindia.com.

ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఓటు వేసే సదుపాయంతో అనుసంధానించబడిన అన్ని ఫిర్యాదులను శ్రీ రాకేష్ దల్వీ, సీనియర్ మేనేజర్, (CDSL,) సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్, A వింగ్, 25వ అంతస్తు, మారథాన్ ఫ్యూచర్క్స్, మఫత్‌లాల్ మిల్ కాంపౌండ్స్, NM. జోషి మార్గ్, లోయర్ పారేల్ (తూర్పు), ముంబై - 400013 లేదా helpdesk.evoting@cdslindia.comకు ఇమెయిల్ పంపండి లేదా 022-23058542/43కు కాల్ చేయండి లేదా టోల్ ఫ్రీ నెం. 18002109911.

హరిఓం పైప్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కొరకు
సం/- రేఖా సింగ్,
కంపెనీ సెక్రటరీ

తేది: 28.09.2024, స్థలం: హైదరాబాద్

సూర్య
హైదరాబాద్
ఆదివారం
29 సెప్టెంబర్ 2024



సంపాదకీయం
editpage@suryaa.com

మానవాళి అభివృద్ధిలో పర్యావరణం కీలకపాత్ర పోషిస్తుంది. పర్యావరణం ఎంత ఆరోగ్యంగా ఉంటే మనం అంత ఆరోగ్యంగా ఉంటాం. మన చుట్టూ జీవ, నిర్జీవ అంశాలన్నింటినీ పర్యావరణం అంటారు. పర్యావరణ ఆరోగ్యం అనేది ప్రజారోగ్యంలోని అతిపెద్ద రంగాలలో ఒకటి. ఒక నిర్దిష్ట ప్రాంత భౌతిక రసాయన, సాంస్కృతిక వాతావరణాన్ని ఆ ప్రాంతం యొక్క పర్యావరణ ఆరోగ్యం అంటారు. ఇది ఆ ప్రాంతం యొక్క కాలుష్య స్థాయి, జీవావరణంలో వైవిధ్యం, పరిశుభ్రమైన త్రాగునీరు అందుబాటు , పారిశుధ్య పరిస్థితులు, వ్యవసాయ ఉత్పాదకత మీద ఆధారపడి ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ సమస్యల కారణంగా ప్రతి సంవత్సరం ఒక కోటి అరవై లక్షలకు పైగా మరణాలు సంభవిస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక తెలిపింది. అంతేకాక వందకు మించి అనారోగ్యాలు నేరుగా పర్యావరణ ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉంటాయని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా 155 దేశాలు తమ

## పర్యావరణ ఆరోగ్యం అవసరం

పౌరులకు జాతీయచట్టం లేదా అంతర్జాతీయ ఒప్పందాల మేరకు ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించే హక్కును కలిగి ఉన్నా కూడా భూ,వాయు,జల, వాయు, రసాయన కాలుష్యాల లాంటి "పర్యావరణ ప్రమాదాల"తో ఇరవై మూడు శాతం మరణాలు సంభవిస్తున్నాయని నివేదించడం గమనార్హం. పర్యావరణంలో మార్పులు ప్రజల జీవనోపాధికి ఆహార భద్రతకు ముప్పు తెస్తుంది. గత పది సంవత్సరాలు నుండి చూస్తే వాతావరణం వేడి పెరుగుతూ వస్తుంది. ఇందులో శిలాజ ఇంధనాల వాడకం పెరిగిన కారణంగా భూతాపం పెరుగుతోంది. ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 1.15 డిగ్రీల సెంటీ గ్రేడ్ పెరిగింది. అడవులు తగలబడటం, అకాల వరదలు , తుఫానులు సాధారణం అయిపోయాయి. వాతావరణ మార్పు సూక్ష్మజీవుల మనుగడను, వైరస్ వ్యాప్తిని సులభతరం చేస్తుంది. యేల్, కొలంబియా విశ్వవిద్యాలయాలచే తయారు చేయబడిన ఎన్విరాన్మెంటల్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ (ఇపిఐ) 2024 ప్రకారం మొత్తం 180 దేశాలలో ఎస్టోనియా (75.3 ), లక్సెంబర్గ్ (75.0), జర్మనీ (74.6) ఫిన్లాండ్ (73.7), యునైటెడ్ కింగ్డమ్ (72.7) మొదటి ఐదు స్థానాల్లో ఉన్నాయి. మనదేశం 27.6 స్కోర్తో 176వ స్థానంలో నిలిచింది. వాయు నాణ్యత, ఉద్గారాలు, జీవవైవిధ్య పరిరక్షణతో సహా అనేక రంగాలలో భారతదేశ పనితీరు పేలవంగా ఉందని ఇపిఐ తెలిపింది. మనదేశం బహుళ రంగాలలో స్థిరత్వాన్ని సాధించడంలో గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటుంది. వాతావరణ, పర్యావరణ లక్ష్యాలను చేరుకోవడానికి సంవత్సరానికి 160 బిలియన్ల యుఎస్ డాలర్ల ఆర్థిక పెట్టుబడులు అవసరం. 2023 చివరి నాటికి వాతావరణములో కార్బన్డైఆక్సైడ్ 420 పార్ట్స్ పర్ మిలియన్ ఉంది. ఇది గ్లోబల్ వార్మింగ్కు దారి తీస్తుంది. అంటార్కిటికాలో ఉష్ణోగ్రతలు మొదటిసారిగా 20 డిగ్రీల సెంటీగ్రేడ్ కంటే ఎక్కువ పెరిగాయి. ఆర్కిటిక్ ప్రాంతాలలో శాశ్వత మంచు కరుగుతుంది. క్షీరదాలు, చేపలు, పక్షులు, సరీసృపాలు, ఉభయచరాల జనాభా పరిమాణాలు 1970 నిండి 2016 మధ్య సగటున 68 శాతం క్షీణతను చవిచూశాయని ప్రపంచ వణ్యప్రాణి నిధి ( వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ) ఈ మధ్యనే ఒక నివేదికలో తెలిపింది. దీని వలన జీవ వైవిధ్యం దెబ్బ తినే ప్రమాదం ఉంది. పట్టణీకరణ, పంటలు, పశువుల పెంపకానికి , కాగితాలు తయారు చేయడానికి ప్రపంచ వ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 1 కోటి హెక్టార్లకు పైగా చెట్లను నరుకుతున్నారు. ఇది అటవీ నిర్మూలనకు కారణమవుతుంది. మరో అతిపెద్ద పర్యావరణ సమస్యలలో వాయుకాలుష్యం ఒకటి. దీని కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 42 లక్షల నుండి 70 లక్షలు మంది మరణిస్తున్నారు. ప్రతీ పదిలో తొమ్మిది మంది అధిక స్థాయి కాలుష్య కారకాలను కలిగి ఉన్న గాలిని పీల్చుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. భూమిపై ఉన్న సముద్రామట్టం సంవత్సరానికి సగటున 3.2 మిమీ పెరుగుతున్నాయి. ఈ శతాబ్దం చివరి నాటికి అవి దాదాపు 0.7 మీటర్ల వరకు పెరిగే అవకాశం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పెరుగుదల సముద్ర తీరప్రాంతం ముంపునకు గురై అక్కడ నివాసముండే సుమారు 34 నుండి 48 కోట్ల ప్రజలు సురక్షితమైన ప్రాంతాలుకు వలస వెళ్ళడం కారణంగా వారు వెళ్ళే ప్రాంతాలలో జనాభా పెరగడమే కాకుండా, అక్కడ ఉండే వనరులు అధిక వినియోగానికి గురవుతాయి. ప్రతి గంటకు 300 ఫుట్బాల్ మైదానాల పరిమాణంలో అడవులు నరికివేయబడుతున్నాయి. ఇలా కొనసాగితే 2030 నాటికి ఇప్పుడున్న అడవులలో 10% మాత్రమే కలిగి ఉండవచ్చు. రాబోయే 100 సంవత్సరాల లోపులోనే అడవులన్నీ నాశనమయ్యే ప్రమాదం ఉంది. మహాసముద్రాలు భూమి యొక్క వాతావరణంలోకి విడుదలయ్యే కార్బన్డయాక్సైడ్లో 30% గ్రహిస్తాయి. వాతావరణంలోని అధిక కార్బన్ డయాక్సైడ్ వలన సముద్ర జలాలు ఆమ్లీకరణ అవడం వలన 2050 నాటికి పగడపు దిబ్బలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు పరిశోధనలలో తేల్చారు. ఆరోగ్యకరమైన నేలలో కనీసం 3 నుండి 6% సేంద్రీయ పదార్థం ఉంటుంది. అయితే ప్రపంచంలో దాదాపు ప్రతిచోటా ఉండవలసిన దాని కంటే చాలా తక్కువగా ఉంటుంది. ఇది నేల కోతకు సంకేతం. వాహనాలకు వాడే పెట్రోలులో ఇథనాల్ శాతం పెంచాలి. విద్యుత్ ఆధారిత వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలి. హరిత వాయువులు విడుదల చేసే పరిశ్రమలను మూసివేయాలి. నిబంధనలు పాటించని వారిపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలి. కార్బన్ పన్నులు విధించాలి. పంటలలో రసాయనక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ పద్దతులలో వ్యవసాయాన్ని చేపట్టాలి. అటవీ నిర్మూలనను అడ్డుకోవాలి. అక్రమ మైనింగ్ చేసే వారిపై ఉక్కుపాదం మోపాలి. కాగితం నుండి డిజిటల్ కు మారాలి. సింగిల్ యూస్ ప్లాస్టిక్లను నిషేధించాలి. నీటి కాలుష్యాన్ని ఆపాలి. నదుల అనుసంధానం చేయడం వలన వరదల ప్రభావాన్ని తగ్గించవచ్చు. ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రజలలో చైతన్యం కలిగించాలి. పర్యావరణ ఆరోగ్యాన్ని కాపాడటంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యమై మనందరి ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఈ భ్రష్టత్వానికి బాధ్యత ఎవరిది జగన్?

- దేవుని ఆరగింపునకు భక్తితో తయారు చేసే నైవేద్యం
- పవిత్రత శుచితో, మేలిమి సుగంధాలతో రూపొందించే ప్రసాదం
- నాటి రాజులు, మహరాజులు దర్శించుకున్న ఆలయం
- తిరుమల తిరుపతిలో ఎన్టీఆర్ ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం
- అన్యమతస్తులైనా దేవ దేవునిపై నమ్మకముందన్న ప్రకటన ఓ ఆచారం
- హిందు సంప్రదాయం పాటించనన్న వైచీపీ అధినేత ధిక్కారస్వరం





సి.రామచంద్రయ్య
శాసనమండలి సభ్యులు
ఏపి శాసనమండలి

హిందూ దేవాలయాల ఆచారవ్యవహారాలలో అంతర్భాగం శౌచధర్మం. దేవుణ్ణి కొలిచే భక్తులు, పూజాధికాలు నిర్వహించే పూజారులు, నైవేద్య కైంకర్యాలు తయారుచేసేవారు విధిగా శౌచధర్మం పాటించాలనిబీ దేవుని ఆరగింపునకు తయారు చేసి నైవేద్యం భక్తితో, పవిత్రత శుచితో, మేలిమి సంగంధాలతో రూపొందించాలని శాస్త్రాలు చాలా స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ముఖ్యంగా, కలియుగ దైవంగా భావించే తిరుమల తిరుపతి వేంకటేశ్వరునికి అందించే నైవేద్య కైంకర్యాలన్నీ నిర్దిష్టప్రమాణాలకు లోబడిన కల్తీలేని వస్తువులతోనే తయారు చేయాలి. అంతేకాదు.. తిరుమల తిరుపతి దేవస్థానంలోని ప్రతి ఒక్కరూ ధార్మిక నిష్టను పాటించాలని శాస్త్రాలు నొక్కి చెబుతున్నాయి. హిందూయేతర మతస్థులు ఏడు కొండల స్వామి వారిని దర్శించుకోవాలంటే.. తమకు దేవుడి పట్ల నమ్మకం ఉందన్న డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. స్వామివారికి జరిగే బ్రహ్మోత్సవాలలోను, ఇతర పండుగ దినాలలో పాలకులు సతీసమేతంగా దర్శనం చేసుకొని స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించడం ఆనవాయితీ. చారిత్రకంగా చూసినపుడు, అనాదిగా అనేక మంది రాజులు శ్రీ వేంకటేశ్వరస్వామిని భక్తి ఆరాధనలతో కొలుచుకొన్నారు. 500 సంవత్సరాల క్రితం విజయనగర సామ్రాజ్యాధీశుడు శ్రీకృష్ణదేవరాయలు 7 పర్యాయాలు తిరుమలకు యాత్రలు చేసి శ్రీ వేంకటేశ్వరస్వామికి నవరత్నఖచిత కిరీటంతోసహా ఎన్నో విలువైన వజ్రవైఢూర్యాలు, బంగారు వెండి కానుకలు సమర్పించారు. రాజుల కాలం ముగిసి దేశంలో ప్రజా పాలన మొదలైన తర్వాత కూడా ఆయా సందర్భాలలో రాష్ట్రానికి ముఖ్యమంత్రులుగా పని చేసిన నాయకులు తిరుమల తిరుపతి ఆలయ పవిత్రతను కాపాడడానికి తమవంతు కృషి చేశారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్.టి.రామారావుకు వేంకటేశ్వరస్వామి పట్ల ఎనలేని భక్తిప్రపత్తులు ఉండేవి. తన 60వ జన్మదిన సందర్భంగా ఎన్.టి.రామారావు శ్రీ వేంకటేశ్వరస్వామి పాదాలచెంత తిరుపతిలో తెలుగుదేశం పార్టీ తొలి 'మహానాడు'ను నిర్వహించారు. అలాగే తిరుపతిలో ఎన్నికల ప్రచారం ముగించుకొని తిరుమల వెళ్లి తలనీలాలు సమర్పించి దైవ దర్శనం చేసుకొన్నారు. ఆ ఎన్నికలలో అఖండ విజయం సాధించి అధికారం చేపట్టిన తర్వాత.. తిరుమల తిరుపతిని వాటికన్ సిటీ తరహాలో అభివృద్ధి చేస్తానని ప్రకటించి.. అందులో భాగంగా తిరుమల తిరుపతిలో ఎన్టీఆర్ ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా, సామాన్య భక్తుల కోసం మహాప్రాంగణం ఏర్పాటు, ఆర్టీసీ బస్టాండ్, తదితర అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఎన్టీఆర్ చొరవతోనే తిరుమలలో 1986లో భక్తులకు ఉచితంగా భోజనం పెట్టే 'నిత్యాన్నదాన పథకం' మొదలైంది. తిరుమల కొండమీద హిందూ సంస్కృతీ సంప్రదాయాలనుబీ ఆచార వ్యవహారాలను నిష్టతో పాటించడానికి ఎన్టీఆర్ ఎన్నో మార్పులు తెచ్చారు. తిరుపతి సమీపంలోని నారావారిపల్లిలో పుట్టి, తిరుపతిలోనే యూనివర్సిటీ విద్య అభ్యసించిన చంద్రబాబునాయుడు శ్రీ వేంకటేశ్వరస్వామిని కులదైవంగా భావిస్తారు. 1995లో ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తర్వాత తిరుమల తిరుపతి రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రంగా 'తిరుమల'ను తీర్చిదిద్దడానికి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం కోసం వెళుతున్న సందర్భంగా 2003 అక్టోబర్ 1 సాయంత్రం తిరుమలేశుని పాదపీఠం అలిపిరి వద్ద నక్సలైట్లు అమర్చిన క్లైమోర్మైన్స్ పేలిన దుర్ఘటనలో చంద్రబాబునాయుడు, ఆయనతోపాటు ప్రయాణిస్తున్న మరో ముగ్గురు ప్రజాప్రతినిధులు, కారు డ్రైవర్ అనూహ్యంగా ప్రాణాలతో బయటపడ్డారు. స్వయంగా ఆ వేంకటేశ్వరుడే ఆ ప్రమాదానికి అడ్డుపడి చంద్రబాబునాయుడి ప్రాణాలు కాపాడారని చాలామంది భక్తులు భావిస్తుంటారు. ఈ దుర్ఘటన తర్వాత కోలుకొన్న చంద్రబాబునాయుడు సతీసమేతంగా శ్రీ వేంకటేశ్వరుణ్ణి దర్శనం చేసుకొన్న సందదర్భంలో ఆయన ధర్మపత్ని స్వామికి నిలువుదోపిడీ ఇచ్చారు. చంద్రబాబునాయుడు మనుమడు దేవాన్ష్ జన్మదినం నాడు ప్రతియేటా అన్నదానం ట్రస్టు నారా లోకేష్ దంపతులు భూరి విరాళం ప్రకటిస్తుంటారు. ఎన్టీ రామారావు గానీ, చంద్రబాబునాయుడు గానీ తిరుమల పవిత్రతను, హిందూమత సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించడానికి అన్నివిధాలా కృషి చేస్తూనే ఇతర మతాలను గౌరవించారు. అన్ని వర్గాలను సమానంగా ఆదరించారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడుబీ ఇతర పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు తిరుమల తిరుపతిలో ఏం జరిగిందో తెలుసుకోవడానికి కొన్ని సంఘటనలను ఉదహరించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. 2004లో తెలుగుదేశం ఓటమి చెంది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే తిరుమల తిరుపతి పవిత్రతను దెబ్బతీసే అనేక సంఘటనలు జరిగాయి. కొండమీద రాజకీయ కార్యకలాపాలు సాగించడానికి వీలులేదు. అలాగే, అన్యమత ప్రచార కార్యక్రమాలు చేపట్టడం నిషేధం. కానీ, 2004 తర్వాత ఆనాటి పాలకులు ఉదాసీనంగా, చూసీచూడనట్లు వ్యవహరించడంతో శ్రీవారి కొండమీద మహాపచారాలు అనేకం జరిగాయి. ఆనాడు తిరుమలలో చెట్లచుట్టూ ఏర్పాటు చేసిన 'ట్రీగార్డు'లలో శిలువ గుర్తు కన్పించేటట్లు చేశారు. మోటారు సైకిళ్లకు రాజకీయ జెండాలు కట్టుకొని కొండపై రాజకీయ ర్యాలీ తీశారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా.. తన అనుంగు సహచరుడైన కరుణాకరరెడ్డిని టిటిడీ చైర్మన్ చేశారు. కరుణాకర రెడ్డి నాస్తికుడిగా, కమ్యూనిస్టుగా, క్రిస్టియన్గా తిరుపతిలో ప్రసిద్ధుడు. టిటిడీ చైర్మన్ గా ఆయన నియామకం మంచిది కాదని హిందూధార్మిక సంస్థల ప్రతినిధులు హెచ్చరించినా డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఖాతరు చేయలేదు. అలాగే ప్రముఖ కాంట్రాక్టరు, సినీ నిర్మాత టి. సుబ్బిరామిరెడ్డి టిటిడి బోర్డు చైర్మన్ అయిన తర్వాత తిరుమలను ఫక్తు వ్యాపారా కేంద్రంగా మార్చేశారు. జాతీయ స్థాయిలో తన పలుకుబడిని పెంచుకోవడానికి టి. సుబ్బిరామిరెడ్డి తిరుమల తిరుపతిని వాడుకోవడానికి ఏమాత్రం వెరవలేదు. ఆయన హయాంలోనే తిరుమల కొండపై ఇష్టానుసారంగా దేశంలోని ప్రముఖ కార్పొరేట్ల గెస్ట్ హౌస్లు వెలిశాయి. దేవుని దర్శనాలు మొదలుకొని ప్రతీదీ వాణిజ్యపరంగా మారడం అప్పట్నుంచే ఎక్కువైంది. ఇక, స్వయంగా ముఖ్యమంత్రిగా ఉన్న డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డే.. తిరుమల 7 కొండలు కాదు.. 2 కొండలే అంటూ లేనిపోని వివాదం రగిల్చి భక్తుల మనోభావాల్ని దెబ్బతీశారు. ఈ సంఘటనలపై నాడు రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేతలు జరిగిన దారుణాలను, లోపాలను ఎత్తిచూపినా నాటి పాలకులు ఆ తప్పులను సరిదిద్దుకోలేదు. ఆ దేవదేవునితో చెలగాటం ఆడటం మానుకోలేదు. ఇక, 2019-2024 మధ్య వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో తిరుమలలో జరిగిన ఘోరాలు, అపచారాలు, అవినీతి కార్యక్రమాలు అన్నీఇన్నీకావు. డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో జరిగిన అపచారాలకు మించిన స్థాయిలో జగన్ అండ్ కో అక్రమాలకు పాల్పడ్డారు. తిరుమల తిరుపతి దేవస్థానాన్ని పూర్తిగా తన రాజకీయ అవసరాల కేంద్రంగా మార్చేశారు. టిటిడి బోర్డుకు చైర్మన్ గా, సభ్యులుగా ఎంపిక చేసేవారికి నేరచరిత ఉండకూడదు. కానీ, జగన్ పాలనలో నిబంధనల్ని, సంప్రదాయాల్ని గోదాట్లో కలిపేశారు. టిటిడి చైర్మన్గా నాలుగేళ్లపాటు సొంత బాబాయిని నియమించుకున్నారు. చివరి ఏడాదిలో కరుణాకర రెడ్డిని తెచ్చారు. ఇక, టిటిడి సభ్యులుగా లిక్కర్ కుంభకోణంలో ఉన్నవారిని, టీడీఆర్ బాండ్ల కుంభకోణానికి పాల్పడ్డ పాత్రధారులకు, స్మగర్లకు చోటుకల్పించారు. 12 మంది సభ్యులు మాత్రమే ఉండాల్సిన టిటిడీ బోర్డును 24 మంది సభ్యులతో రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చేశారు. మరో 52 మందిని ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించారు. అయితే, న్యాయస్థానం జోక్యంతో ప్రత్యేక ఆహ్వానితులకు చెల్లుచీటి పాడక తప్పలేదు. పెద్ద పదవుల్లో ఉన్నవారు తమ భవిష్యత్తు అవసరాలకు పనికొస్తారనే ముందుచూపుతో.. ఏకంగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్కు, సిబిఐ డైరెక్టర్ ప్రవీణ్సూద్కు "మీ వాళ్లు ఎవరైనా ఉంటే చెప్పండి.. టిటిడి బోర్డులో సభ్యులుగా నియమిస్తాం" అంటూ కబురు చేసిన ఘటన, అందుకు వారిద్దరూ జగన్ ఆఫర్ను నిర్ద్వందంగా తోసిపుచ్చడం సంచలనం సృష్టించింది. టిటిడి జెఇవో పోస్టుకు రాష్ట్రంలో అధికారులే లేనట్టు వివాదాస్పదుడైన ధర్మారెడ్డిని కేంద్ర సర్వీసుల నుంచి తెచ్చుకున్నారు. అందరూ కార్టెల్ గా మారి కొండపై వందలాది కోట్లతో నామినేషన్ల పద్ధతిన పనులను సొంతవాళ్లకు పంచేశారు. చివరకు భక్తులు సమర్పించిన తల నీలాలను కూడా ఇతర దేశాలకు అక్రమ రవాణా జరగడం సభ్యసమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. కాగా, జగన్ అధికారంలో ఉండగా తిరుమల తిరుపతి పవిత్రతను దెబ్బతీసినవారిలో మంత్రిగా పనిచేసిన ఆర్.కె. రోజా మొదటిస్థానంలో ఉంటారు. వారానికి ఒకటిరెండు సార్లు మందీమార్బలంతో, టిక్కెట్లు కొనకుండానే ఆర్.కె.రోజా దర్శనాలకు వెళ్లడాన్ని అందరూ గమనించారు. పైగా, కొండమీద రాజకీయాలు మాట్లాడకూడదన్న నిబంధన ఉన్నప్పటికీ.. దాదాపుగా ప్రతి సందర్భంలో ఆర్.కె.రోజా స్వామి దర్శనానంతరం బయటకొచ్చి మీడియాతో రాజకీయాలు మాట్లాడారు. చంద్రబాబునాయుణ్ణి, పవన్ కళ్యాణ్ పై పచ్చిగా రెచ్చిపోయి మాట్లాడారు. ఇక, శ్రీవారి బంగారాన్ని సెక్యూరిటీగా చూపి అప్పులు తెచ్చుకునేందుకు కూడా ఆనాటి ప్రభుత్వం వెనుకాడలేదు. పైగా, టిటిడి నిధుల్ని రాష్ట్ర ఖజానాకు మళ్లించే ప్రయత్నాలు జరిగాయి. జగన్ తాను క్రిస్టియన్ అని పలు సందర్భాలలో బాహాటంగా చెప్పుకున్నారు. ఎపిజె అబ్దుల్కలాం దేశానికి రాష్ట్రపతిగా ఉన్నప్పుడు తిరుమలను సందర్శించిన సందర్భంలో డిక్లరేషన్పై సంతకం చేసి ఓ ఉన్నత సంప్రదాయాన్ని గౌరవించారు. కానీ, జగన్ మాత్రం తనకు నిబంధనలు, సంప్రదాయాలు పట్టనట్టు ముఖ్యమంత్రి హోదాలో శ్రీవారిని దర్శించుకున్న సందర్భాలలో డిక్లరేషన్పై మాత్రం సంతకం పెట్టకుండా నిబంధనలను ఉల్లంఘించారు. తిరుమల తిరుపతి పవిత్రతను దెబ్బతీసిన అనేక అక్రమాలకు, అవినీతికి పాల్పడిన జగన్ అండ్ కో పాపాలకు నిష్కృతి లేదు. నిజానికి, జగన్ పాలనలో టిటిడి ద్వారా జరిగిన అక్రమాల పుట్టలో.. 'లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి' అన్నది ఒక అంశమే. లోతుగా దర్యాప్తు జరిపితే విస్తుపోయే వాస్తవాలెన్నో వెలికివస్తాయి. వాటన్నింటినీ ఇప్పుడు బయటకు తీయాలి. 'దొంగే దొంగ దొంగ' అనే చందంగా అరుస్తున్న వారి అక్రమాలను, అవినీతిని వెలికితీసి వారి భరతం పట్టకపోతే ప్రజల్లో నమ్మకం మరింత సడలిపోతుంది. ఒక్క టిటిడీయే కాదు.. రాష్ట్రంలో ఉన్న అన్ని దేవాలయాలలో జరుగుతున్న లోటుపాట్లను సమీక్షించాలి. ముఖ్యంగా, పరిపాలనా రంగంలో సంస్కరణలకు నాంది పలికిన చంద్రబాబునాయుడు.. దేవాదాయ శాఖపై దృష్టిపెట్టి భక్తులకు మరిన్ని సేవలు అందేవిధంగా మార్పులు తేవాలి. దేవాలయాలపై వచ్చే ఆదాయాన్ని దేవాలయాల అభివృద్ధికే ఖర్చు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలి. పాలక మండలి సభ్యుల నియామకంలో స్థానికులకే ప్రాధాన్యం కల్పించాలి. అంతిమంగా గాయపడిన భక్తుల మనోభావాలను గమనంలోకి తీసుకొని తిరుమలతోసహా రాష్ట్రంలోని అన్ని దేవాలయాల పవిత్రతను కాపాడాల్సిన తక్షణ కర్తవ్యం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై ఉంది.

# ఉద్యోగ ఉపాధుల కల్పనలో లింగ వివక్ష !

- మహిళలకు వృత్తి విద్య కోర్సులా/శిక్షణ
- వంటింటి కారాగారంలో భారత మహిళ బంధీ
- వ్యవసాయ అనుబంధ రంగాల చట్రంలో మగ్గుతున్న మహిళలు
- మహిళలు కూడా విజయం సాధిస్తేనే ప్రభుత్వ లక్ష్యాలు సాధించినట్టు
- స్కిల్ డెవలప్మెంట్ కోర్సులను మరింత పెంచాలి

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037



2047 నాటికి వికసిత్ భారత్ స్వప్నాలను సాకారం చేసుకోవడానికి దేశ సమ్మిళిత సుస్థిరాభివృద్ధితో పాటు అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా బలపడడం అనివార్యం అని తెలుసుకోవాలి. ఉద్యోగ ఉపాధుల కల్పనలో పురుషులతో పాటు మహిళలు కూడా విజయం సాధిస్తేనే సులభంగా భారత ప్రభుత్వ లక్ష్యాలు సిద్ధిస్తాయి. భారత ప్రభుత్వ గణాంక, కార్యక్రమ అమలు మంత్రిత్వశాఖ వివరాల ప్రకారం 15 ఏండ్లు పైబడిన మహిళల "లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేట్ (ఎల్ఎఫ్పిఆర్)" 2017-18లో 24.6 శాతం ఉండగా, 2022-23లో 41.5 శాతానికి పెరగడం కొంత ఊరటను ఇస్తున్నది. పట్టణ మహిళల ఎల్ఎఫ్పిఆర్ 2017-18లో 20.4 శాతం నమోదు కాగా 2022-23లో 25.4 శాతం వరకు చేరడం గమనించారు. 2022-23లో గ్రామీణ పురుషుల్లో ఎల్ఎఫ్పిఆర్ 80.2 శాతం ఉండగా, పట్టణ పురుషుల్లో 74.5 శాతం ఉండడం గమనించారు. గ్రామీణ మహిళల్లో 74 శాతం వరకు వ్యవసాయం లేదా వ్యవసాయ ఆధారిత రంగంలో మాత్రమే పని చేస్తున్నట్లు తెలుస్తున్నది. వ్యవసాయ/వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు విద్య(4.1 శాతం), రిటైల్ వ్యాపారాలు(3.4 శాతం), వస్త్ర పరిశ్రమ తయారీ రంగాలు(3.1 శాతం), నిర్మాణ రంగాల్లో(2.5 శాతం) గ్రామీణ మహిళలు పని చేస్తున్నారు. పట్టణ మహిళలు అధికంగా విద్యా రంగం(12.6 శాతం), గృహ సేవలు (11.6 శాతం), రిటైల్ వ్యాపారాలు(10.7 శాతం), వ్యవసాయ అనుబంధ రంగాలు(9.6 శాతం), రెడీమేడ్ వస్త్ర పరిశ్రమల్లో(8.5 శాతం) పని చేయడం గమనించారు. గత ఆరు ఏండ్లుగా గ్రామీణ మహిళలు "స్వయం సహాయక బృందాలు (సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్)" ద్వారా కొంత వరకు ఊరటను పొందడం జరిగింది. జాతీయ ఎల్ఎఫ్పిఆర్తో పోల్చితే 13 రాష్ట్రాల ఎల్ఎఫ్పిఆర్ తక్కువగా ఉండడం గమనించారు. దేశంలోనే యూపీ, అస్సాం, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోనే దాదాపు 44 శాతం గ్రామీణ మహిళా శ్రమశక్తి ఉన్నట్లు తేలింది. 2022-23లో నమోదైన పిఎల్ఎఫ్ఎస్ వివరాల ప్రకారం డిగ్రీ లేదా ఆపై పట్టాలు పొందిన మహిళలతో (గ్రామీణం 26 శాతం, పట్టణ మహిళలు 29 శాతం) పోల్చితే ఒకేషనల్ శిక్షణ/డిప్లమా పూర్తి చేసిన మహిళలకు 37 శాతం ఉద్యోగ ఉపాధులు దొరుకుతున్నట్లు స్పష్టం అవుతున్నది. డిగ్రీ పట్టా పొందిన మహిళల కన్న డిప్లమా పొందిన మహిళలు తక్కువగా ఉండడంతో ఉద్యోగ ఉపాధుల కల్పనలో సానుకూల ప్రగతి సాధించడంలో విఫలం కావడం జరుగుతున్నది. ఉద్యోగ ఉపాధుల కల్పనకు నేటి యువతకు యూనివర్సిటీ డిగ్రీలతో పాటు వృత్తి రంగాల్లో శిక్షణ లేదా వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలను పెంచడం అనివార్యమని తెలుస్తున్నది. ఈ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ అనుబంధ రంగాలు/ఫుడ్ ప్రాసెసింగ్/రెడీ మేడ్ వస్త్ర పరిశ్రమలు/డిజిటల్ కామర్స్/నాణ్యత పరీక్షలు/ఇన్వెంటరీ మేనేజ్మెంట్/ప్యాకింగ్ లాంటి రంగాలకు సంబంధించిన శిక్షణలు ఇవ్వడానికి స్కిల్ డెవలప్మెంట్ కోర్సులను, అలాంటి సంస్థలను పెంచవలసిన అగత్యం ఏర్పడింది. ఈ క్రమంలో తెలంగాణ లాంటి రాష్ట్రాలు స్కిల్ యూనివర్సిటీలను/ఒకేషనల్ సంస్థలను నెలకొల్పడం ఆహ్వానించదగిన పరిణామమని గమనించాలి. ఇదే క్రమంలో కేంద్ర ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి 1,000 ఐటిఐలను ఆధునీకరించడానికి, 500లకు పైగా పరిశ్రమల్లో ఇంటర్న్షిప్ పూర్తి చేయించడానికి నిధులు కేటాయించడం సంతోషదాయకం. భారత మహిళలు ఉద్యోగ ఉపాధుల్లో చేరడానికి పని ప్రదేశాల్లో పిల్లల సంరక్షణ కేంద్రాలను(బేబీ కేర్ సెంటర్స్) ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎక్కువగా ఉన్నది. దేశ మహిళల్లో అధిక శాతం గృహ సంబంధ విధుల్లోనే (52 శాతం (గ్రామీణ, 57 శాతం పట్టణ మహిళలు) మగ్గుతున్నారని తేలింది. దేశ మహిళల్లో 80 శాతానికి పైగా పిల్లల పెంపక బాధ్యతలు, గృహ నిర్వహణ విధుల్లోనే తమ జీవితాలను గడుపుతున్నారనే కఠిన వాస్తవం మహిళల దుస్థితిని తెలుపుతూ, స్త్రీ సమాజాన్ని అధికంగా వేధిస్తున్నది. ప్రతి రోజు సగటున మహిళలు 5 గంటలు, పురుషులు 1.5 గంటలు గృహ సంబంధ పనిలో నిమగ్నం అవుతున్నారని ఓ ప్రభుత్వ సర్వే వివరిస్తున్నది. అధిక శాతం మహిళలు పిల్లల పెంపకం, పిల్లల హోం వర్కు చేయించడం, వంట, ఆహారం అందరికీ వడ్డించడం, బట్టలు పిండడం, ఇళ్లు శుభ్రం చేయడం, వృద్ధుల ఆలన పాలన, దివ్యాంగ కుటుంబ సభ్యులకు సేవలు, అనారోగ్యం పాలైన కుటుంబ సభ్యులకు సేవలు లాంటి గృహ సంబంధ పనుల్లోనే గడుపుతున్నట్లు మన అనుభవం స్పష్టం చేస్తున్నది. ఇలాంటి ప్రధాన కారణాలతో భారతీయ మహిళలు ఇంటికి మాత్రమే పరిమితం అవుతూ సామాజిక, ఆర్థిక ప్రగతి బాటలకు దూరం అవుతున్నారు. పని కల్పనలో పురుషులకు ధీటుగా మహిళాలోకాన్ని కూడా జాగృత పరిస్తేనే పని ప్రదేశంలో లింగ వివక్ష తగ్గి ఆర్థిక ప్రగతి వేగం పుంజుకుంటుంది. పని కల్పనలో లింగ సమానత్వం సాధిస్తేనే సమ్మిళిత అభివృద్ధి నమోదై వికసిత భారత స్వప్నం సాకారం అవుతుంది. 2024 నాటికి వికసిత్ భారత్గా రూపొందడానికి భారతీయ స్త్రీలను ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములను చేస్తూ, వారి అర్హతలను పెంచుతూ, అర్హతకు తగిన ఉద్యోగ ఉపాధులను కల్పిస్తూ, పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని గమనించి, వంట గది లోంచి ఉద్యోగాల విఫణి వీధుల్లోకి మహిళా లోకాన్ని రప్పించడానికి చొరవ తీసుకోవడానికి మనందరం ముందడుగు వేద్దాం.

# భారత్ పర్యాటక రంగానికి ఊతమివ్వాలి

భారతదేశం ప్రాచీన సంప్రదాయాలకు, చారిత్రక ప్రాముఖ్యత కలిగిన స్థలాలకు పుట్టినిల్లు. ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షించగల గుళ్లు, ఆకర్షణీయ కట్టడాలు, సంస్కృతి మరియు చరిత్ర నిండి ఉన్న ప్రాంతాలు భారత్లో చాలా ఉన్నాయి. కానీ, విదేశాల్లో చిన్న వింతలు, ప్రత్యేక ఆకర్షణలతో పర్యాటక ప్రాధాన్యత ఇవ్వబడుతున్నప్పుడు, భారతదేశంలో ఇంత విస్తారమైన వారసత్వం ప్రపంచవ్యాప్తంగా సరైన గుర్తింపును పొందలేదనేది ఒక నిర్ధారణే కాదు, నిజం కూడానూ. ఈ పరిస్థితిలో, మనం భారతీయ పర్యాటక ప్రాధాన్యతను ఎలా ప్రోత్సహించాలి, భారత ప్రభుత్వం ఏమి చేస్తున్నది, ఎటువంటి సవాళ్ళు ఎదుర్కొంటున్నాం అనే అంశం ముఖ్యం.భారత ప్రభుత్వం పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఇండియన్ టూరిజం పాలసీ ప్రధానంగా భారతీయ సంస్కృతి, చరిత్ర, మరియు ప్రకృతి వనరులను ప్రపంచానికి పరిచయం చేసేలా రూపొందించబడింది. ఈ పాలసీ విశిష్ట ప్రదేశాలు, పర్యాటక మౌలిక వసతులు, సురక్షిత ప్రయాణం మరియు పర్యావరణ అనుకూల పర్యాటకానికి పెద్ద పీట వేస్తోంది. ప్రధానంగా, పర్యాటకులను ఆకర్షించడానికి కేంద్రం చేపట్టిన కొన్ని ప్రముఖ కార్యక్రమాలు చూస్తే,ఇన్క్రెడిబుల్ ఇండియా ప్రచారం అనేది భారతదేశం యొక్క విశిష్టతలు, పర్యాటక ఆకర్షణలు, ప్రాచీన చిహ్నాలు, మరియు వాస్తు శిల్పాలను ప్రపంచానికి పరిచయం చేయడంలో ఈ ప్రచారం ఎంతో సఫలమైంది. ఈ ప్రచారం మహాబలిపురం, ఖజురాహో, తాజ్ మహల్, బృహదీశ్వర గుడి వంటి స్థలాలను అంతర్జాతీయంగా ప్రాచుర్యం పొందేలా చేసింది. ఉడాన్ పథకం లో భాగంగా, చిన్న, మధ్యస్థాయి నగరాలను విమానాల ద్వారా కనెక్ట్ చేయడం ద్వారా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఉడాన్ పథకం తీసుకొచ్చారు. ఇది భారతీయ గుళ్ళు, పారిశ్రామిక కేంద్రాలు, వారసత్వ ప్రదేశాలు వంటి అనేక ప్రాంతాలకు సులభంగా చేరుకునేలా చేయడంలో తోడ్పడుతోంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పర్యాటక కేంద్రాల అభివృద్ధిలో అంశంగా, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద పర్యాటక ప్రాంతాల వద్ద ఆధునికమైన మరియు మౌలిక వసతులు, హోటళ్లు, స్వచ్ఛత వంటి అంశాలను మెరుగుపర్చడం జరుగుతోంది. ఇది ప్రపంచ పర్యాటకులకు సురక్షితమైన మరియు ఆకర్షణీయమైన అనుభవం కల్పిస్తుంది. యునెస్కో వారసత్వ ప్రదేశాల్లో భాగంగా, యునెస్కో వరల్డ్ హెరిటేజ్ జాబితాలో భారతదేశానికి చెందిన 40 ప్రదేశాలు ఉన్నాయి. ఇవి ప్రపంచ పర్యాటకులకు ప్రధాన ఆకర్షణలు. కానీ, వీటిని అంతకుమించిన ప్రమోషన్ ద్వారా విస్తృత ప్రపంచానికి తెలియజేయడం ఇంకా చాలా అవసరం. ప్రత్యేకమైన గుళ్ళకు ప్రపంచ ప్రాముఖ్యత ఎందుకు ఇవ్వాలి అంటే, భారతదేశంలోని గుళ్ళు ప్రాచీన కాలంలో వాస్తు శిల్పం, కళా నైపుణ్యం, సాంస్కృతిక ప్రాముఖ్యతను ప్రతిబింబించే అద్భుతాలు. కానీ, వీటికి సరైన ప్రమోషన్ లేమి కారణంగా ఇవి ఇంకా అంతర్జాతీయ పర్యాటకులకు పూర్తిస్థాయిలో పరిచయం కావడం లేదు. కొన్ని ముఖ్యమైన గుళ్ళ విశిష్టతను గమనిస్తే,తమిళనాడు లోని బృహదీశ్వర ఆలయం, చోళ రాజవంశం కాలంలో నిర్మించబడిన ఈ గుడి ఆర్కిటెక్చర్, శిల్పం మరియు సాంస్కృతిక ప్రాముఖ్యతతో ప్రపంచంలోని అతిపెద్ద కట్టడాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఒడిస్సా లోని పూరీ, జగన్నాథ ఆలయం హిందూ పర్యాటకులకు, ఇంకా ఇతర మతాల వారికీ ఒక ప్రధాన పుణ్యక్షేత్రం. ఏటా జరిగే రథ యాత్ర ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. మధ్యప్రదేశ్ లోని ఖజురాహో ఆలయాలు శిల్పకళలోని అసమానమైన ప్రతిభకు నిదర్శనం. ఇవి 10వ శతాబ్దానికి చెందిన పురాతన ప్రదేశాలు, కేవలం పర్యాటకులను మాత్రమే కాకుండా, కళాకారులను, చారిత్రక పరిశోధకులను కూడా ఆకర్షిస్తాయి. పర్యాటక రంగానికీ ఉన్న సవాళ్లను చూస్తే, సంప్రదాయ ప్రాచుర్యం లోపం కనబడుతుంది. పర్యాటక రంగంలో మన సంస్కృతి, చరిత్ర ప్రమోషన్ చాలా నెమ్మదిగా జరుగుతోంది. విదేశీ పర్యాటకులు భారతదేశపు గొప్ప చరిత్ర గురించి ఎక్కువగా అవగాహన పొందడం లేదు. దీనికితోడు, మనం ప్రపంచ విపణిలో సరైన ప్రాముఖ్యత ఇవ్వలేకపోతున్నాం. మౌలిక వసతుల లోపం ఇంకొకటి. పర్యాటక ప్రదేశాలలో రోడ్లు, నిర్వహణ, స్వచ్ఛత, సురక్షితత వంటి అంశాలు చాలా చోట్ల ఇంకా పెరుగుతున్నాయి. ముఖ్యంగా, మన ఆలయాల వద్ద తగిన మౌలిక వసతులు కల్పించడం చాలా అవసరం. పర్యాటకులకు తగిన సౌకర్యాలు కల్పించాలి. అనేక పర్యాటక ప్రాంతాలు ఇంకా అంతర్జాతీయ సౌకర్యాలకు అనుగుణంగా అభివృద్ధి చెందలేదు. హోటళ్లు, రెస్టారెంట్లు, ప్రసిద్ధ భాషల్లో సైన్బోర్డులు, పర్యాటక గైడ్లు వంటి సదుపాయాలు కల్పించడం చాలా ముఖ్యమైనవి. భవిష్యత్ పర్యాటక రంగానికి దారులు వేయాలి మనం. సోషల్ మీడియా మరియు డిజిటల్ మార్కెటింగ్ ద్వారా భారత దేశంలోని పర్యాటక ప్రాంతాలను ప్రపంచం దృష్టిలో ఉంచడం ప్రధాన లక్ష్యంగా తీసుకోవాలి. వీడియోల ద్వారా ప్రాచుర్యం పొందేలా చర్యలు తీసుకోవాలి. భారత పర్యాటక ప్రాంతాలకు సాంకేతిక ఆధునికీకరణతో అనుసంధానం చేయాలి. భారతీయ పర్యాటక ప్రాంతాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ప్రవేశపెట్టడం, డ్రోన్ ఫుటేజ్, వర్చువల్ రియాలిటీ టూర్స్ వంటి పద్ధతులు ఉపయోగించడం ద్వారా పర్యాటకులకు కొత్త అనుభవాలను కల్పించవచ్చు. ప్రాచీన గుళ్లు, చారిత్రక కట్టడాలు, ఆధ్యాత్మిక పర్యాటకాలు వంటి విషయాలు కలిగి ఉన్న ప్రత్యేక ప్యాకేజీలు రూపకల్పన చేయాలి. వైద్య పర్యాటక రంగం ద్వారా విదేశీ పర్యాటకులను ఆకర్షించవచ్చు. భారతదేశం పర్యాటక ప్రాధాన్యత కలిగి ఉన్న చోటుగా దాని ప్రత్యేకతను ప్రపంచం ముందు ఉంచడం, మన పూర్వజుల సంపదను ప్రపంచానికి చాటి చెప్పడం అనేది అత్యవసరం. మన గుళ్లు, చారిత్రక కట్టడాలు ప్రపంచ పర్యాటకుల్లో గొప్ప ఆసక్తిని రేపగలవు. సరైన ప్రమోషన్, సరైన మౌలిక వసతులు, భద్రతా చర్యలతో భారతదేశం ప్రపంచ పర్యాటక రంగంలో ఒక ప్రధాన గమ్యస్థానంగా నిలబడగలదు.

# తమిళనాడు గవర్నర్ అసంధర్భ ప్రేలాపన

లౌకిక వాద ం భారతదేశానికి అవసరం లేదని లౌకికవాదం పేరుతో భారత దేశ ప్రజలకు మోసం జరిగిందంటూ తమిళనాడు గవర్నర్ ఆర్ ఎన్ రవి చేసిన వ్యాఖ్యలు ఒక విధంగా కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి చేసిన మొత్తానికి బిజెపికి లౌకికవాదం పై గల అభిప్రాయాన్ని మనం పరిగణలోకి తీసుకోవచ్చు. మన దేశం యొక్క గౌరవం ప్రపంచవ్యాప్తంగా ఇంత గొప్పగా ఉండటానికి ముఖ్య కారణం భిన్నత్వంలో ఏకత్వం. అసలు సిసలైన ఆ విషయం విస్మరించి ఇలా మాట్లాడటం అత్యంత బాధాకరం. మనదేశం విభిన్న మతాలు, విభిన్న జాతులు, విభిన్న ప్రాంతాల సమూహం. మనదేశంలో ఒకే మతం లేదు, ఒకే భాష లేదు. దేశమంతా ఒకే ప్రాంతం కూడా కాదు. ఇంత భిన్నంగా ఉన్న దేశంలో లౌకికవాదం గురించి ఇలా దిగజారి మాట్లాడటం అంటే నేలవిడిచి సాము చేయడం లాంటిదే. మనదేశంలో ఉన్న ప్రతి పౌరుడు పరాయి మతాన్ని గౌరవిస్తూ, పరాయి భాషను గౌరవిస్తూ మన దేశ ప్రతిష్టను దశ దిశలా ఇనుమడింప చేశారు.మనదేశంలో గతంలో పాలకులు కూడా ఏ ఒక్క మతం ఏ ఒక్క భాషను గురించి పొగడుతూ పరాయి మతాన్ని పరాయిని భాషను అగౌరవిస్తూ మాట్లాడిన దాఖలాలు చాలా తక్కువ. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మతాల మధ్య ఐక్యత లేక ప్రాంతాల మధ్య ఐక్యత లేక ఒకరినొకరు చంపుకుంటున్నారు ఎన్నో ప్రపంచ దేశాలలో జాతుల మధ్య మతాల భీకర యుద్ధాలే జరుగుతున్నాయి. అదృష్టవశాత్తు మన దేశానికి ఆ సమస్య లేదు. ఇప్పుడు తమిళనాడు గవర్నర్ లాంటివాళ్ళు మనం మతాల పేరుతో కొట్టుకొని చావాలని కోరుకుంటున్నారా అనే అభిప్రాయం కలుగుతుంది. మన దేశ అత్యున్నత గ్రంథం భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసిన గవర్నర్ లాంటి ఉన్నతమైన హోదాలోని వ్యక్తులు ఇలా మాట్లాడటం రాజ్యాంగాన్ని అవమానపరిచినట్టు అవుతుంది. కావున వెంటనే తమిళనాడు గవర్నర్ ఆర్ ఎన్ రవి గారు చేసిన వ్యాఖ్యలను బేషరతుగా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి వెనక్కు తీసుకోవాలి. లేదా బిజెపి ఆయన్ను ఆ పదవి నుండి వెంటనే భర్తఫ్ చేయాలి.

- **అవధానం శ్రీనివాస్,9440414292**

# అమెరికాలో హోరాహోరీగా ఎన్నికల ప్రచారం

వాషింగ్టన్: నవంబర్లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనుండటంతో అభ్యర్థులు డొనాల్డ్ ట్రంప్, కమలాహారిస్ పోటాపోటీగా ప్రచారాలు చేస్తున్నారు. ఇందులోభాగంగా డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలాహారిస్ అరిజోనాలోని దగ్లస్కు చెందిన యూఎస్-మెక్సికో సరిహద్దు ప్రాంతాన్ని సందర్శించారు. ప్రజలనుద్దేశించి ప్రసంగించిన ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలోకి అక్రమ వలసలను నివారించేందుకు అమెరికా సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటుచేస్తానని హారిస్ పేర్కొన్నారు. అమెరికా ఇమిగ్రేషన్ వ్యవస్థను సరిచేస్తానని వెల్లడించారు. ఎన్నోఏళ్లుగా యూఎస్లో నివాసముంటున్న ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు లేని వలసదారులకు పౌరసత్వం కల్పించడానికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రకటించారు.

"డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న నాలుగేళ్లలో మన విచ్ఛిన్నమైన ఇమిగ్రేషన్ వ్యవస్థను సరిదిద్దడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇమిగ్రేషన్ ఏజెంట్ల కొరత సమస్యను పరిష్కరించలేదు. విదేశీయులు దేశంలోకి ప్రవేశించడానికి ఎటువంటి చట్టబద్ధమైన మార్గాలను రూపొందించలేదు. ఈవిధంగా రాజకీయాలు చేయడానికి ప్రజలను ఉపయోగించుకునే వారికంటే దేశ భద్రత గురించి శ్రద్ధ వహించే వారికి ఎన్నికల్లో ప్రజలు తమ మద్దతు ఇవ్వాలి" అని హారిస్ పేర్కొన్నారు. మాజీ సరిహద్దు రాష్ట్ర అటార్నీ జనరల్గా విధులు నిర్వహించిన తనకు సరిహద్దు వద్ద భద్రత, చట్టాలను అమలుచేయడం వంటివాటిపై అవగాహన ఉందని తెలిపారు. గతంలో తాను తుపాకులు, మాదకద్రవ్యాలు, మానవుల అక్రమ రవాణా వంటి విషయాల్లో అంతర్జాతీయ క్రిమినల్ సంస్థలను విచారించినట్లు పేర్కొన్నారు. కాగా హారిస్ వ్యాఖ్యలపై రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తంచేశారు.





## ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా...

# సర్జికల్ స్ట్రైక్ చేస్తాం



- కాంగ్రెస్ హయాంలో తరచూ చొరబాట్లు జరిగేవి
- కాల్పులు జరిగినప్పుడల్లా తెల్లజెండా ఎగరేసేవారు
- మేం వచ్చాక 2016 సెప్టెంబరు 28 రాత్రి సర్జికల్ స్ట్రైక్ చేశాం
- శత్రువుల భూభాగంలోకి వెళ్లి దాడి చేయడం ప్రపంచమంతా చూసింది
- రుజువు అడిగిన కాంగ్రెస్‌ను ప్రజలు క్షమించరు
- కశ్మీర్ ఎన్నికల ప్రచారంలో మోడీ ఫినిషింగ్ టచ్

శ్రీనగర్: జమ్మూ కాశ్మీర్లో ప్రచారాన్ని ముగించారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. జమ్మూలో జరిగిన సభలో కాంగ్రెస్-నేషనల్ కాన్ఫరెన్స్ కూటమిపై మండిపడ్డారు మోడీ. మూడు కుటుంబ పార్టీల పాలనతో జమ్మూ కాశ్మీర్ ప్రజలు విసిగిపోయారని అన్నారు మోడీ. కాంగ్రెస్ హయాంలో చొరబాట్లు తరచుగా జరిగేవన్నారు. "కాంగ్రెస్ హయాంలో సరిహద్దుల్లో కాల్పులు జరిగినప్పుడల్లా ఆ పార్టీ తెల్ల జెండాలను ఎగురవేసింది. కానీ, భాజపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. భారత్ ఉగ్రవాదులపై ఎదురుకాల్పులకు దిగింది. 2016 సెప్టెంబరు 28 రాత్రి సర్జికల్ స్ట్రైక్ జరిగింది. శత్రువుల భూభాగంలోకి వెళ్లి దాడి చేయగలిగిన నవ భారత్ను నాడు ప్రపంచమంతా చూసింది. కాంగ్రెస్ పార్టీ మాత్రం రుజువులు అడుతూ బురదజల్లే ప్రయత్నం చేస్తోందని మోడీ విమర్శించారు. సర్జికల్ స్ట్రైక్స్ జరిగినట్లుగా రుజువు కావాలని కోరినందుకు కాంగ్రెస్ను ప్రజలు ఎప్పటికీ క్షమించలేరని ప్రధాని అన్నారు. దేశ రక్షణ కోసం జవాన్లు చేసిన త్యాగం విలువ ఆ పార్టీకి తెలియదు. వారిని ఎన్నడూ గౌరవించలేదు. నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ సైనికులకు మాయమాటలు చెప్పింది. 'వన్ ర్యాంక్, వన్ పెన్షన్' ఇస్తామంటూ వారిని ఎదురుచూసేలా చేసింది" అని తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ అధికారం లోకి వచ్చాక .. టెర్రరిస్టులు ఎక్కడ నక్కినా వాళ్ల స్థావరాల మీద సర్జికల్ స్ట్రయిక్స్ చేస్తున్నామన్నారు. నవభారతంలో చొరబాట్లుకు తావులేదని , టెర్రరిస్టులకు సర్జికల్ స్ట్రయిక్స్తో గుణపాఠం చెప్పామని మోడీ అన్నారు. ఇదే రోజు అంటే సెప్టెంబర్ 28వ తేదీన సర్జికల్ స్ట్రయిక్స్ జరిపిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్, ఎన్సీపీ, పీడీపీ ఈ మూడు కుటుంబ పార్టీలతో జమ్మూకశ్మీర్ ప్రజలు విసిగిపోయారని ప్రధాని విమర్శించారు. అవినీతి, ఉద్యోగాల్లో వివక్షను ఈ ప్రాంత ప్రజలు కోరుకోవడం లేదన్నారు. ఉగ్రవాదం, వేర్పాటువాదం, రక్తపాతానికి దూరంగా ఉండాలని వారు ఆకాంక్షిస్తున్నారని ప్రధాని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన జవాన్ల విలువ కాంగ్రెస్కు తెలియదంటూ ఆ పార్టీపై తీవ్ర ఆరోపణలు చేశారు.

తొలిదశ పోలింగ్ సరళి చూస్తే బీజేపీ ఘనవిజయం ఖాయమనిపిస్తోందన్నారు. అనంతరం హర్యానా అసెంబ్లీ ఎన్నికల కోసం హిసార్లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అంతర్గత కలహాలనూ ప్రధాని మోడీ ప్రస్తావించారు. ముఖ్యమంత్రి కావడానికి కాంగ్రెస్లో పోరు నడుస్తోందని ప్రధాని మోడీ అన్నారు. తండ్రి, కొడుకులిద్దరూ సీఎం సీటు కోసం కుస్తీ పడుతున్నారు. ఇద్దరూ కలిసి మిగతావి సెటిల్ చేసే పనిలో ఉన్నారని ఆరోపించారు.

కాంగ్రెస్ ఉన్న చోట స్థిరత్వం ఉండదని ప్రధాని మోడీ అన్నారు. నాయకుల మధ్య ఐక్యత తీసుకురాలేని పార్టీ రాష్ట్రంలో సుస్థిరతను ఎలా తెస్తుంది? హర్యానా ప్రజలు కాంగ్రెస్ తప్పుడు వాగ్దానాల వలలో చిక్కుకోరు. దేశంలోనే అత్యంత మోసపూరిత, నిజాయితీ లేని పార్టీ కాంగ్రెస్ అని మోదీ ఆరోపించారు. దళితులందరినీ కాంగ్రెస్ ద్వేషిస్తోంది. కాంగ్రెస్లో దళితులు, వెనుకబడిన వారికి పూర్తిగా తలుపులు మూసుకుపోయాయన్నారు. దళితులు, వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు రద్దు చేస్తామని కాంగ్రెస్ రాజకుటుంబం చెబుతోందని, వారి ఆలోచనే దళితులు, వెనుకబడిన వర్గాలకు వ్యతిరేకమని ప్రధాని మోడీ అన్నారు.

**పూర్తి మెజారిటీతో అధికారంలోకి..**

జమ్మూకశ్మీర్లోని ఏడు జిల్లాల పరిధిలో తొలిదశ కింద 24 శాసనసభ నియోజకవర్గాలకు ఇటీవల జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 61 శాతం పోలింగ్ నమోదవడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ప్రజలకు అభినందనలు తెలియజేశారు. ఈ ఎన్నికల్లో భాజపా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. "ఈ విజయదశమి మనందరికీ ఎంతో ప్రత్యేకం. జమ్మూకశ్మీర్లో తొలిసారిగా భాజపా ప్రభుత్వం ఏర్పాటు అవుతుంది. పూర్తి మెజారిటీ అధికారంలోకి వస్తుంది" అని విశ్వాసం వ్యక్తంచేశారు.

## రామమందిర ప్రారంభోత్సవం

# డ్యాన్స్ ఈవెంట్

- రాహుల్ గాంధీ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు
- వేదిక వద్ద అంతా సంపన్నులే.. అయోధ్య ప్రజలు బయటే ఉన్నారన్న రాహుల్
- వేరే మతాలపై వ్యాఖ్యలు చేసే దమ్ముందా..? అని ప్రశ్నించిన బీజేపీ
- హిందువులను పదేపదే అవమానిస్తున్నారని బీజేపీ ఆగ్రహం



ఢిల్లీ: అయోధ్య రామమందిర ప్రారంభోత్సవ కార్యక్రమం "నాచ్ గానా( సాంగ్స్-డ్యాన్స్)" కార్యక్రమం అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. బీజేపీ ఈ వ్యాఖ్యలపై విరుచుకుపడుతోంది. రాహుల్ గాంధీ ఇతర మతాలపై ఇలాంటి వ్యాఖ్యలు చేసే దమ్ము ఉందా.?? అని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా ప్రశ్నించారు. "రాహుల్ కుటుంబం రాముడి ఉనికిని, రామమందిరాన్ని తిరస్కరించింది. అతని ప్రభుత్వం హిందువులపై భీభత్సాన్ని సృష్టించింది. ఇప్పుడు అతను ద్వారకా పూజను నాటకంగా అభివర్ణించాడు." అని ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. రామమందిర నిర్వాహకులు అట్టడుగు వర్గాలకు చెందినవారి కన్నా ప్రముఖులకు ఆహ్వానాలు అందించడానికే ప్రాధాన్యత ఇచ్చారని రాహుల్ గాంధీ అన్నారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ మండిపడింది. కాంగ్రెస్ నేత హిందువుల్ని పదేపదే అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. "చాలా మంది సెలబ్రెటీలను ఆహ్వానించారు, అమితాబ్ బచ్చన్, అదానీ, అంబానీలకు ఫోన్ చేశారు. కానీ ఒక్క కూలీని కూడా పిలవలేదు. ఎవరైనా రైతు, కూలీని చూశారా..? అక్కడ డ్యాన్స్ జరుగుతోంది" అని రాహుల్ గాంధీ అన్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ అధికార ప్రతినిధి హెజజాద్ పూనావాల మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఓటు బ్యాంకుని నమ్ముతోందని విమర్శించారు. రాహుల్ వ్యాఖ్యలపై ఎంపీ మాణికం ఠాగూర్ మద్దతు తెలిపారు. ప్రధాన వేదిక వద్ద బాలీవుడ్ తారలు, భారతదేశంలో అత్యంత సంపన్నులు ఉన్నారని, అయోధ్య ప్రజలు బయట వేచి ఉన్నారని ఠాగూర్ అన్నారు. రాహుల్ గాంధీ కూడా ఇదే విషయాన్ని చెప్పారని కాంగ్రెస్ మద్దతు తెలిపింది.

# హర్యానాలో కాంగ్రెస్ ఏడు గ్యారెంటీలు

- మేనిఫెస్టోను విడుదల చేసిన మాజీ సీఎంలు భూపిందర్, అశోక్ గెహ్లాట్
- అమరుల కుటుంబాలకు రూ. 2 కోట్లు
- రైతుల సంక్షేమం కోసం ప్రత్యేక కమిషన్
- సాగు చట్టం కోసం పోరాటంలో అమరులైన 736 రైతులకు అమర వీరుల హోదా
- బాధిత కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం



చండీగఢ్: హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్ తీవ్రంగా యత్నిస్తోంది. ఓటర్లను ఆకట్టుకునేలా పలు హామీలతో మేనిఫెస్టోను విడుదల చేసింది. రైతుల సంక్షేమం, అమరవీరుల కుటుంబాలను ఆకట్టుకునేలా దీన్ని రూపొందించింది. హరియాణా మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ హుడా, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గహ్లోత్ మేనిఫెస్టోను విడుదల చేశారు.

ఇటీవల ఏడు గ్యారంటీలతో మేనిఫెస్టోను విడుదల చేసిన కాంగ్రెస్.. పలు హామీలతో మరో మేనిఫెస్టోను రూపొందించింది. రైతుల సంక్షేమం కోసం ఓ కమిషన్ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. దీంతో పాటు దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల కుటుంబాలకు రూ. 2 కోట్లను ప్రకటించింది. మూడు సాగు చట్టాల రద్దు కోసం జరిగిన పోరాటంలో అమరులైన రైతులకు స్మారక చిహ్నం ఏర్పాటు చేయడంతో పాటు 736 మంది రైతులకు అమరవీరుల హోదా ఇస్తామని తెలిపింది. బాధిత కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చింది.

రైతుల అభివృద్ధి కోసం సబ్సిడీపై డీజిల్ అందిస్తామని.. అందుకోసం డీజిల్ కార్డులను జారీ చేస్తామని పేర్కొంది. పరువు హత్యలు, ఇతర నేరాలను నివారించేందుకు కఠిన చట్టాలను రూపొందిస్తామని.. హరియాణాను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చింది. అందుకోసం డీ-అడిక్షన్ కమిషన్ను ఏర్పాటు చేస్తామని పేర్కొంది.

కాంట్రాక్టు ఉద్యోగాల కోసం భాజపా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'హరియాణా కుశాల్ రోజ్గార్ నిగమ్'ను రద్దు చేస్తామని పేర్కొంది. పేపర్ లీక్ సమస్యలను పరిష్కరించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. కాగా.. హరియాణాలో అక్టోబరు 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా.. ఫలితాలు 8న విడుదల కానున్నాయి. ఈ ఎన్నికల్లో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కాంగ్రెస్, భాజపాతో సహా ఇతర పార్టీలు తీవ్రంగా యత్నిస్తున్నాయి. ఇటీవల ఏడు గ్యారంటీలతో మేనిఫెస్టోను విడుదల చేసిన కాంగ్రెస్.. తాజాగా మరోసారి హామీల వర్షం కురిపించింది. 90 అసెంబ్లీ స్థానాలు కలిగి ఉన్న హర్యానాలో అక్టోబర్ 5న పోలింగ్ జరగనుంది. ఇప్పటికే ఆయా పార్టీలు ఉధృతంగా ప్రచారం చేస్తున్నాయి. ఇక అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఉచిత హామీలతో శనివారం భారీ మేనిఫెస్టో విడుదల చేసింది.

మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలు..

ప్రతి కుటుంబానికి 300 యూనిట్ల ఉచిత విద్యుత్
రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం
18-60 ఏళ్ల మహిళలకు రూ.2000 ఆర్థిక సాయం
రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందజేత
రైతులకు (ఎంఎస్పీ) పంటలకు కనీస మద్దతు ధర హామీ
తక్షణ నష్టపరిహారం కోసం చట్టపరమైన హామీ
రైతు కమిషన్ ఏర్పాటు.. డీజిల్పై రాయితీ
పేదలకు 200 గజాల స్థలంలో డబుల్ బెడ్రూమ్ ఇల్లు
కులాల వారీగా సర్వే నిర్వహిస్తామని హామీ
క్రీమీ లేయర్ పరిమితి రూ. 10 లక్షలకు పెంపు
యువతకు 2 లక్షల పర్మినెంట్ ఉద్యోగాలు
రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దుతామని హామీ

కేంద్రానికి విరుద్ధంగా పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించేందుకు బుధప పెన్షన్, దివ్యాంగ్ పెన్షన్ మరియు విధ్వా పెన్షన్ కింద సీనియర్ సిటిజన్లు, వికలాంగులు మరియు వితంతువులకు వరుసగా రూ. 6000 ఇస్తామని పార్టీ హామీ ఇచ్చింది. హామీలు అమలు చేసి తీరుతామని కాంగ్రెస్ నేతలు ప్రకటించారు.

# సీబీఎస్ఈ బోర్డు సంచలన నిర్ణయం

- అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాల నిఘా
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు
- 8వేల పాఠశాలలు పరీక్షా కేంద్రాలుగా ఎంపిక
- భారత్‌తో పాటు 26 దేశాల్లో 44 లక్షల మంది హాజరయ్యే అవకాశం



ఢిల్లీ: రానున్న ఏడాదిలో నిర్వహించబోయే 10, 12 బోర్డు పరీక్షలు సీసీటీవీ నిఘాలోనే జరపాలని సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ నిర్ణయించింది. ఈ మేరకు అనుబంధ పాఠశాలకు ఆదేశాలు జారీ చేసింది. 2025లో జరగనున్న బోర్డు పరీక్షా కేంద్రాల్లో నిఘా కెమెరాలు తప్పనిసరి చేసినట్లు అందులో పేర్కొంది. ఈవిషయాన్ని తాజాగా ఓ ప్రకటనలో వెల్లడించింది. 2025లో సీబీఎస్ఈ నిర్వహించే పరీక్షల్లో భారత్తో పాటు 26 దేశాల్లో కలిపి సుమారు 44 లక్షల మంది హాజరవుతారని బోర్డు అంచనా వేసింది. ఈమేరకు పెద్దఎత్తున వసతి కల్పించాలని సుమారు 8,000 పాఠశాలల్ని పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేసింది. వాటిలో సీసీటీవీ నిఘాని తప్పనిసరి చేస్తూ ఆయా పాఠశాలలకు తాజాగా ఆదేశాలు జారీ చేసింది. సీసీటీవీ సౌకర్యం లేని ఏ పాఠశాలను పరీక్షా కేంద్రంగా పరిగణించేది లేదని అందులో స్పష్టంచేసింది. రికార్డ్ ఫుటేజీ సంబంధిత అధికారులు మాత్రమే చూసేందుకు వీలుంటుందని పరీక్షా ఫలితాలు వచ్చిన రెండు నెలల వరకు ఈ ఫుటేజీ భద్రంగా ఉంటుందని పేర్కొంది. ప్రతీ పది గదులకు లేదా 240 మంది విద్యార్థుల బాధ్యత తీసుకొనేందుకు ప్రత్యేకంగా ఓ వ్యక్తిని నియమిస్తున్నట్లు తెలిపింది. కొత్తగా తీసుకొచ్చిన సీసీటీవీ విధానం ద్వారా పారదర్శకత, పర్యవేక్షణ సామర్థ్యాలు పెరుగుతాయని సీబీఎస్ఈ భావిస్తోంది. వీటి సాయంతో ఎటువంటి ఆటంకం లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## మిజోరాం గవర్నర్‌గా నల్లు ఇంద్రసేనారెడ్డి

# అదనపు బాధ్యతలు అప్పగింత



ఢిల్లీ:త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి మిజోరాం గవర్నర్గా నియమితులయ్యారు.ఈ మేరకు రాష్ట్రపతి కార్యలయం అధికారికంగా ప్రకటన విడుదల చేసింది.ప్రస్తుతం మిజోరాం గవర్నర్గా ఉన్న కంభంపాటి హరిబాబు కొన్ని రోజులుగా సెలవులో ఉన్నారు.ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఇంద్రసేనారెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్రపతి భవన్ ఉత్తర్వులు జారీ చేసింది.ఇంద్రసేనా రెడ్డి తెలంగాణలోని సూర్యాపేట జిల్లాకు చెందిన వారు. ఆయన గతంలో మలక్పేట్ నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. తెలంగాణ రాజకీయాల్లో సీనియర్ నేతగా కొనసాగుతున్నారు.

# మౌల్వి నోటి నుంచి 'రామ్ రామ్'



- ఆసక్తికర విషయం వెల్లడించిన యూపీ సీఎం యోగి
- దేశ సార్వభౌమాధికారాన్ని సవాలు చేసిన వ్యక్తులు ఇప్పుడు 'రామ్ రామ్' అంటున్నారు
- కశ్మీర్‌లో 370వ రద్దు తర్వాత మంచి మార్పునకు నిదర్శనం
- భవిష్యత్తులో దేశంలోని వీధులన్నీ "హరే రామ హరే కృష్ణ" సంకీర్తనలతో మారుమోగుతాయి: సీఎం యోగి

ఫరిదాబాద్: ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హర్యానాలోని ఫరీదాబాద్లో శనివారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ఇటీవల తాను జమ్మూకశ్మీర్లో ఎన్నికల ప్రచారం కోసం వెళ్లినప్పుడు ఎదురైన ఒక ఆసక్తికరమైన అనుభవాన్ని చెప్పారు.

ఒక ముస్లిం క్లెరిక్ తనకు ఎదురుపడి "రామ్ రామ్" అంటూ పలకరించారని, జమ్మూ కశ్మీర్లో 370వ అధికరణ రద్దు తర్వాత అక్కడ వచ్చిన మార్పునకు అదొక చక్కటి ఉదాహరణ అని వివరించారు.

అసెంబ్లీ ఎన్నికల కోసం గత రెండ్రోజులుగా జమ్మూకశ్మీర్లో ఉన్నాను. అక్కడ వర్షం కురుస్తుండటంతో నేరుగా నేను విమానాశ్రయంలోకి వెళ్లాను. ఒక వ్యక్తి తనను పలకరిస్తూ 'యోగి సాహెబ్ రామ్ రామ్' అంటూ అభివాదం చేశారు. ఆయన ఒక మౌల్వి అని ఆ తర్వాత తెలిసింది. ఒక మౌల్వి నోటి నుంచి 'రామ్ రామ్' అని రావడం చూసి నేను చాలా ఆశ్చర్యపోయాను" అని ఆదిత్యనాథ్ తెలిపారు. 370వ అధికరణ రద్దు ప్రభావం ఇదని, భారతదేశ సార్వభౌమాధికారాన్ని సవాలు చేసిన వ్యక్తులు ఇప్పుడు 'రామ్ రామ్' అంటున్నారని యోగి చెప్పారు.

దీంతో ఫరీదాబాద్ ర్యాలీకి హాజరైన జనం 'రామ్ రామ్' అంటూ నినాదాలు చేశారు. వారిని యోగి మరింత ఉత్సాహపరుస్తూ, పటిష్ఠ భారతదేశం, పటిష్ఠ బీజేపీతో ఒకనాటికి దేశంలోని వీధులన్నీ "హరే రామ హరే కృష్ణ" సంకీర్తనలతో మారుమోగుతాయని అన్నారు.

**మత ఘర్షణలు మచ్చుకైనా లేవు..**

ఉత్తరప్రదేశ్లో తన నాయకత్వంలో గత ఏడున్నరేళ్లుగా ఎలాంటి మత ఘర్షణలు చోటుచేసుకోలేదని ఈ సందర్భంగా యోగి తెలిపారు. పొరుగు రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్లో గత ఏడున్నరేళ్లుగా ఏవైనా ఘర్షణలు జరిగినట్టు మీరు విన్నారా? అని ఆయన సభికులను ప్రశ్నించగా.. 'లేదు' అంటూ జనం స్పందించారు. తాము అధికారంలోకి రాకముందు ప్రతి రెండు మూడు రోజులకు ఒకసారి అల్లర్లు జరిగేవని యోగి ఈ సందర్భంగా గుర్తుచేశారు.

90 మంది సభ్యులున్న హర్యానా అసెంబ్లీకి అక్టోబర్ 5న పోలింగ్ జరుగనుంది. ఫలితాలు అక్టోబర్ 8న వెలువడతాయి. తొలుత అక్టోబర్ 1న పోలింగ్ తేదీని ఎన్నికల కమిషన్ ప్రకటించినప్పటికీ వివిధ పార్టీల విజ్ఞప్తి మేరకు 5వ తేదీకి పోలింగ్ను వాయిదా వేసింది. హర్యానాతో పాటు జమ్మూకశ్మీర్ ఎన్నికల ఫలితాల తేదీని అక్టోబర్ 8కి వాయిదా వేసింది.

# హెజ్బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా హతం

- ఇజ్రాయెల్- హెజ్బొల్లాల మధ్య భీకర క్షిపణి దాడులు
- రక్తసిక్తంగా మారిన పశ్చిమాసియా
- ఇరాన్లో హైఅలర్ట్ ప్రకటన
- సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సురక్షిత ప్రాంతానికి తరలింపు
- నస్రల్లా మృతి నిజమేనని ధ్రువీకరించిన హెజ్బొల్లా



టెహ్రాన్: ఇజ్రాయెల్- హెజ్బొల్లాల మధ్య జరుగుతోన్న పోరుతో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఇజ్రాయెల్ దళాలు చేస్తోన్న భీకరదాడులతో హెజ్బొల్లాకు భారీ నష్టం సంభవిస్తోంది. తాజాగా ఆ గ్రూప్ చీఫ్ హసన్ నస్రల్లా ను మట్టుపెట్టినట్టు సమాచారం. ఇజ్రాయెల్ సైన్యం దూకుడు వేళ.. ఇరాన్ అప్రమత్తమవుతోంది. తమ సుప్రీంలీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ని సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

లెబనాన్ రాజధాని బీరుట్లోని హెజ్బొల్లా ప్రధాన కార్యాలయంపై ఇజ్రాయెల్ బాంబులను ప్రయోగించింది. ఈ దాడుల్లో హెజ్బొల్లా అధిపతి హసన్ నస్రల్లా మరణించినట్లు తాజాగా ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ధ్రువీకరించింది. ఆ సమయంలో నస్రల్లా ఇదే కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు తమకు పక్కా సమాచారం వచ్చిందని ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది. ఈ దాడుల్లో భవనం పూర్తిగా ధ్వంసమైందని తెలిపింది. "నస్రల్లా ఇక ఈ ప్రపంచాన్ని ఉగ్రవాదంతో భయభ్రాంతులకు గురిచేయలేడు" అని రాసుకొచ్చింది. అటు ఇజ్రాయెల్ వార్ రూమ్ దీనిపై స్పందించింది. 'ఆపరేషన్ న్యూ ఆర్డర్' మిషన్ విజయవంతమైనట్లు వెల్లడించింది.

ఈ పరిణామాల వేళ.. భవిష్యత్తు కార్యాచరణపై లెబనాన్లోని హెజ్బొల్లా, పశ్చిమాసియాలో ఇతర మిత్రపక్షాలతో ఇరాన్ సంప్రదింపులు జరుపుతోందని ఆ కథనాలు పేర్కొన్నాయి. ఇదిలా ఉంటే.. ఇజ్రాయెల్ వరుస దాడుల నేపథ్యంలో ఖమేనీ అత్యవసర సమావేశం నిర్వహించారు. తన నివాసంలో సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్తో భేటీ అయ్యారు.

**ఖమేనీ సందేశం..**

నస్రల్లా మరణించినట్లు ఇజ్రాయెల్ ప్రకటించిన నేపథ్యంలో ఖమేనీ ఒక ప్రకటన విడుదల చేశారు. లెబనాన్ ప్రజలకు, హెజ్బొల్లాకు అండగా ఉండాలని, దాడులను ఎదుర్కోవడంలో వారికి సహాయం చేయాలని అంతర్జాతీయ సమాజానికి ఖమేనీ పిలుపునిచ్చారు. ఈ ప్రాంతం భవిష్యత్తును ప్రతిఘటించే శక్తులే నిర్ణయిస్తాయని, ఆ విషయంలో హెజ్బొల్లా ముందువరుసలో ఉంటుందని చెప్పారు. గాజాలో ఏడాదికాలంగా జరుగుతోన్న యుద్ధం నుంచి వారు (ఇజ్రాయెల్) ఏమీ నేర్చుకోలేదన్నారు. మహిళలు, పిల్లలు, పౌరుల సామూహిక హత్యలు ఆ ప్రతిఘటన శక్తుల్ని విచ్ఛిన్నం చేయలేవని వారికి ఇంకా అర్థంకాలేదని వ్యాఖ్యానించారు.

# మాజీ ప్రిన్సిపల్‌కు మరణశిక్ష?

ఢిల్లీ: కోల్కతా ఆర్జీ కర్ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ కి సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం భారీ షాక్ ఇచ్చింది. సందీప్ ఘోష్ కి బెయిల్ నిరాకరించడంతో పాటు నేరం గనుక రుజువైతే మరణశిక్ష తప్పదని స్పష్టం చేసింది. సాక్ష్యాధారాలు తారుమారు చేశారనే ఆరోపణల్లో డాక్టర్ సందీప్ ఘోష్, తలా పోలీస్ స్టేషన్ ఇన్చార్జి అభిజిత్ మెండల్ సీబీఐ కస్టడీలో ఉన్నారు. వీరు బెయిల్ కోసం సీబీఐ ప్రత్యేక న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సందీప్ ఘోష్ ని కావాలనే ఈ కేసులో ఇరికించారని ఆయన తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. కానీ.. కోర్టు మాత్రం బెయిల్ అభ్యర్థనని తిరస్కరించింది. "సందీప్ ఘోష్పై ఉన్న నేరారోపణ తీవ్రమైంది. ఈ కేసులో ఆయన్ని బెయిల్పై విడుదల చేయడం న్యాయపరంగా వీలు కాదు. ఒకవేళ ఆయనపై ఆరోపణ రుజువైతే గనుక.. అత్యంత అరుదైన కేసుగా భావించి మరణశిక్ష విధించాల్సి వస్తుంది" అని అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఎస్ డే వ్యాఖ్యానించారు. అలాగే.. అభిజిత్ మెండల్ బెయిల్ పిటిషన్ను సైతం కోర్టు తోసిపుచ్చింది.

ఇక ఈ కేసు దర్యాప్తు చేస్తున్న సీబీఐ.. నిందితుల కస్టడీ కోరింది. దీంతో సెప్టెంబర్ 30 వరకు కస్టడీకి ప్రత్యేక కోర్టు అనుమతి ఇచ్చింది. ఆగష్టు 9న ఆర్జీ కర్ ఆస్పత్రి సెమినార్ హాల్లో ట్రైనీ డాక్టర్ పై హత్యాచారం జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన ఆధారాలు తారుమారుచేసేందుకు యత్నించారని సందీప్ పై ఆరోపణలు ఉన్నాయి. అలాగే.. ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో జాప్యం చేశారని తలా పోలీస్ స్టేషన్ ఇన్చార్జి అభిజిత్ మెండల్పైనా కేసు నమోదు చేసింది. ఘటన తర్వాత ఇద్దరూ టచ్ లో ఉన్నట్లు తేల్చింది. కేసుని ఎలా ముందుకు తీసుకెళ్లాలో సందీప్.. ఇన్ స్పెక్టర్ కి సూచనలు చేయించినట్లు గుర్తించింది. వీళ్లిద్దరూ కలిసి నేరాన్ని తక్కువ చేసి చూపేందుకు యత్నించారని అరెస్టు చేసింది.

# తీవ్ర జ్వరంతో బాధపడుతున్న.. కేటీఆర్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: హైడ్రా బాధితులకు అండగా ఉంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. బాధితుల పక్షాన పోరాడతామని చెప్పారు. దీంతో ఈరోజు బాధితులంతా తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. కేటీఆర్ తో తమ గోడు వెళ్లబోసుకుందామని భావించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను బీఆర్ఎస్ నేతలకు వివరించేందుకు వచ్చారు. కానీ తెలంగాణ భవన్ కు వచ్చిన హైడ్రామా బాధితుల వద్దకు కేటీఆర్ రాలేకపోయారు. దీంతో వెంటనే సోషల్ మీడియా వేదికగా తాను అందుబాటులో లేకపోవడానికి గల కారణాలను కేటీఆర్ వివరించారు. 36 గంటలుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్నట్లు ట్వీట్ లో వెల్లడించారు. ఆయన జ్వరం, దగ్గు, జలుబుతో బాధపడుతున్నానని పేర్కొన్నారు. వైద్యుల సూచనల మేరకు యాంటీ వైరల్, యాంటీబయాటిక్స్ మందులు వాడుతున్నట్లు తెలిపారు. త్వరలో కోలుకుంటానని, తప్పకుండా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి వస్తానని పేర్కొన్నారు. బీఆర్ఎస్ కార్యాలయానికి పెద్దఎత్తున తరలివస్తున్న హైడ్రా బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ ఎమ్మెల్యేలు, పార్టీ న్యాయవిభాగం అండగా ఉంటుందని తెలిపిన కేటీఆర్. తెలంగాణ భవన్ కి వస్తున్న హైడ్రా బాధితులకు అండగా నిలబడాలని పార్టీ నాయకులకు, పార్టీ శ్రేణులకు కేటీఆర్ సూచించారు

# ఏది చెప్తే మేము అది నమ్మాలా..?

- కాళేశ్వరం కమిషన్ తీవ్ర ఆగ్రహం



హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్ట్ లో జరిగిన అవకతవకలపై కమిషన్ చీఫ్ జస్టిస్ చంద్ర ఘోష్ కమిటీ విచారణ సాగిస్తున్న విషయం తెలిసిందే. గతంలో ప్రాజెక్ట్ ను సందర్శించిన కమిషన్ విచారణ పర్వాన్ని వేగవంతం చేసింది. అందులో భాగంగా తెలంగాణ ENC నల్ల వెంకటేష్ ను విచారించిన కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగుబాటు అంశంలో భాగంగా ఆనకట్ట నిర్మాణంలో జరిగిన అవకతవకలపై కమిషన్ దృష్టి సారించింది. ఈ సందర్భంగా ఈఎన్‌సి నల్ల వెంకటేష్ తప్పుడు సమాచారం ఇచ్చారంటూ కమిషన్ అసంతృప్తి వ్యక్తం చేసింది. కమిషన్ కి తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కమిషన్ ఈ సంధర్భంగా హెచ్చరించింది. అలాగే ఫాల్స్ ఆధారాలు ఇస్తే సహించేది లేదు అంటూ వార్నింగ్ ఇచ్చారు కమిషన్ చీఫ్ జస్టిస్ చంద్ర ఘోష్. మేడిగడ్డ బ్యారేజీ వద్ద సికెంట్ ఫైల్స్ సిఈ సిడిఓ సజెస్ట్ చేసిందన్న వ్యాఖ్యలకు కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. సీఈ సీడీవో డిజైన్స్ అండ్ డ్రాయింగ్ మాత్రమే ఇస్తుంది%% మిగతా విషయాల్లో సీఈ సీడీవో ఎలా కలగజేసుకుంటుందని ప్రశ్నించగా..ఈఎన్‌సి నల్ల వెంకటేష్ ఎటువంటి సమాధానం ఇవ్వకుండా ఉండి పోయారు. సికెంట్ ఫైల్స్ సజెషన్ చేసినట్లు డాక్యుమెంట్ ఆధారాలు కమిషన్ కు ఇస్తారా అని నల్ల వెంకటేష్ ను కమిషన్ చీఫ్ ప్రశ్నించారు. మీ ఇష్టం వచ్చినట్లు కమిషన్ ముందు సమాధానాలు చెప్తే మేము నమ్మాలా అన్న కమిషన్.. నీకు కన్ఫ్యూజన్ ఉంటే నీ దగ్గరే పెట్టుకో నా వరకు తీసుకురాకు అంటూ అసహనం వ్యక్తం చేసింది. విచారణను మధ్యలోనే ఆపివేసి మళ్లీ ఎప్పుడు పిలిస్తే అప్పుడు రావాలి.. విచారణ ఇంకా పూర్తి కాలేదు.. ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని కమిషన్ తెలిపింది.దీనితో కాళేశ్వరం ప్రాజెక్ట్ లో జరిగిన అవకతవకలకు ఊతమిచ్చేలా అధికారుల సమాధానాలు ఉంటుండగా.. కమిషన్ కొంత అసహనానికి లోనైంది. మొత్తం మీద విచారణ వేగవంతం చేసిన కమిషన్ దెబ్బకు.. అవినీతికి పాల్పడ్డ అధికారుల్లో వణుకు పుట్టిందనే చెప్పవచ్చు. ఇంకా మరికొందరు అధికారులను కమిషన్ విచారించనుంది. ముమ్ముందు కమిషన్ ముందు హాజరయ్యే అధికారులు పక్కా సమాచారం ఇచ్చేలా.. ఈఎన్‌సి నల్ల వెంకటేష్ పై కమిషన్ ఆగ్రహం తెలిపింది.

# హైదరాబాద్‌ను కాపాడడమే రేవంత్ లక్ష్యం



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తిరుమల లడ్డూ వ్యవహారాన్ని రాజకీయం చేయొద్దని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. లడ్డూ కల్తీ జరగడం వల్ల తిరుమలకు నష్టం జరిగిందని అన్నారు. ఈ విషయం తెలిసిన దగ్గరి నుంచి భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని చెప్పారు. హైదరాబాద్‌ను కాపాడటానికి సీఎం రేవంత్‌రెడ్డి తన మాటలను ఆచరణలో పెట్టారని అన్నారు. మాజీ మంత్రి హరీష్‌రావు హైడ్రా కార్యక్రమాలను తప్పు పట్టడాన్ని ఖండిస్తున్నానని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ గతంలో హైడ్రా గురించి మాట్లాడారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చెప్పారు. కేసీఆర్ గతంలో తెలంగాణలో అక్రమ కట్టడాలు కూల్చాలని చెప్పారని అన్నారు. హైదరాబాద్‌లో28 వేల నాలాలపై ఇళ్ల నిర్మాణాలు ఉన్నాయని చెప్పారు. అక్రమ నిర్మాణాలను కూల్చేటప్పుడు ప్రభుత్వానికి మీడియా సపోర్ట్ చేయాలని కోరారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత లేక్ సిటీగా ఉన్న నగరాన్ని అదే స్థానంలో ఉంచాలని ప్రయత్నం చేస్తున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతి ఏడాది భారీ వర్షాలతో హైదరాబాద్ వరదల్లో మునిగిపోతుందని చెప్పారు. హైడ్రా మన భవిష్యత్తు అని తెలిపారు. భావితరాలు హైదరాబాద్‌లో నివసించాలని చెప్పారు. వరదలతో హైదరాబాద్ నష్టపోవద్దని ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. హైడ్రాతో ప్రజలు నష్టపోవద్దని గతంలో హరీష్‌రావు అన్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు

# బీసీల పార్టీ ఏర్పాటుకు డిమాండ్

- పార్టీ పెట్టాలని ఆర్ కృష్ణయ్య పై బీసీల వత్తిడి
- రాజకీయ పార్టీలకతీతంగా ఒక్కటి అవుతున్న నేతలు
- కృష్ణయ్య నాయకత్వంలో ముందుకు సాగాలని నిర్ణయం
- వరుసగా మేధావి, రాజకీయ, కుల, ఉద్యోగ, నిరుద్యోగ, విద్యార్థి సంఘాల నేతల సమావేశాలు



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణలో బీసీలు పట్టు బిగిస్తున్నారు. గత 76ఏళ్లుగా తమ సామాజిక వర్గం అండతో అధికారాన్ని చేపట్టిన రాజకీయ పార్టీల్లోని అగ్రనేతల పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమాల గడ్డ, నిరంకుశ నిజాం పై పోరాటం చేసిన గడ్డ, అణిచివేత, పీడన పై నిత్యం పోరాడే గడ్డ, రజాకర్లు, నక్సలైట్లు, కమ్యూనిస్టుల పోరాటాలతో తెలంగాణ రాటు దేలింది. తొలి విడత, మలి విడత ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కై చేసిన సమ్మె వాసికెక్కింది. తెలంగాణ ఉద్యమంలో సకల జనులు ఏకమై ఒకే గొంతును వినిపించారు. అదే స్ఫూర్తితో నేడు బీసీలు గర్జిస్తున్నారు. రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండా అగ్రకుల కుట్రలను ఇకపై సాగనిచ్చేది లేదని తెగేసి చెబుతున్నారు. గత 50 ఏళ్లుగా బీసీల హక్కులు, డిమాండ్ల కోసం జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో 12 వేలకు పైగా ఉద్యమాలు, ధర్నాలు, ఆందోళనలు, ప్రభుత్వ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాలతో ఆయా ప్రభుత్వాలపై రాజీలేని పోరాటం చేసిన ఘనత కృష్ణయ్యది. అందుకోసం తెలంగాణలో ఉన్న మేధావి, రాజకీయ, కుల, ఉద్యోగ, నిరుద్యోగ, విద్యార్థి సంఘాల నేతలు తమ సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయాలపై ఎదురించాలని, అందుకోసం బహుజనులకు రాజ్యాధికారం దక్కాలంటే..అందుకు ఆర్.కృష్ణయ్య నాయకత్వం వహించాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా..రాష్ట్రంలో బీసీ వాదం బలంగా విస్తరిస్తుంది. కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 20 నుంచి 40 శాతంకు పెంచుతామని ఎన్నికల వాగ్దానం చేశారు 9 నెలలు పెంపుదల కోసం గట్టి చర్యలు తీసుకోవడం లేదు. దీనితో బిసి సంఘాలు వద్ద ఎడ్డు ఉద్యమాలు చేస్తున్నాయి. ఇక రాజకీయ పార్టీలు కూడా ఒకవైపు బిజెపి తాము అధికారంలోకి వస్తే చీపీని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించారు. ఇంక్కవైపు కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గానికి చెందిన మహేష్ గౌడ్ అధ్యక్షునిగా చేశారు. అలాగే ఇంకొక వైపు టి.ఆర్.ఎస్ పార్టీ బిసి వాదాన్ని ఎత్తుకోవడానికి గట్టి ప్రయత్నాలు చేస్తుంది. కులగణన రిజర్వేషన్లు పెరుగుదల గురించి ఉద్యమాలు చేపట్టాలని సన్నాహాలు చేస్తున్నారు. ఇక ఆర్.కృష్ణయ్య నాయకత్వంలో బీసీలకు ఒక పార్టీ పెట్టాలని 30బీసీ సంఘాలు, 80కుల సంఘాలు అశోకా హోటల్ లో జరిగిన సమావేశంలో గట్టిగా డిమాండ్ చేశారు. కృష్ణయ్య 50 సంవత్సరాలుగా బీసీలు చదువుకోవాలని అందుకు హాస్టళ్ళు, గురుకుల పాఠశాలలు, స్కాలర్ షిప్పు, పీజు రియంబర్స్మెంట్ స్కీములు పోరాడి పెట్టించారు. అలాగే అనేక ఉద్యమాలు చేసి ఉద్యోగాలు భర్తీ చేయించారు. 1986లో పోరాడి స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు పెట్టించారు. అలాగే మండల్ ఉద్యమానికి నాయకత్వం వహించారు. 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించింది. కృష్ణయ్య 50 సంవత్సరాలు బి.సి.లకు అభివృద్ధి కోసం ఉద్యమాలు చేస్తున్నారు. ప్రతి గ్రామాలలో కృష్ణయ్య అభిమానులు 100 నుంచి 200 మంది వరకు యుంటారు. అప్పుడు తెలంగాణ ఉద్యమం బలంగా ఉండడం టిడిపి ఆలయన్స్ 21 సీట్లు గెలిచి, 25 శాతం ఓట్లు సాధించింది. ఇప్పుడు బి.సి వాదం బలంగా యుంది. బి.సి.లు కృష్ణయ్య తప్ప వేరే నాయకున్ని నమ్మరు. బి.సి వాధం బలంగా యుంది. ఒక వైపు బిజెపి పార్టీ బీసీల ఓట్లను పూర్తిస్థాయిలో సాధించాలని ఢిల్లీ పెద్దలు ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది. కేంద్రం ఇంటిలిజెన్సీ కూడా రాష్ట్రంలో బి.సి వాదం బలంగా యుందని అంచనా వేస్తుంది. బిజెపి పార్టీ బి.సి.లను గుంటి తెలంగాణలో పాగా వేస్తే దీనిని ప్రభావం దక్షిణాది రాష్ట్రాల మీద పడుతుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మీద ప్రభావం పడుతుందని అందుకే తెలంగాణ ముఖ్యమని భావిస్తున్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత ఒక సామాజిక వర్గం కాంగ్రెస్ కు బలంగా మద్దతిస్తుంది. అలాగే ఎస్సీలు మెజార్టీ కాంగ్రెస్ ఓటు బ్యాంక్ గా ఇప్పటికీ యున్నది. మైనార్టీలు కూడా కాంగ్రెస్ కు మద్దతుగా మరలు తున్నారు. అందుకు తగ్గట్లు బిజెపి పార్టీ ముందు చూపుతో వ్యూహాత్మకంగా బి.సి.లను లాగడానికి ప్లాన్ వేస్తుంది. ఎలాగైనా అధికరంలోకి రావాలని చూస్తున్నారు. ఇంకొక వైపు బి.సి.లు పార్టీ పెట్టడానికి ఇది తగిన సమయమని ఈ రోజు అశోకా హోటల్ జరిగిన సమావేశంలో అభిప్రాయ పడ్డారు. పార్టీ పెట్టడానికి తగిన సమయమని భావిస్తున్నారు.

## యాదాద్రి ఆలయ గోపురానికి

# బంగారు తాపడం

**పనుల నిర్వహణకు ఉత్తర్వులు జారీ**



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని దేదీప్యమానంగా తీర్చిదిద్దేందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సారథ్యంలో జరిగిన సమావేశాల్లో పలు నిర్ణయాలు తీసుకున్నారు. మంత్రి చొరవతో దేవాలయ విమాన గోపురానికి బంగారు తాపడం పనులు ప్రారంభించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి అనుమతి ఇచ్చారు. వెంటనే ఆ పనులను ప్రారంభించాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బంగారు తాపడం పనుల బాధ్యతలను స్మార్ట్ క్రియేషన్స్ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ పనులు స్వామి బ్రహ్మోత్సవాల నాటికి ముందే 2025 మార్చిలోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ పనులను నిరంతరం పర్యవేక్షించేందుకు దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ ఛైర్‌పర్సన్‌గా, దేవాదాయ శాఖ డైరెక్టర్ కన్వీనర్‌గా ప్రభుత్వ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ప్రాజెక్ట్ సలహాదారు, వైటీడీఏ ఉపాధ్యక్షుడు జి.కిషన్‌రావు, యాదగిరిగుట్ట దేవస్థాన కార్యనిర్వహణాధికారి, విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ సభ్యులుగా ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ బంగారు తాపడం పనులను పర్యవేక్షిస్తూ సూచనలు, సలహాలివ్వనున్నారు. ఈ మేరకు బంగారు తాపడం పనులు, ఈ పనుల పర్యవేక్షణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు సంబంధించి రెండు వేర్వేరు ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రీసీతారామ చంద్రస్వామి దేవాలయ అభివృద్ధి, విస్తరణ పనుల నిమిత్తం భూసేకరణకు అనుమతులను మంజూరు చేస్తూ మరో జీవో జారీ చేసింది.

# హైడ్రా చేసిన హత్య

- వేదింపులతో ఆత్మహత్య చేసుకున్న బుచ్చమ్మ
- గాంధీ ఆస్పత్రిలో బీఆర్ఎస్ నేతలను అడ్డుకున్న పోలీసులు
- మృతదేహాన్ని చూసేందుకు గాంధీ ఆస్పత్రికి వెళ్లిన మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ నేతలు
- బుచ్చమ్మ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః సికింద్రాబాద్ పరిధిలోని గాంధీ ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. హైడ్రా వేదింపులతో ఆత్మహత్య చేసుకున్న బుచ్చమ్మ మృతదేహాన్ని చూసేందుకు గాంధీ ఆస్పత్రికి వెళ్లిన మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. పై నుండి ఆదేశాలు ఉన్నాయంటూ మార్చురీ లోపలికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంతో బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. హైదరాబాద్‌లో దూకుడుతో ఉన్న హైడ్రా ఓ మహిళ నిండు ప్రాణాన్ని బలితీసుకున్న సంగతి తెలిసిందే. తన కూతుళ్లకు వరకట్నంగా ఇచ్చిన ఇల్లు చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్నదన్న అధికారుల హెచ్చరికలు ఆమెను భయాందోళనకు గురిచేశాయి. తమ కూతుళ్ల కుటుంబాలకు ఆధారం పోతుందన్న బెంగతో ఉరేసుకొని ప్రాణమే తీసుకున్నది. హైడ్రా చర్యలతో కట్టుబట్టలతో బజారున పడుతూ దుఃఖసాగరంలో ఎన్నో బాధిత కుటుంబాలు మునిగిపోతుండగా, ఏకంగా ఓ మహిళ ప్రాణం తీసుకోవడం సంచలనంగా మారింది. హైదరాబాద్ కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనతో విషాదం నిండుకున్నది. కూకట్‌పల్లి రామాలయానికి చెందిన గుర్రంపల్లి శివయ్య, బుచ్చమ్మ దంపతులు కూలిపనులతో జీవనం సాగిస్తున్నారు. వీరికి ముగ్గురు కూతుళ్లు. ముగ్గురికీ వివాహాలు చేసి కట్నం కింద నల్ల చెరువు వద్ద ఉన్న ఇంటిని ఇచ్చారు. కూల్చివేతల్లో భాగంగా నల్ల చెరువును పరిశీలించిన హైడ్రా అధికారులు ఇండ్లు ఖాళీ చేయాలని హెచ్చరికలు జారీ చేశారు. దీంతో కూతుళ్లకు ఇచ్చిన ఇల్లు కుల్చివేస్తే బిడ్డలు రోడ్డున పడుతారనే మనస్తాపంతో శుక్రవారం సాయంత్రం ఇంట్లో ఎవరూలేని సమయంలో బుచ్చమ్మ ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. కుటుంబసభ్యు లు దవాఖానకు తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్టు తెలిపారు. 'మా అమ్మ జీవితాంతం నాన్నతో కలిసి కూలిపనులు చేసి, రూపాయి రూపాయి కూడేసి ఇల్లు కట్టించింది. ఇప్పటికీ రెక్కల కష్టంతోనే బతుకుతున్నరు. ముగ్గురు ఆడపిల్లల పెండ్లి చేసింద్రు. ఇల్లు ముగ్గురికీ కట్నంగా ఇచ్చింద్రు. ఒక్కసారిగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూల్చివేస్తామని అనేసరికి పాణందీసుకున్నది' అని బుచ్చమ్మ కూతుళ్లు, ఇతర కుటుంబ సభ్యులు రోదిస్తూ చెప్పారు. ఆమె ఆత్మహత్య చేసుకునే మనిషి కాదు. చాలా ధైర్యవంతురాలు ఆమె. ఇట్ల చేసుకుంటదని అనుకోలేదు. కొడుకులు లేకున్నా మాకున్న ఇల్లును చూసి పిల్లలు మంచిగ ఉంటారు కదా అనుకుంటూ ఉండేది. కూల్చివేస్తారన్న విషయాన్ని విని ఆమె తట్టుకోలేకపోయింది. మాకు కూడా ఆడపిల్లలే కలిగారు. వారి భవిష్యత్తు కూడా ఈ ఇంటిమీదే ఆధారపడి ఉన్నదన్న బెంగ ఉండేది. ఈ ప్రభుత్వానికి ఏది న్యాయమో అర్థం కావడంలేదు. 'పేద ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటున్నది' అని ఆవేదన వ్యక్తం చేశారు. బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకున్నదన్న సమాచారంతో బంధువులు, స్థానికుల రోదనలు మిన్నంటాయి. భర్త, కూతుళ్లను ఓదార్చే ప్రయత్నం చేశారు. ఎన్నో ఆశలతో సొంతంగా కష్టపడి కట్టుకున్న ఇంటిని ఒక్కసారిగా ప్రభుత్వం కూల్చివేస్తుందన్న భయమే ఆమెను వెంటాడి ఈ స్థితికి చేర్చిందని స్థానికులు వాపోయారు

## సాహితీ రంగంలో ఆమె సేవలు అపారమైనవి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రముఖ రచయిత్రి, పౌర హక్కుల నేత బొజ్జా తారకం సతీమణి బి.విజయభారతి మరణం బాధాకరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా సంతాపం తెలిపారు. ప్రముఖ రచయిత దివంగత బోయి భీమన్న కుమార్తె అయిన విజయభారతి తెలుగు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్గా సేవలు అందించడమే కాక.. ప్రాచీన సాహిత్య కోశం, ఆధునిక సాహిత్య కోశం వెలువరించారు. సాహితీ రంగానికి ఆమె చేసిన సేవలు అపారమైనవి అని సీఎం కొనియాడారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి.

# విద్యా శాఖ యు ఎం ఈ ఈ డి, ఎస్.యు.పి సహకారంతో సహయోగ్ శిక్షణ ప్రారంభం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 27వ తేదీ 2 సెప్టెంబర్ 20 నుండి 5:30 వరకు రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అబ్ పి జి డి క్యాంపస్, బాలాజీ ఎన్‌క్లేవ్, సిహేషా మహల్, నాంపల్లి, హైదరాబాద్. టెలాన్ 500001. సహయోగ శిక్షణ కార్యక్రమం యుఎమ్ ఈ ఈ ది శిక్షణ పొందింది, ఇది కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనరేట్‌తో అనుబంధంగా ఉన్న ఒక లాభదాయక సంస్థ. తెలంగాణ సోషల్ వెంచర్ పార్టనర్స్, ఇండియా-హైదరాబాద్ చాప్టర్. ఉమీద్ అనేది గత 10 సంవత్సరాలుగా తెలంగాణలో పనిచేస్తున్న మహిళా కంపోవర్‌మెట్స్ %ఒ% కోరర్ రెడీనెస్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్. ఇద్దరు మహిళా నేతలు ఉదితా చోధా, గౌరీ మహేంద్ర నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా బహుళ వర్షపాతం మరియు సాధికారత కార్యక్రమాలను విజయవంతంగా అందించాయి, ఇది తెలంగాణ విద్యా శాఖతో వారి రెండవ భాగస్వామ్యాన్ని సూచిస్తుంది. ఈ ప్రాజెక్ట్ 2024 సెప్టెంబర్ 27న ఆర్ యు ఎస్ ఏ రిసోర్స్ సెంటర్ హైదరాబాద్‌లో జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. వాద్గిరి, జాయింట్ డంక్టర్ ప్రొఫెసర్ డి ఎస్ ఆర్ రాజేంద్ర సింగ్, అకడమిక్ చోడాన్స్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి. బాల భాస్కర్ సమక్షంలో ప్రారంభించబడింది. చంద్రశేఖర్, టి ఎస్ కే సి ఇంచార్జి, గౌరీ మహేంద్ర. సహ వ్యవస్థాపకుడు, పక్కన, యు ఎం ఈ ఈ డి ఆమ్రపాలి శర్మ, సీఈవో, ఎస్ వి పి, ఎస్ వి పి ఇండియా-హైదరాబాద్ చాప్టర్, సురవరం సజాత రెడ్డి, భాగస్వామి, ఎస్ వి పి ఇండియా-హైదరాబాద్ చాప్టర్. సహకారం, యు ఎం ఈ ఈ డి పార్టనర్‌గా లింగం-కలిగిన విద్యలో దాని నైపుణ్యాన్ని ప్రభావితం చేస్తుంది

**అసమర్థత అభివృద్ధి** రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యార్థులందరికీ ప్రయోజనం చేకూర్చే ఈ ఆలోచనాత్మక కార్యక్రమం యొక్క డైనమియం గురించి జాయింట్ డికాక్టర్ ప్రొఫెసర్ డిఎస్ఆర్ రాజేంద్ర సింగ్ చాలా సంతోషిస్తున్నారు. ఆమె మాటల్లో, "విద్యార్థులు, వారి వక్రతలు, వారి విధి మరియు వారి గోబెటింగ్‌పై దృష్టి పెట్టడం ఎఫ్టిఎంఎస్ కి ముఖ్యమైనది. మంచి నైపుణ్యం ఉన్న విద్యార్థులకు ఉద్యోగ మార్కర్ సిద్ధంగా ఉంది." యుఎమ్ఈఈడి సహ-వ్యవస్థాపకురాలు, ప్రెసిడెంట్ గౌరీ మహేంద్ర ప్రోగ్రాం గురించి వివరణ ఇచ్చారు. టీఎస్ కేసి లక్ష్యాలను అమలు చేయడానికి అత్యంత ప్రభావవంతమైన సాధనాలు సాంకేతికతలతో ఎఫ్ టి యంలను ప్రారంభించడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. ఆమె మాటల్లో, "తెలంగాణ ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ మరియు శ్రామికశక్తికి తోడ్పడేందుకు నైపుణ్యం కలిగిన, వృత్తిపరమైన, లింగనిర్ధారణగల యువత అవసరం. తెలంగాణ స్టూట్‌లోని ప్రభుత్వ కళాశాలల్లోని విద్యార్థులందరి కెరీర్ అవకాశాలను మరియు వృద్ధిని సహయోగ్ వేగవంతం చేస్తుంది."సి సి టి ఎస్, యు ఎం ఈఈ డి ఈ చొరవ యొక్క ఆశించిన ఫలితాల గురించి చాలా సానుకూలంగా ఉన్నాయి. ఎఫ్ టి యం లు ఉత్సాహంగా ఉన్నాయి. 2లో పాల్గొనడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి.

# కావాల్సింది పేదల ఆశీర్వాదాలు గోసలు కాదు

- అఖిలపక్షంతో సంప్రదించాకే మూసీపై ముందుకెళ్లాలి
- మాజి మంత్రి హరీశ్ రావు



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: మూసీలో గోదావరి నీళ్లు పారిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి.. పేద, మధ్య తరగతి ప్రజల కన్నీళ్లు పారిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వానికి పేదల ఆశీర్వాదాలు ఉండాలని, వారి గోసలు కాదని చెప్పారు. పేదల కన్నీళ్లపై అభివృద్ధి చేయడం ఏంటని ప్రశ్నించారు. మీ సోదరుడికి నోటీసులు ఇచ్చి, పేదల ఇంటికి బుల్డోజర్లు పంపుతారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ లీగల్ సెల్ ప్రతినిధులు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో హైడ్రా బాధితులతో హరీశ్ రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదల ఇండ్లు కూల్చి మూసీపై పెద్ద భవనాలకు అనుమతి ఇస్తామంటున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం బాధితుల వద్దకు వస్తుందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలను ఇబ్బంది పెట్టలేదని చెప్పారు. సీఎం రేవంత్ అనాలోచిత నిర్ణయాలతో పాలన చేస్తున్నారని విమర్శించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్న అంశంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ప్రజలు రోగాలబారిన పడుతున్నప్పుడు వాటిపై దృష్టి పెట్టే ఆలోచన ముఖ్యమంత్రి చేయలేదని విమర్శించారు. హైదరాబాద్ ఖ్యాతిని సీఎం రేవంత్ దెబ్బ తీస్తున్నారని చెప్పారు. అఖిలపక్ష సమావేశం నిర్వహించిన తర్వాతే మూసీపై ముందుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. కూకటపల్లిలో హైడ్రా బాధితురాలు బుచ్చమ్మది ఆత్మహత్య కాదని, అది రేవంత్ రెడ్డి చేసిన హత్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముగ్గురు బిడ్డలకు ఇల్లు కట్టించి పెండ్లిళ్లు చేసిందని, ఆ ఇల్లు కూలగొడితే తన బిడ్డల భవిష్యత్తు ఏం అవుతుందని బాధతో ఆత్మహత్య చేసుకుందని వాపోయారు. మొన్న కూడా ఒక ఆమె ఇల్లు కూలకొట్టే సరికి గుండె పోటుతో చనిపోయిందన్నారు. ఇవ్వన్నీ రేవంత్ రెడ్డి పిచ్చి నిర్ణయాల వల్లే జరుగుతున్నాయన్నారు. రాహుల్ గాంధీ హర్యానా ఎన్నికల ప్రచారంలో బుల్డోజర్ రాజ్ నహి చలేగా అంటూ ప్రచారం చేస్తున్నాడని, మరి తెలంగాణలో ఏం జరుగుతున్నదని ప్రశ్నించారు. నేడు తెలంగాణలో కూడా బుల్డోజర్ రాజ్యం నడుస్తుందన్నారు. ముందు తెలంగాణకు వచ్చి బుల్డోజర్లు ఆపి ఆ తరువాత బుల్డోజర్ రాజ్ నహి చలేగా అంటూ ఇక్కడ ప్రచారం చేయాలన్నారు. హైడ్రా బాధితులంతా తమ కుటుంబ సభ్యులని, మీకోసం తెలంగాణ భవన్ తలుపులు ఎప్పుడు తెరిచే వుంటాయన్నారు. ఎప్పుడైనా రావచ్చుని, తాము మీ వెంటే ఉంటామని భరోసానిచ్చారు. బాధితులకు రక్షణ కవచంలా ఉంటామని చెప్పారు. లీగల్ సెల్ బాధితులకు అండగా ఉంటుందని చెప్పారు

# హైడ్రా పేరుతో కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటుంది

- హైడ్రా తీరుపై స్వయంగా పాట పాడిన బండి సంజయ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: చెరువుల్లో అక్రమ నిర్మాణాలపై ఫోకస్ పెట్టిన హైడ్రా జెట్‌స్పీడులో కూల్చివేతలు చేపట్టింది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో పేదలకు చెందిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో హైడ్రాపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా హైడ్రా కూల్చివేతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. హైడ్రా తీరుపై కేంద్ర మంత్రి స్వయంగా పాట పాడి వినిపించారు. "పారాణి ఇంకా ఆరణలేదు. తోరణాల కల వాడనేలేదు" అంటూ పాట పాడి సెటైర్లు విసిరారు. ఇప్పటి వరకు జరిగిన కూల్చి వేతలన్నీ హిందువులవే అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. ముస్లింలకు సంబంధించిన ఏ ఒక్క బిల్డింగ్ కూల్చలేదన్నారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ కొరివితో తల గోక్కుతోందన్నారు. హైడ్రాకు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కానీ హైడ్రా నిర్ణయం వల్ల పేదలు రోడ్డున పడ్డారని మండిపడ్డారు. మూసీ వల్ల పేద ప్రజలకు తీరని అన్యాయం జరగనుందన్నారు. మూసి పేరిట లేని ఇబ్బందులు తెస్తున్నారని తెలిపారు. గతంలో ఒకాయన ఇలా అని ఫామ్ హౌస్ లో పడుకున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. జీతాలు ఇవ్వడానికి, రుణమాఫీ, ఆరు గ్యారెంటీలకు డబ్బులు లేవని.. లోకల్ బాడి ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్తిగా డౌన్ అవుతుందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఒకటే గతి పడుతుందని హెచ్చరించారు. తెలంగాణ మరో శ్రీలంక కాబోతోందంటూ కేంద్రమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ నిధులే అంశంగా ఎన్నికలకు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు సిద్ధమా అంటూ సవాల్ విసారారు. గతంలో ఇచ్చిన నిధులపై లోకల్ బాడి ఎన్నికలకు రావాలి అంటూ రెండు పార్టీలకు బండి ఛాలెంజ్ విసిరారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని మనవి చేశారు.

**జగన్‌వ్యాఖ్యలపై...** అలాగే హిందువులపై జగన్ మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి నైతికంగా ఫెయిల్ అయ్యారన్నారు. మక్కా, వాటికన్ సిటీలకు వెళితే కొన్ని నిబంధనలు ఉంటాయని.. దానిమీద మాట్లాడే దమ్ము జగన్మోహన్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. హిందువులపై మాట్లాడి జగన మరింత అపవాదు మూటగట్టుకున్నారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దళితులకు గుడి ప్రవేశం ఇవ్వలేదని అదే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఫాలో అవుతున్నారన్నారు. మదర్సలపై మాట్లాడే అర్హత ఒవైసీకి లేదన్నారు. ఓల్డ్ సిటీ న్యూ సిటీ ఎందుకు కాలేదని ప్రశ్నించారు. " గతంలో కేసీఆర్ బండి సంజయ్‌ను బచ్చగాడు అన్నాడు. బచ్చగాడి దమ్ము ఏంటో చూశారు. అంటూ బండి సంజయ్ పేర్కొన్నారు


## తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యూ (భూసేకరణ) విభాగము
**ఫారం VII**
**(డిక్లరేషన్/రూఢీ ప్రకటన)**

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైనపరిహారాన్నిపొందే హక్కు చట్టం - 2013,( కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూల్ నం. 25(1) అనుసరించి)

**కలెక్టర్ ఫైల్ నెం.G1/1689/2023** తేది: 25-09-2024
**ప్రత్యేక ఉప-కలెక్టర్ గారి ఫైల్ నం. B/28/2023** తేది: 02-09-2024
**గెజిట్ నెం. 123/2024** తేది: 25-09-2024

తెలంగాణ ప్రభుత్వము/ జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్ట పరచిన సిద్దిపేట జిల్లా, నంగనూర్ మండలములోని ఘన్‌పూర్ గ్రామ పరిధిలో ఉన్న భూమి విస్తీర్ణం ఎ. 0.33 గుంటలు ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణములో భాగంగా శ్రీ రంగనాయకసాగర్ రిజర్వాయర్ RMC యొక్క LD10 RM2 పంప్ హౌస్ నిర్మాణ నిమిత్తం ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 లోని సెక్షన్ 19(1) అనుసరించి ఈ ప్రకటన జారీ చేయనైనది.

కావున సిద్దిపేట జిల్లా నంగనూర్ మండలములోని ఘన్‌పూర్ గ్రామ పరిధిలో ఉన్న భూమి విస్తీర్ణం ఎ. 0.33 గుంటలు గల భూమి ఈ క్రింది అనుబంధములో చూపిన వానిని పైన చూపబడిన ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైనందున భూసేకరణ నిమిత్తము ప్రకటన (డిక్లరేషన్) జారిచేయనైనది.

**షెడ్యూల్**
గ్రామం: ఘనపూర్ మండలం: నంగనూర్ జిల్లా: సిద్దిపేట

| వరుస సంఖ్య | సర్వే నం. | పట్టా/ప్రభుత్వ | భూసేకరణ చేయు విస్తీర్ణం | భూమి పట్టాదారు మరియు తండ్రి/భర్త పేరు | భూమి అనుభవదారు మరియు తండ్రి/భర్త పేరు | సరిహద్దులు తూర్పు | పడమర | ఉత్తరం | దక్షిణం | నిర్మాణాలు (రకము, సంఖ్య) డ్రిప్పులు/పైపులు ఏరియా/బావి/బోర్ వృక్షములు ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 102/అ1 | పట్టా | 0.33 | డొంకెన భాస్కర్ తండ్రి జంగయ్య | డొంకెన భాస్కర్ తండ్రి జంగయ్య | 101 | 135 | 103 | వి.బి భూతా | 1-వేప, 1-పైప్ లైన్, 30-కనీలు |
| మొత్తము విస్తీర్ణము | | | 0.33 | | | | | | | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై ఎలాంటి అభ్యంతరములు రానందున ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీచేయనైనది.

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణములో భాగంగా శ్రీ రంగనాయకసాగర్ రిజర్వాయర్ RMC యొక్క LD10 RM2 పంప్ హౌస్ నిర్మాణము కొరకు సిద్దిపేట జిల్లా నంగనూర్ మండలములోని ఘనపూర్ గ్రామ పరిధిలోని ఇట్టి భూసేకరణ వారి వారి కమతాలలో అతి స్వల్ప విస్తీర్ణమునకు పరిమితమైనందున మరియు ఇట్టి కాలువ నిర్మాణము వలన వారి వారి మిగిలిన భూములకు నీటి సరఫరా పెరిగి, జీవనోపాధులు మెరుగు అవుతున్నందు వలన మరియు ఇట్టి భూసేకరణ వలన ఎలాంటి ఇతర కుటుంబాల జీవనోపాధులు గాను, ఆవాసాలు గాని ఎలాంటి ప్రభావితం కానందున, పునరావాస మరియు పునరుపాధి వర్తించదు.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొండ భాగములో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ భూసేకరణ యొక్క ప్రత్యేక ఉప-కలెక్టర్, భూసేకరణ విభాగము- 1, సిద్దిపేట గారి కార్యాలయము పనివేళలో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

సం/ తహశీల్దార్, నంగనూర్ మండలము
సం/ ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), కాళేశ్వరం ప్రాజెక్ట్, యూనిట్-1, సిద్దిపేట
సం/ అదనపు కలెక్టర్, సిద్దిపేట జిల్లా
సం/ జిల్లా కలెక్టర్, సిద్దిపేట జిల్లా

DIPR.Ro.No.286/LA-PP/ADVT/PUB/2024-25



## మొదటి రోజు



అక్టోబర్ 4వ తేదీన శుక్రవారం మధ్యాహ్నం 3:30 నుంచి సాయంత్రం 5:30 వరకు బంగారు తిరుచి ఉత్సవం, 6 గంటలకు ధ్వజారోహణం, రాత్రి 9 నుంచి 11 గంటల వరకు పెద్ద శేష వాహన సేవ నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి ఏడుతలల శేష వాహనంపై తిరుమాడ వీధుల్లో భక్తులకు దర్శనమిస్తారు.

# బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

- అక్టోబర్ 4 నుంచి 12వ తేదీ వరకు తిరుమలలో సాలకట్ల బ్రహ్మోత్సవాలు
- బ్రహ్మాండనాయకుడు స్వయంగా వైకుంఠం నుంచి దిగివచ్చే రోజులు

**ఏడాది పొడవునా గోవింద నామస్మరణతో మారుమోగే తిరుమలలో అక్టోబర్ 4 నుంచి 12వ తేదీ వరకు తిరుమలలో సాలకట్ల బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు టీటీడీ అధికారులు. బ్రహ్మాండనాయకుడు స్వయంగా వైకుంఠం నుంచి దిగివచ్చే రోజులు కావడంతో ఆశ్వయుజమాసంలో జరిగే బ్రహ్మోత్సవాలకు అంత ప్రాధాన్యం. తిరుమల కొండపై వెలసిన శ్రీ వేంకటేశ్వస్వామికి నిత్యం ఏదో ఒక సేవ, ఉత్సవం జరుగుతూనే ఉంటుంది. ఏటా కన్యామాసంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. వీటినే సాలకట్ల బ్రహ్మోత్సవాలు, నవరాత్రి బ్రహ్మోత్సవాలు అని పిలుస్తారు. ఈ సందర్భంగా అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుని బ్రహ్మోత్సవాలు ఎందుకు నిర్వహిస్తారు.. తిరుమల మాఢ వీధుల్లో నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాల విశిష్టతలేంటో ఇప్పుడు తెలుసుకుందాం...**

వేయ్యేళ్ల క్రితం నుంచే తిరుమలలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయని చెప్పేందుకు ఎన్నో ఆధారాలున్నాయి. అప్పట్లో స్వామివారికి ఏటా పదిసార్లు బ్రహ్మోత్సవాలు నిర్వహించేవారు...ఇప్పటిలా 9 రోజులు కాదు..ఏకంగా 14 రోజులు. అయితే ఇప్పటిలా శ్రీవారు మాడవీధుల్లో వాహనాలపై ఊరేగేవారు కాదు..శ్రీవారి ఆలయంలో ధ్వజస్తంభం పక్కన తిరుమలరాయలు నిర్మించిన ఊంజల్ మండపంలో... వాహనాలపై ఆసీనులయ్యాక అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించేవారు ప్రపంచంలో ఉండే మానవుల శ్రేయస్సు కోరుతూ, శ్రీవారి దివ్యమైన అనుగ్రహం భక్తులందరికీ దక్కాలని కోరుతూ సాలకట్ల బ్రహ్మోత్సవాలను ప్రతి ఏడాది టిటిడి(తిరుమల తిరుపతి దేవస్థానం) ఘనంగా నిర్వహిస్తుంది. ఈ బ్రహ్మోత్సవాల సమయంలో ఉదయం 8 గంటల నుంచి ఉదయం 10 గంటల వరకు, రాత్రి 7 నుంచి రాత్రి 9 గంటల వరకు పలు రకాల వాహన సేవలను నిర్వహిస్తారు.

ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల తొమ్మిది రకాల ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సమయంలో 9 రోజుల పాటు విఐపి బ్రేక్ దర్శనాలకు రద్దు చేస్తారు. ఈ బ్రహ్మోత్సవాల వేళ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తారు. బ్రహ్మోత్సవాల్లో 9 రోజుల పాటూ 9 రకాల ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ 9 రోజులు వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దుచేస్తారు.

పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తూనే..భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకల సౌకర్యాలు కల్పిస్తారు.. అక్టోబర్ 3వ తేదీ గురువారం రాత్రి 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు అంకురార్పణ, విశ్వక్సేన ఆరాధన జరుగుతుంది.

## రెండో రోజు



శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో రెండో రోజున అక్టోబర్ 5వ తేదీ శనివారం ఉదయం శ్రీ మలయప్ప స్వామి చిన శేష వాహనంపై భక్తులకు దర్శనమిస్తాడు. పెద శేష వాహనం ఆదిశేషుడు అయితే..చిన శేషవాహనాన్ని వాసుకిగా చెబుతారు. ఇదే రోజు రాత్రి హంసవాహనంపై దర్శనమిస్తారు శ్రీవారు.

## మూడో రోజు



అక్టోబర్ 6వ తేదీ ఆదివారం ఉదయం సింహ వాహనంపై భక్తులకు దర్శనమిస్తాడు మలయప్పస్వామి. సింహం బలానికి, వేగానికి ప్రతీక అని చెబుతూనే మనుషులు తమలో జంతు ప్రవృత్తిని అదుపు చేసుకోవాలని చెప్పడమే ఈ వాహనం ఉద్దేశం. ఇదే రోజు సాయంత్రం ముత్యపు పందిరిలో మాడ వీధుల్లో విహరిస్తారు స్వామివారు. ముక్తిసాధనకు స్వచ్ఛమైన మనసు కావాలన్నది ఈ వాహనసేవ ఆంతర్యం.

## నాలుగో రోజు



అక్టోబర్ 7వ తేదీ సోమవారం ఉదయం సర్వాలంకార భూషితుడై కల్పవృక్ష వాహనంలో మాడ వీధుల్లో విహరిస్తారు స్వామివారు. క్షీర సాగర మథనంలో ఉద్భవించిన కల్పవృక్షం కోరిన వారికి మాత్రమే వరాలిస్తుంది.. కానీ శ్రీవారు తన భక్తులకు అడగకుండానే వరాలు ప్రసాదిస్తాడు. ఇదే రోజున రాత్రి లోకంలో భూపాలులందరికీ భూపాలుడు తానేనని చెబుతూ సర్వ భూపాల వాహనంపై ఊరేగుతూ భక్తులను కటాక్షిస్తారు.

## ఐదో రోజు



అక్టోబర్ 8వ తేదీ ఐదో రోజు మంగళవారం ఉదయం మోహినీ అవతారంలో దర్శనమిస్తాడు మలయప్ప స్వామి. శివుడిని సైతం సమ్మోహనపరిచి క్షీరసాగర మథనం నుంచి వెలువడిన అమృతాన్ని దేవతలకు మాత్రమే పంచేలా చేసిన అవతారం ఇది. మంచి పనులు చేస్తే చాలు మీకు మంచే జరుగుతుందని చెప్పడమే ఈ అవతారం ఉద్దేశం. ఇదే రోజున రాత్రి గరుడ వాహన సేవ జరగనుంది. తనకు నిత్యసేవకుడైన గరుత్మంతుడి మీద ఊరేగుతూ భక్తులను అనుగ్రహిస్తారు స్వామివారు. గరుడుడితో స్వామికి గల అనుబంధాన్ని చాటిచెప్పే సేవ ఇది.

## ఆరో రోజు



అక్టోబర్ 9వ తేదీ బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజు స్వామివారు ఉదయం హనుమంత వాహనంలో శ్రీరాముని అవతారంలో దర్శనమిస్తాడు.

రాముడు, కృష్ణుడు, వేంకటేశ్వరుడు అన్నీ తానేనని చెప్పడమే ఈ వాహనసేవ ఆంతర్యం.



ఇదే రోజు సాయంత్రం గజవాహన సేవ జరుగు తుంది. గజేంద్రమోక్షం ఘట్టంలో ఏనుగును కాపాడినట్టే శరణు కోరిన వారిని కాపాడుతానని చెప్పడమే ఈ వాహనసేవ ఆంతర్యం.



## ఏడో రోజు

అక్టోబర్ 10వ తేదీ ఏడో రోజు గురువారం ఉదయం సప్త అశ్వాలపై భానుడు రథసారధిగా ఎర్రటి పూలమాలలు ధరించి సూర్యప్రభ వాహనంపై ఊరేగుతారు. ప్రపంచానికి వెలుగులు పంచే సూర్యభగవానుడికి తానే ప్రతిరూపం అని చెప్పడమే ఈ వాహన సేవ ఆంతర్యం. ఇదే రోజు సాయంత్రం చంద్రప్రభ వాహనంపై విహరిస్తారు. సూర్యుడి తీక్షణం, చంద్రుని చల్లదనం..రెండూ తన అంశలే అన చెప్పడమే ఈ వాహనసేవ ఉద్దేశం.

## ఎనిమిదోరోజు

అక్టోబర్ 11వ తేదీ ఎనిమిదో రోజు శుక్రవారం ఉదయం గుర్రాల్లాంటి ఇంద్రియాలను తాడుతో కట్టి రథం లాంటి శరీరాన్ని, రథికుడైన ఆత్మ ద్వారా అదుపుచేయాలని రథోత్సవం ద్వారా తెలియజేస్తారు స్వామివారు. ఈ సేవలో పాల్గొన్నవారికి పునర్జన్మ ఉండదు. ఇదే రోజు రాత్రి అశ్వవాహనంపై దర్శనమిస్తారు స్వామివారు. కలియుగాంతంలో శ్రీ మహావిష్ణువు అశ్వవాహనం మీద వచ్చి దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ చేస్తాడని చాటి చెప్పడమే దీని ఉద్దేశ్యం.





## తొమ్మిదో రోజు

అక్టోబర్ 12వ తేదీ...బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి 9 గంటలకు చక్రస్నానం జరుగుతుంది. చక్రతాళ్వార్ స్నానమాచరించే సమయంలో కోనేరులో స్నానం చేస్తే సకల పాపాలు నశిస్తాయని భక్తుల విశ్వాసం. ఇదే రోజు రాత్రి 8:30 గంటల నుంచి 10:30 గంటల వరకు ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో, 9391618181



# రెడ్ బాల్‌తో హార్దిక్ ప్రాక్టీస్...

కాన్పూర్: ఇటీవల నెట్స్లో విపరీతంగా శ్రమిస్తూ భారత స్టార్ క్రికెటర్ హార్దిక్ పాండ్య కనిపించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో అతడి చేతిలో ఎర్ర బంతి ఉంది. దీంతో టెస్టుల్లోకి వచ్చేస్తాడంటూ రకరకాలు ఊహాగానాలు మొదలయ్యాయి. వచ్చే నెలలో ప్రారంభం కానున్న రంజీ ట్రోఫీలో బరోడా తరఫున బరిలోకి దిగుతాడంటూ వార్తలూ వచ్చాయి. చివరిసారిగా 2018లో టెస్టు మ్యాచ్ ఆడిన హార్దిక్ తన ఫిట్నెస్ కారణంగా కేవలం పరిమిత ఓవర్ల క్రికెట్కే పరిమితమైన సంగతి తెలిసిందే. అతడు మళ్లీ టెస్టుల్లోకి పునరాగమనం చేస్తే భారత్కు ఎంతో ప్రయోజనం ఉంటుందని మాజీలు కూడా అభిప్రాయపడ్డారు. కానీ, హార్దిక్ మాత్రం ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. ఈ క్రమంలో టీమ్ఇండియా మాజీ వికెట్ కీపర్ పార్థివ్ పటేల్ ఓ ఆసక్తికర విషయం వెల్లడించాడు. హార్దిక్ రెడ్ బాల్తో ప్రాక్టీస్ చేయడానికి కారణం ఏంటనేది తెలిపాడు. "హార్దిక్ పాండ్యను టెస్టుల్లో చూస్తానని అనుకోవడం లేదు. నాకు తెలిసి అతడు ఆ రోజు రెడ్బాల్తో ప్రాక్టీస్ చేయడానికి కారణం తెల్ల బంతి దొరికి ఉండకపోవచ్చు. ఎందుకంటే పాండ్య శరీరం నాలుగైదు రోజుల గేమ్కు సరిపోదు. ఒకవేళ అతడిని టెస్టుల్లోకి తీసుకురావాలని భావిస్తే మాత్రం కనీసం ఒక్క ఫస్ట్క్లాస్ మ్యాచ్లోనైనా ఆడించాలి. నాకు తెలిసి అది సాధ్యపడదు"అని పార్థివ్ వెల్లడించాడు. టీమ్ఇండియాకు అత్యంత కీలకంగా మారతాయని పార్థివ్ వ్యాఖ్యానించాడు. డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్నప్పటికీ.. ఫైనల్ చేరుకొనే వరకూ ఆ స్థానాన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నాడు.

# రెండో రోజూ వర్షార్పణం

## ఒక్క బంతి పడకుండానే రెండో రోజు ఆట రద్దు



## భారత్, బంగ్లాదేశ్ రెండో టెస్టు..

కాన్పూర్: భారత్, బంగ్లాదేశ్ మధ్య కాన్పూర్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టు రెండో రోజు ఆట ప్రారంభం కాకుండానే రద్దయింది. ఉదయం నుంచి వర్షం పడటంతో ఆడేందుకు వీలుపడలేదు. వర్షం కారణంగా మైదానమంతా చిత్తడిగా మారిపోయింది. దీంతో రెండో రోజు ఆటను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. తొలి రోజు కూడా వర్షం కారణంగా సగానికిపైగా ఓవర్లు తుడిచిపెట్టుకుపోయాయి. కేవలం 35 ఓవర్ల ఆటే సాగగా.. బంగ్లా 107/3 పరుగులు చేసింది. క్రీజులో మొమినల్ హక్ (40లి), ముష్ఫికర్ రహీమ్ (6లి) ఉన్నారు. తొలి టెస్టులో టీమ్ఇండియా విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్లో ఇప్పటి వరకు పెద్దగా ఆట ముందుకు సాగలేదు. మొదటి రోజు ఆటలో వర్షం కారణంగా మ్యాచ్కు అంతరాయం ఏర్పడింది. ఈ కారణంగా 35 ఓవర్లు మాత్రమే వేయగలిగారు. అదే సమయంలో, ఆట రెండవ రోజు కూడా వర్షం ఆధిపత్యం కొనసాగించింది. కాన్పూర్లో శనివారం ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో రెండో రోజు ఆటలో ఆటగాళ్లు వార్మప్కు కూడా మైదానంలోకి రాలేకపోయారు. రెండు జట్లూ తమ డ్రెస్సింగ్ రూమ్లకే పరిమితం అయ్యాయి.

తొలి రోజు కూడా కేవలం 35 ఓవర్లు మాత్రమే..

మొదటి రోజు కూడా వర్షం ఆటకు అంతరాయం కలిగించింది. మైదానం తడిగా ఉండడంతో గంట ఆలస్యంగా ప్రారంభమైన మ్యాచ్ తొలి సెషన్లో 26 ఓవర్లు బౌల్ అయ్యాయి. ఆ తర్వాత రెండో సెషన్ కూడా 15 నిమిషాల ఆలస్యంతో ప్రారంభమైంది. అయితే, రెండో సెషన్లో కేవలం 9 ఓవర్లు మాత్రమే వేయగలిగారు. ఆ తర్వాత వెలుతురు సరిగా లేకపోవడంతో ఆటను నిలిపివేయాల్సి వచ్చింది. మ్యాచ్ ఆగిపోయిన తర్వాత భారీ వర్షం కారణంగా ఆరోజు ఆట రద్దయింది. అంటే రోజంతా మొత్తం



# డ్రా అయితే.. ఫైనల్ బెర్త్ సంక్లిష్టం

కాన్పూర్: భారత్, బంగ్లాదేశ్ మధ్య కాన్పూర్ వేదికగా జరుగుతున్నచివరిదైన రెండో టెస్టుకు వరుణుడు ఆటంకం కలిగిస్తున్న విషయం తెలిసిందే. వరుణుడి అడ్డంకితో తొలి రోజు 35 ఓవర్ల ఆటే సాగగా.. రెండో రోజు ఆట ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయింది. దీంతో మ్యాచ్ పూర్తిగా కొనసాగుతుందా? లేదా అని అభిమానులు చెందుతున్నారు. ఒకవేళ బంగ్లాతో రెండో టెస్టు డ్రాగా ముగిసినట్లయితే భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్కు చేరడం కాస్త సంక్లిష్టం కానుంది. ఇప్పటివరకు ఈ డబ్ల్యూటీసీలో టీమ్ఇండియా 10 మ్యాచ్లు ఆడి (పీసీటీ 71.67)తో అగ్రస్థానంలో ఉంది. బంగ్లాదేశ్తో టెస్టు సిరీస్ను భారత్ 2-0తో క్లీన్స్వీప్ చేస్తే మిగిలిన 8 మ్యాచ్లో మూడింట గెలిచినా డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్తును ఖరారు చేసుకుంటుంది. ఒకవేళ బంగ్లాతో మ్యాచ్ డ్రా అయితే మాత్రం భారత్ మిగిలిన ఎనిమిది మ్యాచ్లో ఐదింట గెలిస్తేనే ఫైనల్ బెర్తు దక్కించుకుంటుంది.

**అసలు పరీక్ష ముందుంది :** ఈ డబ్ల్యూటీసీలో టీమ్ఇండియా కు మున్ముందు అసలు పరీక్ష ఎదురుకానుంది. స్వదేశంలో న్యూజిలాండ్తో మూడు టెస్టుల సిరీస్, తర్వాత ఆస్ట్రేలియా గడ్డపై బోర్డర్-గావస్కర్ ట్రోఫీ (ఐదు టెస్టులు)లో తలపడనుంది. భారత జట్టు సునాయసంగా మూడోసారి డబ్ల్యూటీసీ ఫైనల్కు చేరాలంటే అక్టోబర్లో కివీస్తో ప్రారంభంకానున్న టెస్టు సిరీస్ను 3-0తో క్లీన్స్వీప్ చేయాలి.

అనంతరం కంగారులతో జరిగే ఐదు టెస్టుల సిరీస్లో కనీసం రెండు విజయాలు సాధించినా ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ ఫైనల్కు అర్హత సాధిస్తుంది. న్యూజిలాండ్తో సిరీస్ను భారత్ కైవసం చేసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కానీ, బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో మ్యాచ్లు హోరాహోరీగా సాగే అవకాశముంది. అసలే వరుసగా రెండుసార్లు సొంతగడ్డపై భారత్ చేతిలో ఓడిన కంగారులు ఈ సారి సిరీస్ విజయం కోసం సర్వశక్తులు ఒడ్డుతారని కచ్చితంగా చెప్పొచ్చు. కాబట్టి.. టీమ్ఇండియా మున్ముందు జరగనున్న మ్యాచ్లను తేలిగ్గా తీసుకోకుండా గట్టిగా పోరాడి ఫైనల్ చేరాలని అభిమానులు ఆశిస్తున్నారు.

# అశ్విన్ 'రికార్డ్' వికెట్ వెనక పంత్ కీలక పాత్ర

కాన్పూర్: భారత్ - బంగ్లాదేశ్ రెండో టెస్టు తొలి రోజు జరిగిన ఆటలో రవిచంద్రన్ అశ్విన్ ఒక వికెట్ పడగొట్టాడు. ఆసియాలో అత్యధిక వికెట్లు తీసిన తొలి భారత బౌలర్గా నిలిచాడు. అనిల్ కుంబ్లే (419)ను అధిగమించి అశ్విన్ (420) ముందుకొచ్చాడు. బంగ్లా కెప్టెన్ శాంటోను అశ్విన్ పెవిలియన్కు పంపాడు. స్వల్ప వ్యవధిలోనే ఓపెనర్లను ఔట్ చేసిన భారత్కు మొమినల్ హక్ (40లి), నజ్ముల్ శాంటో (31) కొరకరాని కొయ్యలుగా మారిపోయారు. మూడో వికెట్కు 51 పరుగులు జోడించారు. దాదాపు 17 ఓవర్లపాటు వికెట్ ఇవ్వకుండా అడ్డుకున్నారు. ఆచితూచి ఆడుతూనే ఫోర్లను బాదుతూ కెప్టెన్ శాంటో స్కోరు బోర్డును నడిపించాడు. కానీ, అద్భుతమైన బంతితో శాంటోను అశ్విన్ ఔట్ చేశాడు. అయితే, దీనివెనక మాస్టర్మైండ్ రిషభ్ పంత్దేనని తెలుస్తోంది. అతడు ఇచ్చిన సూచనతోనే అశ్విన్ సరైన ప్రాంతంలో బంతి విసిరి వికెట్ రాబట్టినట్లు క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. అశ్విన్ బౌలింగ్ సమయంలో పంత్ మాట్లాడిన మాటలు స్టంప్స్ మైక్లో రికార్డు కావడం గమనార్హం.

ఫుల్లర్ డెలివరీ వేయమన్న పంత్

ఇన్నింగ్స్లో 29వ ఓవర్ను అశ్విన్ వేశాడు. నిలకడగా ఆడుతున్న శాంటోను ఊరించేలా బంతి విసిరాడు. కానీ, బంగ్లా కెప్టెన్ మాత్రం తొందరపడకుండా బంతిని డిఫెన్స్ చేసేందుకు ప్రయత్నించాడు. బంతి నేరుగా ప్యాడ్లను తాకుతూ షార్ట్ స్లిప్లో ఉన్న గిల్ క్యాచ్ను అందుకొన్నాడు. కానీ, అశ్విన్ నమ్మకంగా ఎల్బీ కోసం అప్పీలు చేయడంతో అంపైర్ ఔట్ ఇచ్చేశాడు. బంగ్లా డీఆర్ఎస్ తీసుకుంది. కానీ, సమీక్షలోనూ క్లియర్ ఎల్బీగా తేలింది. దీంతో బంగ్లా ఒక రివ్యూను నష్టపోయింది. ఈ బంతిని వేసే ముందే.. రిషభ్ పంత్ అశ్విన్కు ఓ కీలక సూచన చేశాడు. ఆ మాటలు స్టంప్ మైక్లో రికార్డయ్యాయి. ఫుల్లర్ డెలివరీ వేయాలనే అర్థంలో.. యాష్ భయ్యా .. మీరు బంతిని ఇంకాస్త ముందుకువేయాలి అంటూ పంత్ చెప్పాడు. అశ్విన్ అలానే బౌలింగ్ చేయడంతో వికెట్తోపాటు ఓ రికార్డు తన ఖాతాలో వేసుకున్నాడు.



# లార్డ్స్ వన్డేలో ఇంగ్లండ్ హవా...



## చిత్తు చిత్తుగా ఓడిన ఆసీస్

లార్డ్స్ : క్రికెట్ మక్కా లార్డ్స్ వేదికగా జరిగిన నాలుగో వన్డే మ్యాచ్లో ఆస్ట్రేలియాపై ఇంగ్లండ్ 186 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. మ్యాచ్ను వర్షం కారణంగా 39 ఓవర్లకు కుదించడం జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 312/5 స్కోరు చేసింది. కెప్టెన్ హ్యారీ బ్రూక్ (87), లియాన్ లివింగ్స్టోన్ (62లి), డకెట్ (63) హాఫ్ సెంచరీలు సాధించారు. జామీ స్మిత్ (39), ఫిల్ సాల్ట్ (22) ఫర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలర్ మిచెల్ స్టార్క్ 8 ఓవర్లలో ఒక్క వికెట్ లేకుండానే 70 పరుగులు సమర్పించాడు. ఆడమ్ జంపా (2/66), హేజిల్వుడ్ (1/40), మాక్స్వెల్ (1/30), మిచెల్ మార్ష్ (1/26) వికెట్లు తీశారు. అనంతరం లక్ష్య ఛేదనలో ఆసీస్ 24.4 ఓవర్లలో 126 పరుగులకే ఆలౌటైంది.

కుప్పకూలిన ఆసీస్

భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆసీస్కు మంచి ఆరంభమే దక్కింది. తొలి వికెట్కు ట్రావిస్ హెడ్ (34), మిచెల్ మార్ష్ (28) 68 పరుగులు జోడించారు. ఓపెనింగ్ జంట ఎప్పుడైతే విడిపోయిందో అప్పట్నుంచి కంగారూల జట్టుకు కష్టాలు మొదలయ్యాయి. మ్యాథ్యూ పాట్ (4/38), జోఫ్రా ఆర్చర్ (2/33), కార్సే (3/36), అదిల్ రషీద్ (1/11) విజృంభించడంతో ఆసీస్కు చుక్కలు కనిపించాయి. కేవలం 58 పరుగుల వ్యవధిలోనే పది వికెట్లను కోల్పోవడం గమనార్హం. ఓపెనర్లతోపాటు అలెక్స్ కేరీ (13), సీన్ అబాట్ (10) మాత్రమే రెండంకెల స్కోరును సాధించారు. మిగతా వారు ఘోరంగా విఫలమయ్యారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును హ్యారీ బ్రూక్ సొంతం చేసుకున్నాడు. దీంతో ఐదు వన్డేల సిరీస్లో 2-2 సమంగా నిలిచింది. ఈ క్రమంలో ఆసీస్ ఖాతాలో పడిన చెత్త రికార్డులు ఇవే..

వన్డేల్లో ఆస్ట్రేలియా భారీ పరుగుల తేడాతో ఓడిపోవడం ఇది నాలుగోసారి. ఇప్పుడీ మ్యాచ్లో 186 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. ఇంగ్లండ్ చేతిలోనే 2018లో 242 పరుగులు, న్యూజిలాండ్పై 1986లో 206 పరుగులు, దక్షిణాఫ్రికా చేతిలో 2006లో 196 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.

లార్డ్స్లో 126 పరుగులకే ఆలౌటైన ఆసీస్కు ఇది రెండో అత్యల్ప స్కోరు. 2003లో దక్షిణాఫ్రికా చేతిలో 107 పరుగులకే ఆలౌటైంది.

మ్యాచ్లో ఫిఫ్టీ ం పార్టనర్షిప్ వచ్చినా.. 126 పరుగులకే ఆలౌట్ కావడం ఆసీస్కు ఇది రెండో అత్యల్ప స్కోరు. 1985లో భారత్తో జరిగిన మ్యాచ్లో ఆస్ట్రేలియా 139 పరుగులకే పరిమితమైంది.

లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్ చేతిలో గత 8 మ్యాచుల్లో ఆసీస్‌కు ఎదురైన రెండో ఓటమి. అలాగే లార్డ్స్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన జట్టు గత 9 మ్యాచుల్లో మొదటిసారి గెలిచింది.

ఇంగ్లండ్కు లార్డ్స్లో పరుగుల పరంగా రెండో భారీ విజయం. 1975 వరల్డ్ కప్లో భారత్‌పై 202 పరుగుల తేడాతో గెలిచింది.

## టీ20లో నికోలస్ పూరన్ విధ్వంసం

# ప్రపంచ రికార్డు బద్దలు




బార్బడోస్: వెస్టిండీస్ పవర్ హిట్టర్ నికోలస్ పూరన్ ఈ ఏడాది పరుగుల వరద పారిస్తున్నాడు. ప్రస్తుతం కరేబియన్ ప్రీమియర్ లీగ్ 2024 లో ట్రిన్బాగో నైట్ రైడర్స్ తరఫున ఆడుతున్న పూరన్.. టీ20 క్రికెట్లో సరికొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఒక క్యాలెండర్ ఇయర్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. శుక్రవారం బార్బడోస్ రాయల్స్తో జరిగిన మ్యాచ్లో పూరన్ 15 బంతుల్లో 27 పరుగులు చేశాడు. ఈ క్రమంలోనే మహ్మద్ రిజ్వాన్ (2,036 పరుగులు.. 45 ఇన్నింగ్స్లు.. 2021) రికార్డును బ్రేక్ చేశాడు.

నికోలస్ పూరన్ ఈ ఏడాది ఇప్పటివరకు 65 ఇన్నింగ్స్లో 2,059 పరుగులు చేశాడు. అతడు ఈ సంవత్సరంలో టీ20ల్లో వెస్టిండీస్, దర్బన్ సూపర్ జెయింట్స్, లఖ్నవూ సూపర్ జెయింట్స్, ఎంఐ ఎమిరేట్స్, ఎంఐ న్యూయార్క్, నార్తర్న్ సూపర్ ఛార్జర్స్, రంగ్పూర్ రైడర్స్, ట్రిన్బాగో నైట్ రైడర్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించి 14 అర్ధ సెంచరీలు సాధించాడు. రెండుసార్లు 90కిపైగా పరుగులు చేశాడు.

టీ20 క్రికెట్లో ఎక్కువ రన్స్ చేసిన ఆటగాళ్లు..

నికోలస్ పూరన్- 2,059 పరుగులు.. 65 ఇన్నింగ్స్లు (2024)
మహ్మద్ రిజ్వాన్ - 2,036 పరుగులు.. 45 ఇన్నింగ్స్లు (2021)
అలెక్స్ హేల్స్- 1,946 పరుగులు.. 61 ఇన్నింగ్స్లు (2022)
జోస్ బట్లర్ - 1,833 పరుగులు.. 55 ఇన్నింగ్స్లు (2023)
మహ్మద్ రిజ్వాన్ - 1,817 పరుగులు.. 44 ఇన్నింగ్స్లు (2022)

# లివింగ్‌స్టోన్ ఊచకోత

- ఒకే ఓవర్‌లో 28 పరుగులు
- వరుసగా మూడు సిక్సర్లు కొట్టిన లివింగ్‌స్టోన్
- మొత్తం నాలుగు సిక్సర్లు.. ఒక ఫోర్



మెల్ బోర్న్ : ఇంగ్లండ్ స్టార్ ఆల్ రౌండర్ లియాన్ లివింగ్ స్టోన్ ఊచకోత చూపించాడు. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ వేసిన ఓవర్లో లివింగ్స్టోన్ 28 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగిన వన్డే మ్యాచ్లో 39వ ఓవర్లో స్టార్క్ వేసిన ఓవర్లో లివింగ్స్టోన్ నాలుగు సిక్సర్లు, ఒక ఫోర్ బాదాడు. అందులో వరుసగా మూడు సిక్సర్లు కూడా ఉన్నాయి. వన్డే క్రికెట్లో ఏ ఆస్ట్రేలియన్ బౌలర్ ఇన్ని పరుగులు సమర్పించలేదు. ఇంతకుముందు సైమన్ డేవిస్, క్రెయిగ్ మెక్డెర్మాట్, జేవియర్ డోహెర్టీ, ఆడమ్ జంపా, కామెరాన్ గ్రీన్ అత్యధికంగా ఒక ఓవర్లో 26 పరుగులు ఇచ్చారు.

27 బంతుల్లో మూడు ఫోర్లు, ఏడు సిక్సర్ల సాయంతో 62 పరుగులతో లివింగ్స్టోన్ అజేయ ఇన్నింగ్స్తో ఇంగ్లండ్ 39 ఓవర్లలో ఐదు వికెట్లకు 312 పరుగులు చేసింది. వర్షం కారణంగా ఈ మ్యాచ్ను 39 ఓవర్లకు కుదించారు. బెన్ డకెట్ 62 బంతుల్లో 6 ఫోర్లు, ఒక సిక్స్ సాయంతో 63 పరుగులు, కెప్టెన్ హ్యారీ బ్రూక్ 58 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్సర్ సాయంతో 87 పరుగులు, జామీ స్మిత్ 28 బంతుల్లో 1 సాయంతో 39 పరుగులు చేశారు. కాగా.. ఆస్ట్రేలియా బౌలింగ్లో ఆడమ్ జంపా 66 పరుగులిచ్చి రెండు వికెట్లు తీశాడు. స్టార్క్ ఎనిమిది ఓవర్లలో 70 పరుగులు ఇచ్చాడు. ఇదిలా ఉంటే.. మిచెల్ మార్ష్, మ్యాక్స్వెల్, హేజిల్వుడ్లకు తలో వికెట్ పడగొట్టారు.

313 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా.. 24.4 ఓవర్లలో 126 పరుగులకు కుప్పకూలింది. దీంతో ఇంగ్లండ్ 186 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆస్ట్రేలియాకు చెందిన ఏడుగురు బ్యాటర్లు రెండంకెల స్కోరును నమోదు చేయలేకపోయారు. స్టీవ్ స్మిత్ (5), జోష్ ఇంగ్లిస్ (8), మార్నస్ లాబుషాగ్నే (4), గ్లెన్ మాక్స్వెల్ (2), స్టార్క్ (3లి) ఉన్నారు. కెప్టెన్ మార్ష్ 28, ట్రావిస్ హెడ్ 34 పరుగులు చేశారు. వీరిద్దరూ జట్టుకు శుభారంభం అందించి 52 బంతుల్లో 68 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అయితే హెడ్ ఔట్ అయిన వెంటనే ఆస్ట్రేలియన్ జట్టు కుప్పకూలింది. ఇంగ్లండ్ తరఫున మాథ్యూ పాట్స్ నాలుగు వికెట్లు తీయగా, బ్రైడన్ కార్సే మూడు, జోఫ్రా ఆర్చర్ రెండు వికెట్లు తీశారు. ఆదిల్ రషీద్కి ఒక వికెట్ దక్కింది. ప్రస్తుతం సిరీస్ 2-2తో సమంగా ఉంది.

# సెమీస్‌లో గాయత్రి జోడీ

- మకావు ఓపెన్ టోర్నీలో భారత్‌కు మిశ్రమ ఫలితాలు
- భారత స్టార్ షట్లర్ కిదాంబి శ్రీకాంత్‌కు చుక్కెదురు



మకావు: మకావు ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్కు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. భారత స్టార్ షట్లర్ కిదాంబి శ్రీకాంత్కు చుక్కెదురవగా.. గాయత్రి గోపీచంద్- ట్రీసా జాలీ జోడీ సెమీఫైనల్లో అడుగుపెట్టింది. శుక్రవారం జరిగిన మహిళల డబుల్స్ క్వార్టర్స్లో మూడో సీడ్ గాయత్రి- ట్రీసా ద్వయం 21-12, 21-17తో యిన్ హ్యు- లిన్ యున్ (చైనీస్ తైపీ) జంటపై విజయం సాధించింది. 39 నిమిషాల్లోనే మ్యాచ్ను ముగించిన భారత జోడీ.. ప్రత్యర్థి జంటపై తన విజయాల రికార్డును 2-0తో మెరుగుపరుచుకుంది. తొలి గేమ్ను సునాయాసంగా గెలుచుకున్న గాయత్రి- ట్రీసా జోడీకి రెండో గేమ్లో కాస్త ప్రతిఘటన ఎదురైంది. ఒకదశలో 10-13తో వెనుకంజలో ఉన్న భారత జోడీ గొప్పగా పుంజుకుని వరుసగా 4 పాయింట్లు నెగ్గి 14-13తో ఆధిక్యం సంపాదించింది. 14-14తో స్కోరు సమమైనా.. గాయత్రి- ట్రీసా జోడీ మరింత దూకుడుగా ఆడి మ్యాచ్ను సొంతం చేసుకుంది. సెమీస్లో పీ షాన్- హుంగ్ జు (చైనీస్ తైపీ) జోడీతో గాయత్రి- ట్రీసా జంట తలపడనుంది.

పురుషుల సింగిల్స్ క్వార్టర్స్లో ఆరో సీడ్ శ్రీకాంత్ 16-21, 12-21తో రెండో సీడ్ లాంగ్ ఆగ్నస్ (హాంకాంగ్) చేతిలో పరాజయం చవిచూశాడు.

# సూర్య సినిమా

# గ్రాండ్‌గా ఐఫా-2024 అవార్డ్స్ సెలబ్రేషన్స్





నేచురల్ స్టార్ నాని ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో అరుదైన ఘనతను సాధించారు, ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రం 'దసరా'లో తన అద్భుతమైన నటనకు మూడు ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు. ఉత్తమ నటుడిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డు (తెలుగు), సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (సైమా) అందుకున్న నాని ఇప్పుడు ?ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ అవార్డు (ఐఫా) ఉత్తమ నటుడు (తెలుగు) అవార్డు ని అందుకున్నారు. ఐఫాలో దసరా సినిమాకి గానూ ఉత్తమ చిత్రం అవార్డును నిర్మాత సుధాకర్ చెరుకూరి అందుకున్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించిన 'దసరా' అద్భుతమైన కథాంశం, పెర్ఫార్మెన్స్ లతో ప్రశంసలు అందుకుంది. ధరణి పాత్రలో నాని ఎక్స్ ట్రార్డినరీ పెర్ఫామెన్స్ తో విమర్శకులు సైతం ప్రసంశించారు. గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్ లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'భగవంత్ కేసరి' సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ (సైమా) 2023లో ఉత్తమ చిత్రం అవార్డు అందుకుంది.

షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించిన భగవంత్ కేసరి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లోని యూనిక్ ఎలిమెంట్స్ తో సీరియస్ సబ్జెక్ట్‌ను బ్లెండ్ చేయడం డైరెక్టర్ అనిల్ రావిపూడి ఎబులిటీకి నిదర్శనంగా నిలిచింది.

## ఏపీ సీఎం చంద్రబాబుని కలిసిన డా. మోహన్ బాబు, విష్ణు మంచు



ఏపీ, తెలంగాణలో వచ్చిన వరదలు, కలిగిన అపార నష్టం గురించి అందరికీ తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు అండగా టాలీవుడ్ నిలిచింది. టాలీవుడ్ ప్రముఖులంతా కూడా విరాళాలను అందించారు. ఈ క్రమంలో ఏపీ సీఎం చంద్రబాబుని మర్యాదపూర్వకంగా కలిసి విరాళానికి సంబంధించిన చెక్కుని కలెక్షన్ కింగ్ డా.మోహన్ బాబు, విష్ణు మంచు అందజేశారు. వరద బాధితులకు అండగా నిలిచేందుకు ఏపీ ప్రభుత్వానికి రూ. 25 లక్షల విరాళాన్ని మోహన్ బాబు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆ చెక్కుని అందజేసేందుకు సీఎం చంద్రబాబుని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం చంద్రబాబుతో మోహన్ బాబు కుటుంబానికి ఉన్న అనుబంధం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రిని కలిసి కాసేపు ముచ్చటించారు.

## 'శారీ' ఆరాధ్య దేవి బర్త్ డే సెలబ్రేషన్



విలక్షణ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ డెన్ నుండి 'శారీ' అనే చిత్రం రాబోతుందన్న విషయం తెలిసిందే. పాన్ ఇండియా మూవీగా తెలుగు, హిందీ, తమిళ, మరియు మళయాళ భాషల్లో ఈ చిత్రం నవంబర్‌లో విడుదల కానుంది. గిరి కృష్ణకమల్ దర్శకత్వంలో 'శారీ'ని ఆర్జీవీ ఆర్వీ ప్రొడక్షన్స్ బ్యానర్ లో ప్రముఖ వ్యాపారవేత్త రవి వర్మ ఈ చిత్రాన్ని నిర్మించారు. సత్య యాదు, ఆరాధ్య దేవి ముఖ్య పాత్రధారులుగా, పలు నిజజీవిత సంఘటనల ఆధారాలతో సైకలాజికల్ థ్రిల్లర్‌గా 'శారీ' మూవీ రూపొందుతోంది. కాగా ఈ సినిమాలో బ్యూటిఫుల్ హీరోయిన్ ఆరాధ్య దేవి సెప్టెంబర్ 28న పుట్టిన రోజు. ఆరాధ్య దేవి కేరళకు చెందిన అమ్మాయి- ఇంతకు ముందు శ్రీలక్ష్మి అనే పేరుతో సాగింది. ఈ చిత్రానికి శారీ ధరించే అమ్మాయి పాత్ర కోసం ఆరాధ్య దేవిని అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం విశేషం. ఆరాధ్యను రామ్ గోపాల్ వర్మ ఎవరో తనకు ఫార్వర్డ్ చేసిన ఓ ఇన్ స్టా రీల్ లో తొలుత చూశారు. ఈ అమ్మాయి అయితే 'శారీ'లో బాగుంటుందని సూచించారు. ఇన్‌స్టాలో ఆయనకు వచ్చిన రీల్ లో తొలుత ఆయన దృష్టిని ఆరాధ్య ఆకర్షించింది. ఈ సినిమాలో హీరోయిన్‌గా ఛాన్స్ కొట్టేసింది. ఈ సందర్భంగా ఆర్‌జివి డెన్‌లోఆరాధ్య బర్త్‌డే సెలబ్రేషన్స్ జరిగాయి. ఆమెకు బర్త్ డే విశెస్ చెబుతూ వెరైటీగా భారీ కత్తితో కేక్ కట్ చేయించారు రామ్ గోపాల్ వర్మ. బర్త్ డే సెలెబ్రేషన్స్ లో శారీ మూవీ టీం సభ్యులైన నిర్మాత రవివర్మ, దర్శకుడు గిరి కృష్ణకమల్, చిత్ర హీరో సత్య యాదు పాల్గొని ఆమెకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## అక్టోబర్ 25న "లగ్గం"




సుబిషి ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్ పై వేణుగోపాల్ రెడ్డి నిర్మిస్తున్న సినిమా లగ్గం. ఈ సినిమాకు రమేశ్ చెప్పాల కథ-మాటలు-స్క్రీన్ ప్లే-దర్శకత్వం వహిస్తున్నారు. లగ్గం సినిమా "రిలీజ్ డేట్ లాంచింగ్ పోస్టర్" ప్రముఖ హీరో సుధీర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. టీజర్ చూసిన సుధీర్ బాబు చాలా బాగుందని ప్రశంసించి. టీమ్ మొత్తానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఇది తెలంగాణ నేపథ్యంలో జరిగే తెలుగు సినిమా. చిత్రంలో నటీనటులు పూర్తి తెలంగాణ యాస మాట్లాడకుండా వాడుక భాషలో మాట్లాడుతారు. ఈ చిత్రం తప్పకుండా విజయం సాధిస్తుంది. ఇది లగ్గం నామ సంవత్సరం కాబోతుందని దర్శకుడు ధీమా వ్యక్తం చేశాడు. ఇటీవల విడుదలైన టీజర్ కు, పాటలకు ప్రేక్షకుల నుండి మంచి స్పందన లభించింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న లగ్గం సినిమా అక్టోబర్ 25న వరల్డ్ వైడ్ ఏషియన్ సురేష్ ద్వారా గ్రాండుగా విడుదల కాబోతోంది. "కుటుంబమంతా కలిసి చూడాల్సిన సినిమా లగ్గం" అని నటకిరీటి రాజేంద్రప్రసాద్ అన్నారు.

## మహేష్‌బాబు, జక్కన్న అప్‌డేట్





టాలీవుడ్ జక్కన్న రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబుతో చేయబోతున్న సినిమా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు. గత కొన్ని రోజులుగా రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రీ ప్రొడక్షన్ వర్క్ తో పాటు టెస్ట్ షూట్ సైతం జరుగుతున్నట్లుగా సమాచారం అందుతోంది. దాదాపు నాలుగు నుంచి అయిదు నెలల పాటు ఈ ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగనున్నట్లుగా తెలుస్తోంది. ఆ తర్వాత షూటింగ్ ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటి వరకు మహేష్ బాబు, రాజమౌళి కాంబో మూవీ గురించి వచ్చిన వార్తలు అన్నీ ఎవరికి వారు ఊహించుకున్నవే. ఒక్కటి కూడా అధికారికంగా మేకర్స్ నుంచి రాలేదు. రాజమౌళిని ఎంత రిక్వెస్ట్ చేసినా మహేష్ బాబుతో చేయబోతున్న సినిమా విషయమై నోరు విప్పడం లేదు. ఈ మధ్య కాలంలో మహేష్ బాబు జుట్టు బాగా పెంచి కనిపిస్తున్నారు. కనుక రాజమౌళి సినిమాలో మహేష్ బాబు జుట్టు, గడ్డం తో కనిపిస్తాడనే విషయం మాత్రం స్పష్టత వచ్చింది. ఇతర ఏ విషయాల గురించి రాజమౌళి నుంచి స్పందన రాలేదు. నిన్న ఎన్టీఆర్ దేవర సినిమా విడుదల అయింది. ఆ సినిమా విడుదల సందర్భంగా రాజమౌళి థియేటర్ కు ఫ్యామిలీతో సహా వెళ్లారు. సినిమా థియేటర్ లో ఒక మహేష్ బాబు అభిమాని బాబుతో సినిమా ఎప్పుడు అంటూ రాజమౌళిని ప్రశ్నించారు. థియేటర్ లో గట్టి గట్టిగా రాజమౌళి సర్ మా మహేష్ బాబుతో సినిమా ఎప్పుడు మొదలు పెట్టబోతున్నారు అంటూ సదరు అభిమాని అరిచినా రాజమౌళి కాస్త అటుగా చూసి చిరునవ్వు నవ్వి వదిలేశాడు తప్ప కనీసం నోరు విప్పలేదు. కొన్ని రోజుల క్రితం మత్తువదలరా 2 సినిమా ప్రమోషన్ లో భాగంగా మీడియా ముందుకు రాజమౌళి వచ్చారు. ఆ సమయంలోనూ రాజమౌళి ని మహేష్ బాబు సినిమా గురించి ప్రశ్నించిన సమయంలో పెద్ద కర్ర పట్టుకుని కొట్టేందుకు వచ్చారు తప్ప ఏ విషయం చెప్పలేదు. ఆ మధ్య ఒక అంతర్జాతీయ మీడియా ముందు మాత్రం తాను మహేష్ బాబుతో ఒక భారీ యాక్షన్ సినిమా తీయబోతున్నట్లు చెప్పుకొచ్చారు.

## కర్ణాటక ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్‌లోకి పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ



పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అంటే కచ్చితత్వానికి, ఓ క్వాలిటీ ప్రొడక్ట్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వ ప్రసాద్ తన విజన్‌తో నిర్మిస్తున్న చిత్రాలు, ముందుకు వెళ్తున్న తీరుతో టాలీవుడ్‌లో ఓ బ్రాండ్ ఏర్పడింది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నుంచి సినిమా వస్తుందంటే అంచనాలు ఓ స్థా యిలో ఉంటున్నాయి. భారీ బడ్జెట్ చిత్రాలకు టీజీ విశ్వ ప్రసాద్ కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తు న్నారు. ఓవర్సీస్‌లో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీకి ఉన్న పట్టు గురించి అందరికీ తెలిసిందే.

ఇప్పటి వరకు టాలీవుడ్‌లో సత్తా చాటిన పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఇకపై శాండిల్ వుడ్‌ను ఏలేందుకు సిద్దమైంది. కన్నడ డిస్ట్రిబ్యూషన్ రంగంలోకి టీజీ విశ్వ ప్రసాద్ అడుగు పెట్టబోతున్నారు. కేఆర్‌జీ స్టూడియోస్‌తో కలిసి పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఇకపై అక్కడ సినిమాలను డిస్ట్రిబ్యూట్ చేయనుంది.

## 'మా నాన్న సూపర్ హీరో' సాంగ్

నవ దళపతి సుధీర్‌బాబు అప్ కమింగ్ హెూల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మా నాన్న సూపర్ హీరో'లోఎమోషనల్ ప్యాక్డ్ రోల్‌లో కనిపించనున్నారు. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్నికామ్



ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి వి.సెల్యులాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజైన ఈ మూవీ టీజర్ స్ట్రాంగ్ ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. ఫస్ట్ సింగిల్ 'నాన్న సాంగ్' చార్ట్ బస్టర్ హిట్ తో మ్యూజికల్ ప్రమోషన్స్ కిక్ స్టార్ట్ చేసిన మేకర్స్ ఈ రోజు సెకెండ్ సింగిల్ వేడుకలో సాంగ్‌ని రిలీజ్ చేశారు. జై క్రిష్ ఈ పాటని పర్ఫెక్ట్ వెడ్డింగ్ సెలబ్రేషన్ సాంగ్‌గా కంపోజ్ చేశారు. సనాపతి భరద్వాజ పాత్రుడు రాసిన బ్యూటీఫుల్ అండ్ మీనింగ్ ఫుల్ లిరిక్స్ ఆకట్టుకున్నాయి. ఐశ్వర్య దరూరి, బృందా, చైతు సత్సంగి, అఖిల్ చంద్ర తమ వోకల్స్ తో మెస్మరైజ్ చేశారు. ఈ సాంగ్‌లో సుధీర్ బాబు కూల్ ప్రజెన్స్ కట్టిపడేసింది. ఎలిగెన్స్ డ్యాన్స్ మూమెంట్స్ అదరగొట్టారు. సుధీర్ బాబు, సాయి చంద్ ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ హైలెట్‌గా నిలిచింది. విజువల్స్ బ్యూటీఫుల్‌గా వున్నాయి. వేడుకలో ఇన్స్టంట్ చార్ట్ బస్టర్ సెల బ్రేషన్స్ సాంగ్‌గా నిలిచింది. ఆర్ణ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో సాయి చంద్, రాజు సుందరం, శశాంక్, ఆమని, అన్నీ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## సోనాక్షి సీక్రెట్ డేటింగ్



సోనాక్షి సిన్హా- జహీర్ ఇక్బాల్ 23 జూన్ 2024న వివాహం చేసుకున్నారు. ఈ జంట పెళ్లికి ముందు ఏడేళ్ల పాటు డేటింగ్ చేస్తూ తమ సంబంధాన్ని ప్రైవేట్‌గా ఉంచారు. ఇటీవల సోనాక్షి తాను అలా చేయడం వెనుక ఉన్న కారణాన్ని వెల్లడించింది. ఇది చెడు కన్ను(నాజర్) నుండి తప్పించుకునే ప్రయత్నం అని తెలిపింది. మన గురించి అన్నీ బయటకు తెలుసు కాబట్టి.. కొన్ని విషయాలు అయినా మన కోసం దాచుకోవాలని సోనాక్షి అభిప్రాయపడింది. ఈ అందమైన జంట తమ సంబంధం గురించి బహిరంగంగా చర్చించకపోవడానికి ప్రత్యేక కారణం ఉందా? అని జాతీయ మీడియా అడిగిన ప్రశ్నకు సోనాక్షి పైవిధంగా స్పందించింది. నటవారసురాలిని గనుక నాపై అందరి కళ్లు ఉంటాయి. ముఖ్యంగా మీడియా కన్ను. అందువల్ల ప్రైవేట్ విషయాలు గోప్యంగా ఉంచడం మంచిదని భావించినట్టు సోనాక్షి తెలిపింది. మనం ఇప్పటికే చాలా లైమ్‌లైట్‌లో ఉన్నాం. మన గురించి అందరికీ తెలుసు. అందుకే మనకు చాలా ఇష్టమైన దానిని మన కోసం ఉంచుకోవాలి అని సోనాక్షి అంది. సోనాక్షి సిన్హా - జహీర్ ఇక్బాల్ జూన్‌లో వారి ఇంట్లో రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నారు. వారి సన్నిహిత స్నేహితులు కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ పెళ్లి జరిగింది. అధికారికంగా వివాహం గురించి ప్రకటించేందుకు సోషల్ మీడియాల్ని ఆశ్రయించారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.